RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 356, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 31 - మార్చి - 2026 , వెల రూ.5/-








## కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు పిటిషన్లపై ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

- 'మిలియన్ మార్చ్' సందర్భంగా నమోదైన పాత కేసుల వ్యవహారం మరోసారి తెరపైకి
- ఈ కేసులను కొట్టివేయాలని కోరుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు దాఖలు
- పూర్తి వివరాలతో కూడిన 'కౌంటర్' దాఖలు చేయాలని ప్రతివాదులైన రాష్ట్ర ప్రభుత్వానికి, సంబంధిత పోలీసు అధికారులకు హైకోర్టు నోటీసులు జారీ

# ఆహార కల్తీ నియంత్రణకు సరికొత్త వ్యవస్థ

## 50శాతం సీట్ల పెంపుపై విస్తృతంగా చర్చ జరగాలి

- నియంత పాలన రాకూడదన్నదే నా ఉద్దేశం
- దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం చెలాయిస్తుంది
- దక్షిణాదిలో ఒక్క సీటు రాకున్నా కేంద్రంలో సర్కారు ఏర్పాటు చేసుకోవచ్చు
- రాష్ట్రాల సీట్ల మధ్య అంతరం.. పెంచిన తర్వాత కూడా అంతే ఉండాలి



హైదరాబాద్: నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా 50 శాతం సీట్లు పెంచితే.. దక్షిణభారతదేశానికి తీవ్ర అన్యాయం జరుగుతుంది. దక్షిణాదిపై ఉత్తరాది ఆధిపత్యం మిగతా..2లో

# మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయండి

## గవర్నర్ ను కోరిన బీఆర్ఎస్ నేతలు

- అక్రమ మైనింగ్, భూ కబ్జా ఆరోపణలు ఉన్నాయి
- మంత్రికి సంబంధించిన అక్రమ మైనింగ్, భూ కబ్జాలపై ఆధారాలను గవర్నర్‌కు సమర్పించిన బీఆర్ఎస్ నేతలు
- రాఘవ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ నిబంధనలకు విరుద్ధంగా అక్రమ మైనింగ్ కార్యకలాపాలకు పాల్పడుతోంది
- జంట జలాశయాల పరిరక్షణ ప్రాంతాల్లో సైతం మైనింగ్ చేస్తోంది



హైదరాబాద్: తెలంగాణ రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అక్రమ మైనింగ్, భూ కబ్జా ఆరోపణలు ఉన్నాయని, ఆయన్ను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని మిగతా..2లో

# ఇది మా మత్స్య సంపద...

## ఇతర రాష్ట్రాల జాలర్లు రావడం కరెక్ట్ కాదు



- పొరుగు రాష్ట్రాల జాలర్ల చొరబాట్లను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటాం
- అవసరమైతే మరో నాలుగు గస్తీ బోట్లను కూడా పంపించి తీర ప్రాంత నిఘాను మరింత కట్టుదిట్టం చేస్తాం
- "మనకు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉంది. మన మత్స్య సంపద మన మత్స్యకారులకే చెందాలి

అమరావతి: ఇతర రాష్ట్రాల జాలర్లు ఆంధ్రప్రదేశ్ జలాల్లోకి ప్రవేశించి చేపల వేట సాగించడం ఏమాత్రం సరికాదని, ఇక్కడి మత్స్యకారుల జీవితాలను దెబ్బతీసే ఈ చర్యలను ఉపేక్షించబోమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. స్థానిక మత్స్యకారుల ప్రయోజనాలకు ప్రభుత్వం పూర్తి మిగతా..2లో

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది

- రెండున్నర లక్షల మంది పేదలతో గృహ ప్రవేశం చేయించిన చంద్రబాబు
- పేదల ముఖాల్లో ఆనందం చూస్తుంటే నా జన్మ ధన్యమైందనిపిస్తోంది
- రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మంది లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ
- కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత భారీ స్థాయిలో గృహ ప్రవేశాలు
- పంపిణీ చేసిన ఇళ్లలో 1,00,875 టిడ్కో గృహాలు... 1,50,018 సాధారణ గృహాలు




అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మరో అద్భుత ఘట్టం ఆవిష్కృతమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు తిరుపతి జిల్లా నాయుడుపేట వేదికగా రాష్ట్రవ్యాప్తంగా 2,50,893 మంది లబ్ధిదారులకు ఇళ్లను పంపిణీ చేసి, వారితో గృహ ప్రవేశాలు చేయించారు. మిగతా..2లో

### తమిళనాడు రాజకీయాల్లో కీలక ఘట్టం..

## నామినేషన్ వేసిన విజయ్



- తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో ఆయన పెరంబూర్ నియోజకవర్గం నుంచి పోటీ
- ఆయన రాజకీయ ప్రస్థానంలో ఒక కీలక మైలురాయిగా నిలిచింది
- విజయ్ నామినేషన్ కార్యక్రమానికి ఊహించని రీతిలో ప్రజా స్పందన

# థ్యాంక్యూ త్రిస్సూర్.. అంటూ వీడియో పంచుకున్న ప్రధాని మోదీ


- త్రిస్సూర్ ప్రజలు తనకు అందించిన అపూర్వ స్వాగతంపై ఆయన హర్షం వ్యక్తం
- కేరళ రాజకీయాల్లో రాబోయే మార్పునకు సంకేతం
- కేరళ ప్రజల ఆశీస్సులు తనకు కొత్త శక్తిని ఇచ్చాయి



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన కేరళ పర్యటనను విజయవంతంగా ముగించారు. ఈ సందర్భంగా త్రిస్సూర్ ప్రజలు తనకు అందించిన అపూర్వ స్వాగతంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. త్రిస్సూర్‌లో ఆదివారం జరిగిన ర్యాలీ భారీ విజయం సాధించడంపై అక్కడి ప్రజలకు మిగతా..2లో

## ఎమ్మెల్సీ పదవికి నితీశ్ కుమార్ రాజీనామా

- రాజ్యాంగ నిబంధనల ప్రకారం, ఒక వ్యక్తి రెండు సభల్లో సభ్యుడిగా ఎన్నికైనప్పుడు 14 రోజుల గడువులోపు ఒక సభ్యత్వానికి రాజీనామా చేయాలి
- 1985లో ఎమ్మెల్యేగా ప్రస్థానం ప్రారంభించి, వాజపేయి ప్రభుత్వంలో కేంద్ర మంత్రిగా పనిచేసి, 2005లో తొలిసారి బీహార్ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. అయితే 2013 తర్వాత ఆయన రాజకీయ ప్రస్థానం


2లో



### కేసీఆర్ ను గృహ నిర్బంధం

## చేశారనేది నా అనుమానం


హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ను ఉద్దేశించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ విశ్రాంతి తీసుకుంటున్నారని అందరూ భావిస్తున్నారని... కానీ, ఆయన గృహ నిర్బంధంలో ఉన్నారేమో అనేది తన అనుమానం అని అన్నారు. రావణుడి వల్లే రాముడి గొప్పతనం ఏమిటో తెలిసిందని... అలాగే కేసీఆర్ ఉండటం వల్ల తనకు గుర్తింపు వచ్చిందని చెప్పారు. నియోజకవర్గాల పునర్విభజనపై బీజేపీ నేత కె. లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలపై రేవంత్ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. అవి అవగాహన లేని వ్యాఖ్యలని, లక్ష్మణ్ ఎలా డాక్టర్ అయ్యారో అర్థం కావడం లేదని ఘాటుగా విమర్శించారు. నియోజకవర్గాల సంఖ్య పెరిగినా భౌగోళికంగా గ్యాప్ అలాగే ఉంటుందని, ఈ విషయంలో తెలంగాణను తెలివిగా మోసం చేస్తున్నారని ఆరోపించారు. సీట్ల పెంపు విషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్య భారీ వ్యత్యాసం కనిపిస్తోందని అన్నారు. కేంద్రానికి కేవలం ఐదు ఉత్తరాది రాష్ట్రాల సీట్లు సరిపోతాయని, అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాల గొంతు నొక్కేసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. సీట్ల పెంపులో ఈ వ్యత్యాసం కొనసాగితే భవిష్యత్తులో బండి సంజయ్, కిషన్ రెడ్డి వంటి నేతలకు రాజకీయంగా అవకాశాలు ఉండవని, దేశంలో నియంత పోకడలు పెరుగుతాయని సెటైర్లు వేశారు.

### హైదరాబాద్, చెన్నై కంటే అమరావతిని

# నెంబర్ వన్‌లో నిలబెడతాం

## అర్బన్ కింద కేంద్రం ఇచ్చిన డబ్బులను గత ప్రభుత్వం దుర్వినియోగం చేసింది

- " గత ప్రభుత్వం రూ.816 కోట్లు అప్పు పెట్టింది
- పోలవరాన్ని నాశనం చేసింది. గోదావరి పుష్కరాల కంటే ముందే.. పోలవరం ప్రాజెక్టు పూర్తి చేస్తాం
- సాంకేతికతతో ఎప్పటికప్పుడు అనుసంధానం చేస్తున్నాం. మనమిత్ర, వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చాం
- డిసెంబర్‌లోపు మరో 4.50 లక్షల ఇళ్లు ఇస్తాం



తిరుపతి: పేద కుటుంబాలకు ఇళ్లు నిర్మించి ఇవ్వాలన్నదే ప్రభుత్వ నిర్ణయమని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండోసారి గృహప్రవేశాలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2.50 లక్షల గృహప్రవేశాలు జరుగుతున్నాయని చెప్పారు. మిగతా..2లో



## రాష్ట్ర ప్రగతి ప్రస్థానంలో పవన్ కల్యాణ్ వంటి నేతల పాత్ర కీలకం

- పవన్ కల్యాణ్‌కు ధన్యవాదాలు తెలిపిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- కూటమి పక్షాల ఐక్యతకు పవన్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయం

అమరావతి: తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం కూటమి పక్షాల ఐక్యతకు పవన్ అందిస్తున్న మిగతా..2లో

### హర్మ్యూజ్ జలసంధిలో ఊరట...

## 20 చమురు నౌకలకు ఇరాన్ అనుమతి!


2లో

- 'ఇరాన్ ఒక గొప్ప దేశం. వారు మమ్మల్ని గౌరవిస్తున్నారు
- యుద్ధ భయాలతో ఆకాశాన్నంటిన ముడిచమురు ధరలు మళ్లీ తగ్గుముఖం పట్టే అవకాశం ఉంది

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## కాలసర్ప దేవాలయంలో రాహు కేతు సహిత కాలసర్ప దోషం నివారణ పూజలు



భక్తులకు మనవి యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్టలో 2.4.2026 పౌర్ణమి గురువారం సందర్భంగా కాలసర్ప దేవాలయంలో రాహు కేతు సహిత కాలసర్ప దోషం నివారణ పూజలు జరుపబడుచున్న వి, ఇందులో భాగంగా ఉదయం 9 గంటల నుండి 1, వరకు విశేష పూజా కార్యక్రమంలో భాగంగా నవగ్రహ ఆరాధన సర్ప సూక్త పారాయణము నవగ్రహ హోమము దత్త హోమము సర్పహోమము కుజ గ్రహ కుజదోష నివారణకు హోమము రాహుకేతు హోమము నక్షత్ర హోమము వివిధ దేవత మూలమంత్ర మాల మంత్ర సహిత హోమములు మరియు మానసా దేవి సహిత ప్రత్యంగిరా హోమము జరుపబడుచున్నది ఈ పూజలో పాల్గొను భక్తులు మీ గోత్రము పేరు తెలియజేసి సంప్రదించగలరు టెంపుల్ నెంబర్ 9010892893

## వాహనాల ఎల్ ఈడి లైట్ల కారణంగానే జాతీయ రహదారిపై ప్రమాదాలు..!



నారాయణఖేడ్ మార్చి 30 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ నియోజకవర్గం నిజాంపేట్ హైవే 161 జాతీయ రహదారిపై నూతన వాహనాల ఎల్ ఈడీ లైట్లే ప్రమాదాలకు కారణమవుతున్నాయని వాహన చోదకులు అంటున్నారు. ఎదురుగా వచ్చే వాహనాల ఎల్ ఈ డీ లైట్స్ వల్ల కళ్లు కనిపించడంలేదని.. దీనికంతటికీ ఆర్టీఏ శాఖ పనితీరులో లోపమే కారణమని పలువురు మండిపడుతున్నారు. ఎల్ ఈడీ లైట్లతో ప్రమదాలు జరుగుతన్నందున రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా అసలు ఆర్టీవో శాఖ అనేది ఉందా అసలు అది పని చేస్తుందా? ఈ లైట్లు ఎంటీ? ఈ వాహనాలు ఎంటీ? రోడ్డు మీద రాత్రి వేళ వాహనాలు నడపాలంటేనే భయమేస్తోందనీ పలువురు వాపోతున్నారు.గతంలో వాహనాల హెడ్ లైట్ సగం వరకు బ్లాక్ పెయింట్గానీ, సలుపు స్టిక్కర్గానీ ఉండేది. ఈ రెండిటిలో ఏదో ఒకటి ఉంటేగానీ కానీ వాహనాలకు అనుమతి నిచ్చేవారు కాదు. కానీ, ఇప్పుడు ఆ నియమాన్ని పాటించడం లేదు. కొత్త వాహనాలకు ఎల్ఈడీ లైట్లను అనుమతిస్తున్నారు. ఫలితంగా రాత్రివేళ.. ఎదురుగా వచ్చే వాహనాల లైట్ల కాంతి వల్ల కళ్లకు ఏమీ కనిపించక.. అనేక ప్రమాదాలు జరుగుతు ఉన్నాయి.కాబట్టి సంబంధిత అధికారులు వాహనాల హెడ్ లైట్లకు వస్తున్న ఎల్ ఈడీ లైట్ల సమస్యను తీవ్రంగా పరిగణించాలి. ఇకపై కొత్త వాహనాలకు హెడ్ లైట్లకు సగం వరకు బ్లాక్ స్టిక్కర్ లేదా బ్లాక్ పెయింట్ ఉండాలనే నియమాన్ని పునరుద్దరించాలనీ వాహనదారులు డిమాండ్ చేస్తున్నారు.

## మద్యం మత్తులో పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ రైతు మృతి



నారాయణఖేడ్ మార్చి 30 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ నియోజకవర్గంకంగ్టి మండలం చౌకన్ పల్లి గ్రామానికి చెందిన కుర్మ గణపతి (33), తండ్రి మారుతి, వృత్తిరీత్యా వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. గత కొంతకాలంగా గణపతి మద్యానికి బానిసయ్యాడు. రోజూలాగే మద్యం సేవించిన అతను, మత్తులో తన మేకల షెడ్డు వద్దకు వెళ్లి అక్కడ ఉన్న పురుగుల మందును సేవించాడు. కుటుంబ సభ్యులు గమనించి వెంటనే ఆయన్ని నారాయణఖేడ్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో వైద్యుల సూచన మేరకు మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ (చీ×మీ) ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి క్షీణించి, 29.03.2026 తేదీన తెల్లవారుజామున 04:51 గంటలకు గణపతి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## శ్రీ నల్లపోచమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు

**- అమ్మ దయ ఉంటే అన్నీ ఉన్నట్టే - శ్రీ మాత్రే నమ**



నారాయణఖేడ్ మార్చి 30 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారికి సోమవారం ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు నాగేష్ స్వామి అమ్మవారికి ప్రత్యేక అభిషేకంతో పట్టువస్త్రాలతో అమ్మవారికి ప్రాతఃకాల పూజలు నిర్వహించారు.ఆనంతరం ఆలయ అర్చకులు నాగేష్ స్వామి మాట్లాడుతూ... జిల్లాలో మారుమూల గ్రామాల్లో మంజీర నది ఒడ్డున అతి పూరితమైన ప్రసిద్ధి చెందిన బోరంచ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి మొక్కులు చాలా ప్రాముఖ్యత చెందినవి ఆలాగే భక్తుల కోరికలు తీర్చే శక్తిగల అమ్మవారని అన్నారు.

## క్రమశిక్షణ,పట్టుదల తో ఏదైనా సాధ్యమే

**- ఆర్ జె సీ విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ**

**- వేడుకగా ఆర్ జే సి కళాశాల డి గ్రీ విద్యార్థుల ఫెయిర్ వెల్ డే**




ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో దేనినైనా సాధించవచ్చని ఆర్జేసి విద్యా సంస్థల ఛైర్మన్ గుండాల కృష్ణ పేర్కొన్నారు. కళాశాల డిగ్రీ విద్యార్థుల ఫెయిర్ వెల్ డే కార్యక్రమం సోమవారం విద్యార్థుల కేరింతలు ఆట పాటల నడుమ కళాశాల సెమినార్ హాలు లో వేడుకగా జరిగింది.ఈ కార్యక్రమానికి కృష్ణ అతిథి గా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ దశ తర్వాత వారి జీవితాన్ని చక్కబెట్టువచ్చున్నారు.ఇప్పటివరకు తమ కళాశాలలో చదివిన విద్యార్థులు సైంటిస్టులు గా,ప్రభుత్వ అధికారులు గా,రాజకీయ,సినీ,క్రీడా రంగాల్లో కొనసాగుతూ జీవితం లో స్తిరపడ్డారని తెలిపారు.మన కళాశాల పూర్వ విద్యార్థి ప్రశాంత్ రెడ్డి ఇస్రో లో సైంటిస్టు గా ప్రస్తుతం రాణిస్తుందటం కళాశాల బోధనకు అద్దం పడుతోందన్నారు.గత రెండు దశాబ్దాల క్రితం ప్రారంభించిన తమ కాళాశాల రాష్ట్ర స్థాయి ర్యాంకులను ఎన్నో సాధించిందని తెలిపారు. తాను బయట తిరుగుతున్న సందర్భంలో వారంతట వారు గా వచ్చి మేము మీ కళాశాల విద్యార్థులను చెప్పడం తనకు ఎంతో గర్వంగా ఉంటుందన్నారు.విద్యార్థులు మంచి స్నేహితులు నీ ఎంచుకోవడం వల్ల కూడా విజయాలు సొంతం చేసుకోవచ్చున్నారు.ప్రస్తుత బ్యాచ్ విద్యార్థులు కూడా ఆస్థాయి విజయాలు సాధించి ఆర్జేసి కళాశాల అంటే వున్న గుర్తింపును మరింత ఇనుమడింప జేయాలని ఆకాంక్షించారు. తమ అధ్యాపక బృందం కృషి వల్ల విద్యార్థులు కళా,సాంస్కృతి క రంగాల్లో కూడా విజయాలు సాధించారన్నారు. తమ విద్యా సంస్థల్లో చదువుతో పాటు విద్యార్థుల అభిరుచి కి అనుగుణంగా వారిలో దేశభక్తి పెంపొందించేందుకు ఎన్ సీసీ, ఎన్ ఎస్.ఎస్.వంటి సంస్థలలో కూడా శిక్షణ ఇప్పిస్తున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా తమ విద్యార్థులు దేశ రాజదాని ఢిల్లీ వంటి ప్రాంతంలో అతిరధ మహారధులు పాల్గొనే రిపబ్లిక్ డే కవాతు లో కూడా పాల్గొనడం జరిగిందన్నారు. ఎన్ ఎస్ ఎస్ ద్వారా కూడా తమ విద్యార్థులు పలు విపత్తు ల కార్యక్రమాల్లో పాల్గొని మెడల్స్ అందుకోవడం జరిగిందన్నారు.ఈ అంశాలను పరిగణలోకి తీసుకుని ప్రస్తుత సంవత్సరం విద్యార్థులు కూడా ఉన్నత శిఖరాలు అధిరోహించి ఆర్జేసి విద్యా సంస్థల పేరును మరింత నిలబెట్టాలని సూచించారు. అనంతరం డిగ్రీ లో పలు విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఏ.లింగయ్య, ఇన్చార్జి ఆంజనేయులు, అధ్యాపకులు సునంద,రమేష్,రవి తదితరులు పాల్గొన్నారు.



## మున్నేరు రిటైనింగ్ వాల్ పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కి విజ్ఞప్తి



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఇటీవల కాలంలో రాజీవ్ స్వగృహ "జలజ" ప్రాజెక్టు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ హౌసింగ్ సొసైటీ దక్కించు కోగా ఈ ప్రాజెక్టు అనుకొని ఉన్న రిటైనింగ్ వాల్ పనులు ఈ వేసవి కాలంలో పూర్తి అయ్యే లోపు ముగించి రిటైనింగ్ వాల్ నిర్మాణం పక్కన ఏర్పాటు చేసే రహదారిని, డ్రైనేజీ వ్యవస్థ ను అభివృద్ధి చేయవలసిందిగా సోమవారం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హౌస్ బిల్డింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ విజయ్ కుమార్ , టి ఎన్ జి ఓ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెల శ్రీనివాస్, జిల్లా ట్రెజరర్ వల్లపు వెంకన్న, జిల్లా వైస్ ప్రెసిడెంట్ యర్రా రమేష్,రాష్ట్ర కార్యదర్శి జడ్ ఎస్ జైపాల్ , ఇరిగేషన్ ఫోరం అధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతినికేతన్ విద్యాలయంలో 28వ వార్షికోత్సవం

**సంస్కృతి సాంప్రదాయాల నిలయం శాంతినికేతన్**

**మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ**

**మున్సిపల్ వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి**




సదాశివపేట : పట్టణం నందు ఆదివారం రాత్రి శాంతినికేతన్ విద్యాలయంలో 28వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ మునిపల్లి అంజమ్మ సత్యనారాయణ, వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి, సర్పంచ్ ల సంఘం మండల అధ్యక్షులు బొగ్గు శ్రీనివాస్ ఈశ్వర మార్కండేయ మందిరం అధ్యక్షుడు వెంకన్న బాబు వెంకటాపూర్ ఉప సర్పంచ్ మహేందర్ ఎంకేపల్లి వార్డ్ మెంబర్ అక్షయ్ కుమార్ లు పూజా కార్యక్రమం నిర్వహించడం జరిగింది అనంతరం మున్సిపల్ చైర్మన్ శ్రీమతి శ్రీ అంజమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ సదాశివపేట శాంతినికేతన్ విద్యాలయం 28 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థులను ఉత్తమ పౌరులు గాతీర్చిదినందుకు యాజమాన్యని అభినందిస్తున్నాం అదేవిధంగా విద్యార్థులకు విద్యుత్ తో పాటు అన్ని రంగాల్లో కూడా అభివృద్ధి చెందడానికి కృషి చేయాలి అని అన్నారు వైస్ చైర్మన్ రేణుక చిరంజీవి మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో కార్పొరేట్ విద్యాసంస్థల్లో దీటుగా బడ్జెట్ పాఠశాలలో పనిచేస్తున్నాయి స్టేటస్ కోసం మాత్రమే కార్పొరేట్ పాఠశాలలో చదివిస్తున్నారు సాధారణ పాఠశాలలో ఎంతోమంది విద్యార్థులు ఉన్న స్థాయికి ఎదుగుతున్నారు అని అన్నారు ఈ కార్యక్రమాన్ని నిర్దేశించి పాఠశాల కరస్పాండెంట్ ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాల సంఘం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాలిపటేల్ ప్రభు మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా శాంతినికేతన విద్యాలయం 49 మంది విద్యార్థులు ప్రారంభమై అని రంగాల్లో శాంతినికేతన్ విద్యార్థులు ఉత్తమ స్థానంలో ఉన్నారు ఉత్తమ పౌరులుగా ఎదగడానికి సహకరించిన పుర ప్రముఖులకు మరియు పోషకులకు శాంతినికేతన్ విద్యాలయం ఎప్పుడు రుణపడి ఉంటుందని ఇకముందు పాఠశాల అభివృద్ధికి సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ శ్రీమతి అరవింద మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆహుతులను ఆకర్షించేలా చక్కగా ప్రదర్శించడం జరిగింది. ఇంత చక్కటి ప్రదర్శన కు కృషిచేసిన ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదాలు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సుప్రియ పాఠశాల ఉపాధ్యాయులు పోషకులు విద్యార్థులు పాల్గొన్నారు




## జర్నలిస్టులకు ఐక్యత ఎంతో ముఖ్యం-టిడబ్ల్యూ జెఎఫ్

**ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు జోగు శ్రీనివాస్.**

**ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి అల్లాటి జగన్**

**బిగ్ టీవీ రిపోర్టర్ నాగేష్ కి 20 వేలు ఆర్థిక సాయం అందజేత**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చి 30:ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బిగ్ టీవీ జర్నలిస్టు ముచ్చర్ల నాగేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గురైన విషయం తెలిసిందే. విషయం తెలుసుకున్న టిడబ్ల్యూజెఎఫ్ టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ జర్నలిస్టులు నాగేష్ ను ఎలాగైనా ఆదుకోవాలనే దృఢ నిశ్చయంతో సంకల్పించారు. కొంతమంది జర్నలిస్టులు ఎవరికి తోచిన విధంగా వారు సాయం చేశారు. అలా మొత్తంగా పోగు చేసి నేడు నాగేష్ కు రూ.20 వేల రూపాయల ఆర్థిక సాయం యూనియన్ ఆధ్వర్యంలో అందజేశారు.భవిష్యత్తులో కూడా అన్ని విధాల అండగా ఉంటామని టిడబ్ల్యూజెఎఫ్ యూనియన్ జర్నలిస్టులు జర్నలిస్టు నాగేష్ కు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ యూనియన్ రాష్ట్ర నాయకులు జోగు శ్రీనివాస్,జిల్లా నాయకులు పంది వెంకటేష్,నియోజకవర్గ అధ్యక్షులు పల్లాటి జగన్, ఉపాధ్యక్షులు పంది శ్రీను, లింగం, యూనియన్ నాయకులు పంది క్రాంతి కుమార్,జోగు అంజి, మహేష్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజావాణి" నిర్వహణ

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్న జిల్లా ఎస్పీ.**

**సంబంధిత ఎస్.హెచ్.ఓలకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశాలు.**



సంగారెడ్డి జిల్లా మార్చ్ 30 నేటి శుభోదయప్రతినిధి :ప్రజల సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో "ప్రజావాణి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా సమస్యలతో వచ్చిన ఫిర్యాదుదారులతో ఎస్పీ ప్రత్యక్షంగా మాట్లాడి వారి ఫిర్యాదులను స్వీకరించారు. బాధితుల సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత అంశాలపై ఆయా పోలీస్ స్టేషన్‌ల ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదును నిష్పక్షపాతంగా విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమస్యలు పరిష్కారం కాకపోతే ఎలాంటి భయాలు లేకుండా, ఎలాంటి మధ్యవర్తిత్వం అవసరం లేకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే "ప్రజావాణి" కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

## సెల్ ఫోన్ పోగొట్టుకున్నారా..

**అయితే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేయండి.**

**సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ ద్వారా 219 మొబైల్స్ రికవరీ చేసి బాధితులకు అందజేత.**

**మొబైలు రికవరీలో కీలకంగా వివాహరించిన సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపీఎస్.**




సంగారెడ్డి జిల్లా మార్చ్ 30 నేటి శుభోదయ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన "మొబైల్ రికవరీ మేళా"లో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సెల్ ఫోన్ బాధితులకు రికవరీ చేసిన మొబైల్స్‌ను అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, దొంగిలించబడిన లేదా పోగొట్టుకున్న సెల్ ఫోన్ల రికవరీ కోసం గత నెల రోజులుగా జిల్లా ఐటీ సెల్, సైబర్ సెల్, ఎస్-న్యాబ్ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, ప్రత్యేక దృష్టి సారించి మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలలోని వివిధ ప్రాంతాల నుంచి మొత్తం 219 సెల్ ఫోన్లను రికవరీ చేసినట్లు తెలిపారు. వాటిని ఈ రోజు "మొబైల్ రికవరీ మేళా" ద్వారా బాధితులకు అందజేస్తున్నామన్నారు.ఈ రోజుల్లో మొబైల్ ఫోన్ లేకుండా చిన్న లావాదేవీ కూడా జరగని పరిస్థితి, బ్యాంక్ ఖాతాలు, పాస్‌వర్డ్లు వంటి రహస్య సమాచారాన్ని మొబైల్‌లో భద్రపరుస్తున్నారని, ఈ నేపథ్యంలో సైబర్ నేరగాళ్లు మొబైల్ ఫోన్లను దొంగిలించి, వీక్ పాస్‌వర్డ్‌ను బ్రేక్ చేసి ఫోన్ పే, గూగుల్ పే ద్వారా డబ్బులు దోచుకుంటున్నారని అన్నారు. మొబైల్ పోగొట్టుకున్న వ్యక్తులు కేవలం ఫోన్ మాత్రమే కాకుండా వ్యక్తిగత సమాచారంతో పాటు, డబ్బులు కూడా కోల్పోతున్నారని తెలిపారు.సెల్ ఫోన్ దొంగతనాలను నివారించేందుకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్ ద్వారా 17 మే 2023న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. ఈ పోర్టల్ ద్వారా మంచి ఫలితాలు లభిస్తున్నాయని ఎస్పీ తెలిపారు. ఎవరైనా మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడినా వెంటనే సి.ఇ.ఐ.ఆర్ పోర్టల్ మొబైలు బ్లాక్ చేసి, సంబంధిత పోలీస్ స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు.జిల్లా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఎవరైనా సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్ లను కొనుగోలు చేసినట్లైతే అట్టి షాప్ యజమాని నుండి రసీదు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. సెల్ ఫోన్ దొంగలు, దొంగిలించిన ఫోన్లను, మొబైల్ షాప్ లలో అమ్ముతున్నారని, తక్కువ ధరకు వస్తుందని, దొంగిలించబడిన ఫోన్ అని తెలియక, కొనుగోలు చేసిన అమాయక ప్రజలు మోసాలకు గురి అవుతున్నారు అన్నారు. ఏ షాప్ యజమానులైన దొంగిలించబడిన ఫోన్ అని తెలిసి కూడా కొనుగోలు చేసినట్లైతే అట్టి వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు.ఈ స్పెషల్ టీమ్స్ ఇంచార్జ్ సదా నాగారాజు ఇన్స్పెక్టర్ ఐటి సెల్, సైబర్ సెల్ సిబ్బంది భవానీ, ఇర్ఫాన్ అలీ, హరి కృష్ణ, స్నేహిత, రాజలింగం, సంతోష్, మమత, రవి, సంజీవ్, ఉదయ్, అన్నపూర్ణ, భారతి, విజయ్ తదితర ఐటి సెల్ సిబ్బంది కీలకంగా వ్యవహరించారని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## "పేదల పాత్రలో నాణ్యమైన అన్నం సన్న బియ్యం పథకానికి విజయవంతమైన ఒక సంవత్సరం

**తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 30,( నేటి శుభోదయ ),తెలంగాణ రాష్ట్రంలో పేద ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని రేషన్ కార్డు దారులకు ప్రతినెల అందిస్తున్న రేషన్‌లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రారంభమై ఈరోజుతో విజయవంతంగా ఒక సంవత్సరం పూర్తి చేసుకోవడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు.ఈ సందర్భంగా ముఖ్య మంత్రివర్యులు ఎనుముల రేవంత్ రెడ్డికి, ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లుకి అలాగే రాష్ట్ర మంత్రివర్గ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పొదెం వీరయ్య.సన్న బియ్యం పథకం ప్రవేశపెట్టడం ద్వారా మధ్యవర్తుల (దళారుల) వ్యవస్థకు గట్టి చెక్ పెట్టడం తో పాటు, నిజమైన లబ్ధిదారులకు నాణ్యమైన బియ్యం అందుబాటులోకి రావడం రాష్ట్ర ప్రభుత్వ దృఢ సంకల్పానికి నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి లబ్ధిదారుడు ఈ సన్న బియ్యాన్ని స్వీకరించి వండుకొని వినియోగిస్తున్న పరిస్థితి ప్రభుత్వ పథకం విజయాన్ని స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. ఈ పథకం ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే కాకుండా, ఆహార భద్రత బలోపేతం కావడం సంతోషకరమని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో ఈ పథకం సమర్థవంతంగా అమలవుతున్నందుకు సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ విజయవంతమైన ఒక సంవత్సరాన్ని పురస్కరించుకుని ప్రభుత్వం ఇలాంటి సంక్షేమ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని ఆకాంక్షిస్తూ మరోసారి ముఖ్యమంత్రి వర్యులు ఉపముఖ్యమంత్రి వర్యులు మరియు రాష్ట్ర మంత్రివర్గం అందరికీ అభినందనలు తెలిపారు.

## సంగారెడ్డి సబ్- డివిజినల్ పోలీసు కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన

**జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్..**




సంగారెడ్డి జిల్లా మార్చ్ 30 నేటి శుభోదయప్రతినిధి :సంగారెడ్డి జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ పక్కన నూతన సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు కార్యాలయాన్ని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలకు మరింత సమర్థవంతమైన పోలీసు సేవలు అందించడమే లక్ష్యంగా సంగారెడ్డి ఉపవిభాగ పోలీసు నూతన కార్యాలయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఆధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఈ కార్యాలయం సిబ్బంది కార్యకలాపాలు నిర్వహించేందుకు అనుకూలంగా ఉండటంతో పాటు ప్రజల సమస్యలకు వేగంగా పరిష్కారం లభిస్తుందని, ప్రజలకు పోలీసు సేవలు మరింత చేరువ అవుతాయని అన్నారు.పోలీసు శాఖలో సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తూ, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా పోలీసులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్య గౌడ్, డీసీఆర్బీ డిఎస్పీ సురేందర్ రెడ్డి, ఎఆర్ డిఎస్పీ నరేందర్, ఇన్స్పెక్టర్స్ రమేష్, రాము నాయుడు, రామకృష్ణ రెడ్డి, కిరణ్ కుమార్, సదా నాగరాజు, ప్రవీణ్ రెడ్డి, నాగేశ్వర్ రావ్, అనిల్, సబ్- డివిజినల్ పోలీసు అధికారులు, డిఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. చింతకాని మండలం ప్రొద్దుటూరు గ్రామానికి చెందిన పి. నాగుల్ మీరా తమ గ్రామంలో వారం రోజులుగా పిచ్చి కుక్కలు తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయని, ఇట్టి సమస్యను పరిష్కరించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓ/ ఎంపిఓ లకు రాస్తూ వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. కామేపల్లి మండలం శివారు లాల్లతండ నివాసులు, గ్రామంలో ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతూ, అమ్మకాలు చేస్తున్నారని, ఈ భూమిని కాపాడి ప్రభుత్వ అభివృద్ధి పనులకు వినియోగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ, తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఖమ్మం కార్పొరేషన్ శ్రీరామ్ నగర్ రోడ్ నెంబర్ 13 కు చెందిన ప్రజలు తమకు సీసీ రోడ్డుతో పాటు సైడ్ డ్రైనేజీ, మిషన్ భగీరథ పైప్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కు రాస్తూ తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ధాడి లంబాడి హక్కుల సాధన సమితి కార్యదర్శి డీ. శేఖర్ నాయక్ ఖమ్మం గ్రామీణ ప్రాంతంలో మున్నేరు నది సమీపంలో ఉన్న ధాడి లంబాడ సమాజానికి చెందిన పూర్వీకుల సమాధి స్థలాన్ని రక్షించుటకు ప్రతిపాదిత రిటైనింగ్ వాల్ కు అనుబంధంగా ఉన్న సర్వీస్ రోడ్డు, డ్రైనేజ్ కాలువ నమూనా డిజైన్ మార్పు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డిఓ కు రాస్తూ పరిశీలించి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం బుర్హాన్ పురంకు చెందిన పి. కృష్ణమూర్తి తనకు పక్షవాతం వచ్చి పది సంవత్సరాలు అవుతుందని దివ్యాంగుల పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నానని ఇప్పటివరకు మంజూరు కాలేదని తనకు దివ్యాంగుల పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, పీడీ డీఆర్డిఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 30,( నేటి శుభోదయ),జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం, సౌకర్యాలపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని లాబరేటరీలో నిర్వహిస్తున్న పరీక్షా విధానాన్ని పరిశీలించి, పరీక్షలు నాణ్యతగా నిర్వహించాలని సూచించారు. అలాగే మందుల గిడ్డంగిని తనిఖీ చేసి, అవసరమైన అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారో తెలుసుకున్నారు. రక్త పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు, అందుబాటులో ఉన్న టీకాల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సేవల స్థితిగతులు, అవసరమైన ఔషధాల లభ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ కుక్క కాటుకు గురైన ఒక బాలుడిని పరామర్శించి, అతనికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించడం లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని స్పష్టం చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన మరియు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వైద్య సేవల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీ లో మెడికల్ ఆఫీసర్ స్వప్న టిపిఎమ్ఓ ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏకైక యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలి

**- మల్లి బాబు యాదవ్, చిత్తారు సింహాద్రి యాదవ్,**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఏప్రిల్ 5 వ తారీఖున ఖమ్మం బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్ లో ఇటీవల జరిగిన ఖమ్మం జిల్లా స్థానిక సంస్థ ల ఎన్నికలలో గెలిచిన యాదవ కురుమ సర్పంచ్ లు, ఉప సర్పంచ్ లు, మున్సిపాలిటీ లలో గెలిచిన కౌన్సిల్లర్లు, జూబ్లీహిల్స్ ఉపఎన్నిక లో ఎమ్మెల్యే గా గెలిచిన నవీన్ యాదవ్ కు జరిగే సన్మాన కార్యక్రమం జయప్రదం చేయవలసిందిగా అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పిలుపునిచ్చారు. సోమవారం కూసుమంచి లో సర్పంచుల, ఉప సర్పంచుల, జలగం నగర్ లో కౌన్సిలర్ల సమక్షంలో సన్మాన కార్యక్రమ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో 18 శాతం ఉన్న యాదవ కురుమ జనాభాకు రాజకీయ ప్రాధాన్యత కల్పించడం లేదని, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచించి ఎమ్మెల్యే నవీన్ యాదవ్ కు మంత్రి పదవి ఇవ్వాలని, యాదవ కురుమల కు రాష్ట్ర స్థాయి లో, జిల్లా స్థాయి లో రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం గొర్రెల పెంపకం దారుల సంఘాలను నిర్లక్ష్యం చేసి అవినీతికి పాల్పడిందని, ఆ ప్రభుత్వాన్ని ధిక్కరించి కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా న్యాయం జరుగుతుందని మద్దతు పలకడం జరిగిందని కానీ ఇప్పటివరకుగొర్రెల సంఘాలకు యాదవ కురుమలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ విధమైన న్యాయం జరగలేదని, ఇప్పటికైనా ప్రభుత్వం ఆలోచించి, సత్వరమే చర్యలు తీసుకుని ప్రత్యేక నిధులు విడుదల చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చెన్ను వెంకటరమణ, మెండే వెంకటేష్ చేగొమ్మ- బత్తుల వీర స్వామి, తురకగూడెం -బుర్ర కృష్ణ, మల్లేపల్లి -తెల్ల మేకల కనకయ్య, నరసింహుల గూడెం- కలికిని లింగయ్య,, కొత్తూరు లోడిగ నీలకంఠం, నేలపట్ల నూకల శోభన్ బాబు, లోడిగ వెంకటరమణ, కౌన్సిలర్లు బోయిన కుమారి, బుర్ర మహేష్, సాయి, లింగంపల్లి గౌరుమాళ్ళ,మలాది మల్లయ్య ఏర్పుల శ్రీనివాసరావు, వీరభద్రం తీగల నాగరాజు, శివ, చెన్ను రవి చిన్న యాదగిరి ఆడెపు ఉపేందర్, గడ్డం గంగయ్య బాలిని శ్రీశైలం, మరియు తదితరులు పాల్గొన్నారు.

## డ్రైనేజ్ పనులు దగ్గరుండి చేయిస్తున్న అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చి 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో 8వ వార్డు సభ్యులు రాణమ్మ యేసురత్నం కుమారుడు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు మాట్లాడుతూ... వార్డు అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని అన్నారు డ్రైనేజీ సమస్యలు దగ్గరుండి డ్రైనేజీలో తీయించడం జరిగింది డ్రైనేజీలు నిండిపోవడంతో దోమలు ఎక్కువై విష జ్వరాలు వచ్చి డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అన్నారు అందరూ బాగుండాలి అందులో మనం ఉండాలి అంటూ వార్డులో ఏ ఒక్కరికి సమస్య ఉందని తెలిసిన వెంటనే స్పందించి వస్తానని తెలియజేశారు ఎక్కడ ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వార్డు సభ్యులకు తెలియజేశారు వెంటనే స్పందించి ప్రతి పని చేయిస్తున్నందుకు అంబేద్కర్ సంఘం అధ్యక్షులు బూర్గుల నవీన్ కుమార్ కి వార్డు సభ్యులు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు

## గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి



వరంగల్ ప్రతినిధి : మార్చి 30 నేటి శుభోదయ:విధులు నిర్వహిస్తూనే గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి చెందిన ఘటన వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని లోని టూక్యా నగర్ ప్రాథమిక పాఠశాలలో జరిగింది. గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో టీచర్ గా పనిచేస్తున్న చంద్రశేఖర్ (46) సోమవారం ఉదయం పాఠశాలకు హాజరయ్యాడు. ఈ క్రమంలో తరగతిగదిలో గుండెపోటుతో కుప్పకూలాడు. గమనించిన స్థానికులు నెక్కొండలోని ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. చంద్రశేఖర్ కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఆయన స్వస్థలం సంగెం మండలం కాట్రపల్లి,గతంలో గోరుగుట్ట తండాలో ప్రధానోపాధ్యాయుడిగా చంద్రశేఖర్ పనిచేశాడు.

## పండుగ వాతావరణంలో గ్రామసభ నిర్వహించాలి

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**గ్రామసభ నిర్వహణకు ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి**

**ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు వివరించాలి**

**ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: పండుగ వాతావరణంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ గ్రామసభ నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమం గ్రామసభ నిర్వహణపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు. జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2న ప్రతి గ్రామ పంచాయతీలో గ్రామసభ నిర్వహించాలని అన్నారు. గ్రామసభ నిర్వహణలో అన్ని శాఖల అధికారులు పాల్గొనాలని అన్నారు. మండల స్థాయి అధికారులను వివిధ గ్రామ పంచాయతీల్లో నిర్వహించే గ్రామసభలలో పాల్గొనేలా ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. మండల ప్రత్యేక అధికారులు కూడా గ్రామసభ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా ప్రతినిధులందరు గ్రామ సభల్లో పాల్గొనే విధంగా ఆహ్వాన పత్రికలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ప్రతి గ్రామ పంచాయతీకి గత 2.5 సంవత్సరాల కాలంలో అందించిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రింటెడ్ మెటీరియల్ అందించాలని కలెక్టర్ తెలిపారు. అభయహస్తం గ్యారంటీ పథకాలు, సన్న బియ్యం సరఫరా వంటి అనేక పథకాలకు సంబంధించిన వివరాలు గ్రామ సభలో ప్రజల ముందు వినిపించాలని అన్నారు. పండుగ వాతావరణంలో గ్రామ సభలు జరగాలని, దానికి అనుగుణంగా ఎల్.ఈ.డి. స్క్రీన్, సౌండ్ సిస్టం, స్టేజీ డెకరేషన్ ఉండాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర గీతంతో గ్రామ సభ ప్రారంభం అవుతుందని, అనంతరం సీఎం సందేశం, వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న కార్యక్రమాల వివరాలు తెలియజేయడం, వివిధ సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు తెలియజేయడం, లబ్ధిదారుల



అభిప్రాయాలు తీసుకోవడం, ప్రజా ప్రతినిధుల సందేశంతో కార్యక్రమం ఉండాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సభ నిర్వహణకు ప్రతి గ్రామానికి బడ్జెట్ వచ్చిందని, ఈ నిధులు వినియోగిస్తూ గ్రామసభ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని, పంచాయతీ అధికారి ప్రత్యేకంగా గ్రామ సభల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద గిరిజన సంఘం ఆధ్వర్యంలో భారీ ధర్నా

**- గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి**

**- ఖమ్మంలో ఐటీడీఏను ఏర్పాటు చేయాలి**

**- గిరిజన సంఘం నేత భూక్యా వీరభద్రం డిమాండ్**

**గిరిజన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని**

**కలెక్టర్ కు వినతి పత్రం అందించిన సంఘం నేతలు**

**ఆందోళనకు మద్దతు పలికిన తెలంగాణ జాగృతి నేతలు**




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ గిరిజన సంఘ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద భారీ ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం కొంతమంది గిరిజన సంఘం కార్యకర్తలు కలెక్టరేట్ లోకి వెళ్లేందుకు ప్రయత్నించగా, పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ గిరిజనుల సంక్షేమం కోసం, తగిన స్థాయిలో నిధులు కేటాయించి అభివృద్ధి కి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. ముఖ్యంగా ఖమ్మంలో ఐటీడీఏ ను వెంటనే ఏర్పాటు చేయాలని, ఖమ్మం మరియు వైరా కేంద్రాలలో అసంపూర్తిగా ఉన్న గిరిజన భవనాల నిర్మాణానికి తగిన నిధులు కేటాయించి పనులను పూర్తి చేయాలని కోరారు. అలాగే జిల్లాలో గిరిజనులు ఎదుర్కొంటున్న భూసమస్యలు, ఉపాధి సమస్యలు, విద్యా సమస్యలను ప్రభుత్వం అత్యవసరంగా పరిష్కరించాలని ఆయన తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ కింద చదువుతున్న గిరిజన విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గిరిజన నిరుద్యోగులు, విద్యార్థుల కోసం ఖమ్మంలో ప్రత్యేక ఎంప్లాయ్మెంట్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. బోనకల్ మండలం రాయినూతల గ్రామంలో గత 50 సంవత్సరాలుగా సాగు చేస్తున్న అసైన్ భూములకు గిరిజనులకు పట్టాలు ఇవ్వాలని, అలాగే పెండింగ్‌లో ఉన్న ట్రైకార్ రుణాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనకు తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకుడు బానోత్ కిషన్ నాయక్ మద్దతు తెలిపారు. అనంతరం, గిరిజన సంఘం బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి తమ సమస్యలను వివరించి వినతిపత్రం సమర్పించారు. కలెక్టర్ స్పందించి న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు బానోతు బాలాజీ, భూక్యా కృష్ణ నాయక్, గుగులోత్ పంతు నాయక్, బాధావత్ శ్రీనివాస్, భూక్యా నాగేశ్వరావు, భూక్యా కృష్ణ, భూక్యా లక్ష్మానాయక్, బానోతు హరిచంద్, ధరావతు నరసింహారావు, గుగులోత్ నరేష్ నాయక్, బానోతు నాగేశ్వరరావు, అనీల్, , బానోతు వెంకటేశ్వర్లు, ధరావత్ గణేష్ నాయక్ ,శివ తదితరులు పాల్గొన్నారు

## ఒక మధ్య తరగతి అమ్మాయి ఆకాశమే హద్దుగా విజయం

**బెంగళూరు స్థాయిలో మెరిసిన ఖమ్మం ఆణిముత్యం**

**- అర్వపల్లి అఖిల నాగ రమ్య**




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో నివాస ముంటున్న అర్వపల్లి నగేష్ తన మధ్యతరగతి కుటుంబం సమేతంగా నివాసం ఉంటూ, ఇద్దరు ఆడపిల్లలు అనే భావన లేకుండా చదివించడం జరిగింది. అదే పట్టుదల ఉంటే ఆకాశమే హద్దు అని, పేదరికం చదువుకు అడ్డుకాదని ఖమ్మం నగరానికి చెందిన అర్వపల్లి అఖిల నాగ రమ్య నిరూపించింది. అఖిల నాగ రమ్య జాతీయ స్థాయిలో నిర్వహించిన సి.ఎం.ఎ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి, బెంగళూరు స్థాయిలో తన సత్తా చాటింది. తద్వారా తన తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలాన్ని అందించి, ఖమ్మం జిల్లా పేరు మారుమోగేలా చేసింది. అఖిల నాగ రమ్య నగరంలోని, మామిళ్ళగూడెంలో నివాసముంటున్న అర్వపల్లి నగేష్ శ్రీలక్ష్మి దంపతుల కుమార్తె, వీరిది ఒక మధ్య తరగతి కుటుంబం, ఉన్న దాంట్లోనే సర్దుకుంటూ, నగేష్ తన ఇద్దరు కుమార్తెలను, ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దాలని, సంకల్పించారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలనే లక్ష్యంతో అఖిల ను, మామిళ్ళగూడెం లోని,మౌంట్ ఫోర్ట్ స్కూల్‌లో చేర్పించారు. 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు చదివిన అఖిల, పదవ తరగతిలో 9.5 జి.పి.ఏ (సుమారు 960 పైగా మార్కులు) సాధించి, పాఠశాల టాపర్‌గా నిలిచింది. అనంతరం సాహితి జూనియర్ కాలేజీ లో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన అఖిల, ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో 9.5 జి.పి.ఏ తో అగ్రస్థానంలో నిలిచింది. చదువుపై ఆమెకున్న అంకితభావాన్ని గుర్తించిన తల్లిదండ్రులు, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఆమెను గుంటూరులోని ప్రముఖ 'మాస్టర్ మైండ్' కాలేజీలో సి.ఎం.ఎ కోర్సులో చేర్పించారు. తాజాగా విడుదలైన ఫలితాల్లో జాతీయ స్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి, బెంగుళూరు లో జరిగిన గౌరవప్రదమైన వేదికపై ప్రశంసలు అందుకుంది. తల్లిదండ్రుల కష్టం నా విజయ రహస్యం, అంటూ, ఈ సందర్భంగా అఖిల నాగ రమ్య ఉద్వేగంతో మాట్లాడుతూ, తన విజయానికి ప్రధాన కారణం తన తల్లిదండ్రుల నిరంతర శ్రమ అని, పేర్కొన్నారు. మా నాన్న పడే కష్టం, మా అమ్మ ఇచ్చే ప్రోత్సాహం నన్ను, ఈ స్థాయికి చేర్చాయి. ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చి, నేను ఈరోజు బెంగుళూరు స్థాయిలో గుర్తింపు పొందడం కేవలం నా తల్లిదండ్రుల త్యాగమే. వారికి నా విజయం అంకితం అని ఆనంద బాష్పాలతో తెలియజేసింది. సమాజానికి స్ఫూర్తి.బెంగుళూరు స్థాయిలో ప్రతిభ చాటడం ద్వారా అఖిల నాగ రమ్య ఎంతో మంది విద్యార్థులకు ఆదర్శంగా నిలిచింది. సంకల్పం ఉంటే ఎంతటి కష్టాన్నైనా అధిగమించి ఉన్నత శిఖరాలను చేరుకోవచ్చని ఆమె నిరూపించింది. అఖిల సాధించిన ఈ ఘనత పట్ల, తన చెల్లెలు అయిన యువ నాగ శ్రీ కూడా, గుంటూరు లో చార్టెడ్ అకౌంట్ కోర్సులో విద్యను అభ్యసించడం,అక్క బాటలోనే చెల్లె కూడా అంటూ, స్థానికులు, ఉపాధ్యాయులు, ఆమె బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.

# నేలకొండపల్లి బౌద్ధ స్తూపం అభివృద్ధికి కేంద్రం దృష్టి సారించాలి

**- జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో ఈ ప్రాంతాన్ని చేర్చాలి**

**- లోక్‌సభలో 377 నిబంధన ద్వారా ప్రస్తావించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి**



న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని అభివృద్ధి చేసి, జాతీయ బౌద్ధ పర్యాటక సర్క్యూట్ లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చారు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి. సోమవారం లోక్‌సభలో 377 నిబంధన కింద ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఈ ప్రాచీన వారసత్వ కట్టడాన్ని సంరక్షించేందుకు తక్షణ చర్యలు అవసరమని ఆయన పేర్కొన్నారు.

**- చారిత్రక ప్రాముఖ్యత ఉన్న స్తూపం**

నేలకొండపల్లి బౌద్ధ స్తూపం దక్షిణ భారతదేశంలో ముఖ్యమైన బౌద్ధ వారసత్వ క్షేత్రంగా నిలిచింది. శాతవాహన, ఇక్ష్వాకు రాజవంశాల కాలంలో (క్రీ.శ. 3-4 శతాబ్దాలు) ఇది వికాసం సాధించినట్లు పురావస్తు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. తవ్వకాలలో మహాస్తూపాలు, విహారాలు, ఇటుక నిర్మాణాలు, బుద్ధ విగ్రహాలు, రోమన్-భారతీయ నాణేలు వెలుగులోకి రావడం దీని ప్రాధాన్యతను మరింత స్పష్టంచేస్తోంది.

**- సదుపాయాల కల్పన అవసరం**

ఇంత ప్రాముఖ్యత ఉన్నప్పటికీ ఈ స్థలం ఇప్పటికీ నిర్లక్ష్యానికి గురవుతోందని ఎంపీ ఆవేదన వ్యక్తం చేశారు. సరైన రహదారులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలు లేవని, సంరక్షణ లోపంతో నిర్మాణాలు దెబ్బతింటున్నాయని కూడా సూచించారు.

జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చాలి

పురావస్తు సర్వే ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సమగ్ర సంరక్షణ చేపట్టాలని, స్థలంలో మ్యూజియం మరియు ఇంటర్‌ప్రిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరారు. అలాగే జాతీయ బౌద్ధ పర్యాటక వలయంలో నేలకొండపల్లిని చేర్చితే దేశ, విదేశీ పర్యాటకులను ఆకర్షించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఈ వారసత్వ కట్టడాన్ని పరిరక్షిస్తూ, తెలంగాణలో సాంస్కృతిక పర్యాటకాన్ని అభివృద్ధి చేయడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కేంద్రాన్ని విజ్ఞప్తి చేశారు.

## చిరు వ్యాపారులకు గొడుగులు వితరణ



వైరా, నేటి శుభోదయ ::: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ దగ్గర చిరు వ్యాపరు లకు సోమవారం గొడుగులు వితరణగా అందచేశారు. పి ఎం జె ఎఫ్ లయన్ ఎద్దుల అంజిరెడ్డి సారధ్యంలో ఎండ నుంచి రక్షణగా వారి ఆర్థిక సహాయంతో మామిడి పండ్లు విక్రయించే ఒక మహిళకు నిమ్మరసం షర్బత్ అందించే ఒక మహిళకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రీజన్స్ సెక్రటరీ పెనుగొండ ఉపేందర్ రావ్, జోన్ చైర్మన్ చింతొజు నాగేశ్వరరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు, కోశాధికారి గద్దె నీరజ, సభ్యులు నూకల ప్రసాద్ రావు, కొల్ల రాంబాబు, సుగ్గల మాధవి తదితరులు పాల్గొన్నారు.

## మోకిలలో డ్రగ్స్ కలకలం..40 గ్రాముల కొకైన్ సీజ్



హైదరాబాద్,మార్చి 30(నేటి శుభోదయ):నగరంలో మరోసారి డ్రగ్స్ కలకలం రేపింది.మోకిలలో డ్రగ్స్ విక్రయిస్తున్న డ్రగ్ పెడ్లర్‌ను పోలీసులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.అతని వద్ద నుంచి 40 గ్రాముల కొకైన్‌ను స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన వ్యక్తి రైల్వేశాఖలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్నట్లు గుర్తించారు.సదరు వ్యక్తి..బెంగళూరు,గోవా నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కారులో డ్రగ్స్ తీసుకొచ్చి హైదరాబాద్‌లో విక్రయిస్తుండగా రైల్వే ఉద్యోగిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.ఈ కేసులో గూగుల్‌లో పనిచేస్తున్న సాఫ్ట్‌వేర్ ఉద్యోగితో పాటూ మరో వ్యాపారవేత్తను పోలీసులు అరెస్ట్ చేశారు.వీరి వద్ద నుంచి రెండు కార్లను సీజ్ చేశారు.ఈ వ్యవహారంపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## లింగాల సర్పంచ్ కృష్ణకు మాజీ ఎంపీ నామ పరామర్శ



ఖమ్మం, నేటి శుభోదయ ::: కల్లూరు మండలం లింగాల గ్రామ సర్పంచ్ వేము కృష్ణ తండ్రి అజరయ్య ఆదివారం రాత్రి మృతి చెందారు. ఈ విషాద వార్త తెలిసిన బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు వెంటనే స్పందించి సర్పంచ్ కృష్ణకు ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకొని పరామర్శించారు. ఈ సందర్భంగా అజరయ్య మృతి పట్ల సంతాపాన్ని వ్యక్తం చేసిన మాజీ ఎంపీ నామ వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు.

## హజ్ యాత్ర కోసం ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద




వరంగల్ ప్రతినిధి : మార్చి 30 నేటి శుభోదయ :హజ్ యాత్రకు వెళ్లే యాత్రికుల ఆరోగ్య రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర హజ్ కమిటీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నుండి హాజీయాత్రకు వెళ్లే యాత్రికులకు సోమవారం నగరంలోని ఎంజీఎం ముందు ఉన్న ఐఎంఏ హాల్‌లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ మరియు జిల్లా హజ్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "హజ్ యాత్రికుల ఉచిత వ్యాక్సినేషన్" కార్యక్రమాన్ని ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. పవిత్ర హజ్ యాత్రకు వెళ్లే వారు శారీరకంగా, మానసిక ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. యాత్రలో ఎలాంటి అనారోగ్య సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం ముందస్తుగా ఈ టీకా కార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. యాత్రికులందరూ ఆరోగ్యంగా, సురక్షితంగా తమ ప్రయాణాన్ని పూర్తి చేసుకుని తిరిగి రావాలని ఆమె ఆకాంక్షించారు. ప్రయాణ సమయంలో వైద్యులు సూచించిన ముందస్తు జాగ్రత్తలను తప్పనిసరిగా పాటించాలని యాత్రికులకు సూచించారు.వ్యాక్సినేషన్ ప్రాధాన్యతతో అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల మేరకు యాత్రికులకు అవసరమైన పోలియో, మెనింజైటిస్ వంటి టీకాలను పంపిణీ చేశారు.వైద్య ఆరోగ్య శాఖ మరియు హజ్ కమిటీ సమన్వయంతో యాత్రికులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సాంబశివరావు, జిల్లా హజ్ సొసైటీ అధ్యక్షులు, వివిధ విభాగాల అధికారులు, పెద్ద సంఖ్యలో హజ్ యాత్రికులు పాల్గొన్నారు

## రైతుల సాగుచేసిన మొక్కజొన్న పంటను రాష్ట్ర ప్రభుత్వం

### మార్క్ ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి

### -- తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్



వైరా, నేటి శుభోదయ ::: వైరా నియోజకవర్గ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో రబీ సీజన్లో పండిన మొక్కజొన్నలు కొనుగోలు కోసం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే మార్క్ ఫెడ్ కేంద్రాలు ప్రారంభించాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు.అనంతరం తహశీల్దార్ కార్యాలయం లో రైతులు మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ



సందర్భంగా బొంతు రాంబాబు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో లక్ష ఎకరాల్లో పైగా రబీ సీజన్లో మొక్కజొన్న సాగు చేయడం జరిగిందని రాష్ట్ర ప్రభుత్వం మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో ప్రైవేటు వ్యాపారులు మొక్కజొన్నలు క్వింటాకు 1600, 1700 రూపాయలు కు కొనుగోలు చేస్తున్నారని దీని వలన రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. ప్రభుత్వం మద్దతు ధర క్వింటాలకు ఇరవై నాలుగు వందల రూపాయలు ఉందని మార్క్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతులకు మద్దతు ధర అందించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# యూట్యూబ్ రిపోర్టర్ పేరుతో వసూళ్ల పర్వం

**– ఉమ్మడి జిల్లాలో యదేచ్ఛగా కొనసాగు తున్న దౌర్జన్యం, బెదిరింపులు**

ఖమ్మం, నేటి శుభోదయ ::: యూట్యూబ్ రిపోర్టర్ పేరుతో ఖమ్మం ఉమ్మడి జిల్లాలో వసూళ్ల పర్వం యదేచ్ఛగా కొనసాగుతున్న సంబంధించిన జర్నలిస్టు యూనియన్ నేతలు, ఆ శాఖ అధికారులు నిర్లక్ష్యం కారణంగానే ఇలా రెచ్చి పోతున్నారనే ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. ఇటీవల సత్తుపల్లి కేంద్రంలో పలు మండలాల్లో ఒకరి వసూళ్ల కార్యకలాపాలను ప్రారంభించారు. ఈ విషయం ఇప్పుడు కల్లూరు పట్టణంలో ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. ఒక రాబందు లా పట్టణం, మండలంలోని ముఖ్యమైన వ్యాపార కేంద్రాలపై ఐటీ దాడుల తరహాలో ముందుకు సాగుతూ అన్ని శాఖల పైన తన ఆధిపత్యం ఉందని చెప్పుకుంటూ ఉమ్మడి జిల్లా అధికారులు తన గుప్పెట్లో ఉన్నట్లు ఒక వాట్సాప్ ఛానల్ మెయింటెయిన్ చేస్తున్నారు. మిలియన్ వ్యూస్ లేని ఒక ఛానల్ పేరు చెప్పుకుంటూ తాను మాత్రం బిలినీయర్ అవ్వాలని, ఎక్కడికంటే అక్కడికి వచ్చి అక్రమాలు, అన్యాయాలు జరిగాయని చెప్పి వ్యాపారస్తులను, స్థానికులను లక్ష్యంగా చేసుకుంటోందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆమె వసూళ్లకు ముందు వాట్సాప్ లో వార్తలు రాసి, బేరసారాలకు తొలి అడుగు వేస్తుంది. విచిత్రం ఏమిటంటే తాను ఆరోపణలు చేసిన ఏ విషయం కూడా ముందుగా తన చానల్ లో ఇసుమంత వార్త కూడా రాదు. కేవలం వసూళ్ల కోసం వాట్సాప్ లో వార్తలు, వేరొకరితో రాయించి పోస్ట్ చేయించడం ఆమె నైజం. ప్రజా సమస్యలు కంటే పర్సెంటేజ్ లకు ఎక్కువ ప్రధాన్యత ఇస్తూ ఉంటారు. జర్నలిస్ట్ అనే పేరును ఉపయోగించి ఉద్యోగులను సైతం బెదిరిస్తూ డబ్బులు వసూలు చేస్తోందని పలువురు పేర్కొంటున్నారు. చిన్నపాటి విషయాలను పెద్దగా చూపిస్తూ డబ్బులు డిమాండ్ చేస్తోందని, పేదవారి సమస్యలకే "అక్రమం" ముద్ర వేసి వసూళ్లకు దిగుతోందని ఆరోపిస్తున్నారు. మీ విషయాలు బయటకు చెప్పకుండా ఉండాలి అంటే భారీ మొత్తాలు ఇవ్వాలి అని అడుగుతోందని, వ్యాపారస్తులు మా దగ్గర ఎటువంటి అవినీతి జరగలేదు. మీకు నచ్చింది చేసుకొండి అంటే కనీసం జర్నలిస్ట్ మీటింగ్ కు గాని, సంఘం ఖర్చులు కైనా డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేయడం విశేషం. స్కూటీపై అర్ధరాత్రి కూడా తిరుగుతూ వివిధ ప్రాంతాల్లో వీడియోలు తీసి అక్కడ నుండే ఫోన్లు చేస్తూ రాకపోతే మీ సంగతి చూస్తాను అంటూ ఒత్తిడి పెంచుతుందని సమాచారం. తూనికలు, కొలతలు, పన్నులు వంటి అంశాల్లో కూడా జోక్యం చేసుకుంటూ తనను తాను అధికార స్థాయిలో చూపించుకునే ప్రయత్నం చేస్తోందని స్థానికులు అంటున్నారు. ఇన్కమ్ టాక్స్, ఏసీబీ తరహాలో మాట్లాడి భయపెడుతోందని ఆరోపణలు ఉన్నాయి. జర్నలిజం పేరును దుర్వినియోగం చేస్తూ ప్రజల్లో భయం సృష్టిస్తోందని విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజా ప్రతినిధులను కూడా వదలకుండా ఒత్తిడి తెస్తోందని ఆరోపణలు వినిపిస్తున్నాయి. మట్టిదందా, ఇసుక దందా కంటే, ఈమె వసూళ్లు కారు స్పీడ్ కన్నా వేగంగా ఉందని జనాలు గుసగుసలాడుకుంటున్నారు. పోలీస్ శాఖ వారు ఆమె పై నిఘా పెడితే మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని కొందరు జర్నలిస్టులు పేర్కొంటున్నారు. ఇప్పటికే ఆమె పై ఇంటలిజెన్స్ వారు ఆరా తీయడంతో పాటు నిఘా పెట్టనున్నట్లు సమాచారం. జర్నలిస్ట్ సంఘాలు కూడా ఇప్పటికే ఈమెను దూరం పెట్టినట్లు వినికిడి. అయితే ఆమె చేసిన బెదిరింపులపై పూర్తి స్థాయి విచారణ జరిపి, అక్రమ వసూళ్లను అరికట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. జర్నలిజం విలువలను కాపాడేందుకు సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే స్పందించి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది మరి.

# ఉద్యమకారుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామిక అనైతిక చర్య

### కప్పాటి పాండురంగా రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 30:) రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని తెలంగాణ ఉద్యమ నాయకులను,ఉద్యమకారులను ముందస్తుగా హౌస్ అరెస్టు చేయడం, గృహ నిర్బంధం చేయడం ప్రభుత్వ అప్రజాస్వామిక,అనైతిక చర్య అని ఉద్యమ నాయకుడు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలిపే హక్కును ప్రభుత్వం కాలరాస్తోందని ఆయన మండిపడ్డారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వంపై పలు ప్రశ్నలు సంధించారు:"తెల్లవారుజామునే ఉద్యమకారుల ఇళ్లకు వెళ్లి, వారిని భయాందోళనకు గురిచేస్తూ ముందస్తు అరెస్టులు చేయడం, గృహ నిర్బంధం చేయడం దేనికి సంకేతం? మీరు చెబుతున్న 'ప్రజా పాలన' అంటే ఇదేనా?" అని పాండురంగా రెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమ కారుల అసెంబ్లీ ముట్టడి పిలుపుతో సోమవారం ప్రొద్దున కందుకూరు పిస్ పోలీసులు కప్పాటి పాండురంగా రెడ్డి ని హౌస్ అరెస్టు చేసారు ఈ సందర్భంగా తను మాట్లాడుతూ.. ప్రజల గొంతుకను నొక్కడం ద్వారా పాలన సాగించాలనుకోవడం భ్రమ అని ఆయన హితవు పలికారు.హామీల విస్మరణపై ఆగ్రహం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, ఎన్నికలకు ముందు ఉద్యమకారులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేదని ఆయన ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న వారిని అరెస్టులు చేయడం ప్రభుత్వ అసమర్థతను సూచిస్తుందని విమర్శించారు.అమరవీరుల ఆత్మ బలిదానాల వల్ల, వేలాది మంది ఉద్యమకారుల పోరాటాల వల్ల సిద్ధించిన తెలంగాణ రాష్ట్రంలోనే నేడు ముఖ్యమంత్రి, మంత్రులు పదవులను అనుభవిస్తున్నారని, ఒక్క సారి ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన గుర్తు చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏరాటు అయిన తర్వాత నాడు,నేడు ఉద్యమకారుల భుజాల మీద ఎక్కి పదవులు పొందిన వారు, అదే ఉద్యమకారులను అరెస్టులు చేయించడం ఎంతవరకు సమంజసమో ప్రభుత్వ పెద్దలు ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం ఇప్పటికైనా మొండివైఖరి వీడి, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పాండురంగా రెడ్డి కోరారు. ఉద్యమకారుల మనోభావాలను దెబ్బతీస్తే భవిష్యత్తులో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని ఆయన హెచ్చరించారు. కప్పాటి పాండురంగా రెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

# కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలు నేరవేర్చాలి

**– మహిళలకు రూ 2500 లు హామీని వెంటనే అమలు చేయాలి**

**– వివాహ సమయంలో తులం బంగారం ఇవ్వాలి**

**– విద్యార్థినీలకు స్కూటీలు పంపిణీ చేయాలి**

**– హామీల అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి**

**– ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత**

**– వైరా రూరల్ అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ**




వైరా, నేటి శుభోదయ ::: మహిళలకు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, మహిళలకు ఇచ్చిన హామీలను నేరవేర్చాలని, హామీల అమలు కోసం బడ్జెట్ లో నిధులు కేటాయించాలి ఐద్వా వైరా డివిజన్ కార్యదర్శి గుడిమెట్ల రజిత, మండల అధ్యక్షురాలు బాణాల వెంకట్రావమ్మ అన్నారు. వైరా మండలం అష్ణగుర్తి గ్రామంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) గ్రామ కమిటీని 19 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఐద్వా అష్ణగుర్తి గ్రామం అధ్యక్షురాలుగా మోదుగు లక్ష్మి, కార్యదర్శిగా కంచర్ల రమాదేవి, ఉపాధ్యక్షురాలుగా కంచర్ల అనూష, సహాయ కార్యదర్శిగా నారపోగు జమలమ్మ, కంచర్ల స్రవంతి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఇచ్చిన హామీలను అమలుకు బడ్జెట్ లో నిధులు కేటాయించాలి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గుడిమెట్ల రజిత, బాణాల వెంకట్రావమ్మ మాట్లాడుతూ ఆరు గ్యారంటీల పేరుతో మహిళలకు అనేక హామీలిచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండున్నరేండ్లుగా వాటిని అమలు చేయకుండా మహిళలను మోసం చేసిందని, బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా ఇంకా మహిళలను మభ్యపెట్టాలని చూస్తున్నదని విమర్శించారు. వంద రోజుల్లోనే హామీలు అమలు చేస్తామని మహిళలను నమ్మించి ఓట్లు వేయించుకొని, అధికారంలోకి వచ్చి 25 నెలలు గడిచినా ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి మహిళకు నెలకు రూ.2500, పెళ్లి సమయంలో తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీ ఇస్తామని ఇప్పటివరకు ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. హామీలిచ్చి బడ్జెట్‌లో నిధులు కేటాయించకుండా కాంగ్రెస్ మహిళలను మోసగించిందని విమర్శించారు. మహిళలకు ఇచ్చిన హామీలు అమలయ్యే వరకూ ఐద్వా పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అష్ణగుర్తి సర్పంచ్ కంచర్ల అనిత, 9వ వార్డు మెంబర్ కంచర్ల వెంకటమ్మ, ఐద్వా గ్రామ కమిటీ సభ్యులు కంచర్ల మరియమ్మ, కంచర్ల బుల్లెమ్మ, కంచర్ల లక్ష్మి, కంచర్ల సునీత, కంచర్ల జయమ్మ, పెద్దప్రోలు చిన్న వెంకమ్మ, ఆదిమళ్ళ రమణ, మోదుగు దుర్గ, మోదుగు లలిత, గంధం బాగ్యమ్మ, గంధం శ్రావణి, ఆదిమళ్ళ వసంత, కారుమంచి ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.




# సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తత

**పోలీసులు, నేతల మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట**

**సిపిఐ నేతలు నారాయణ, సాబీర్ పాషా, యూనియన్ నాయకులు వాసిరెడ్డి, రాజ్ కుమార్ అరెస్టు**

**నేతల నిర్బంధం, వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు తరలింపు**

**సింగరేణి సిరిని దోచుకుంటున్న కేంద్ర, రాష్ట్ర పాలకులు**

**రూ.50వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాలి**

**కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యం**

**ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం సరైంది కాదు**

**కాంట్రాక్టు కార్మికులకుహైపవర్ కమిటీ వేతనాలు అమలు చేయండి**

**డిపెండెంట్ల ఉద్యోగాల విషయంలో కాలయాపన చేస్తే ప్రతిఘటన తప్పదు**

**డిమాండ్లు నెరవేర్చకపోతే సమ్మె సైరన్ మోగిస్తాం**

**సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ**



కొత్తగూడెం, నేటి శుభోదయ ::: (మాధవరావు యోగినాటి , "నేటి శుభోదయ" తెలంగాణ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కో ఆర్డినేటర్) ::: సింగరేణి పరిరక్షణ, కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ వర్కర్స్ యూనియన్ చేపట్టిన సింగరేణి హెడ్డాఫీస్ ముట్టడి ఉద్రిక్తంగా మారింది. కోల్ బెల్ట్ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన వేలాది మంది కార్మికులు, యూనియన్ కార్యకర్తలు పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు, హెడ్డాఫీసు చేరుకొని ప్రధాన ద్వారం ఎదుట బైటాయించి ధర్నా చేశారు. పార్టీ దండాలతో విన్నూత రీతీలో నిరసన వ్యక్తం చేశారు. మూడు గంటలపాటు ధర్నా చేపట్టడంతో పోలీసులు అడ్డుకోవడంతో నేతలకు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వివాదం, తోపులాట చోటుచేసుకోవడంతో హెడ్డాఫీసు ఏరియా ఉద్రిక్తంగా మారింది. సిపిఐ జాతీయ నాయకులు డాక్టర్ కె నారాయణ, జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషాతోపాటు యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కొరిమి రాజ్ కుమార్ తదితరులను పోలీసులు నిర్బంధించి 1 టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టులకు ముందు కార్మికులనుద్దేశించి సిపిఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ మాట్లాడారు. సింగరేణి సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన రూ. 50 వేల కోట్ల బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించాలనీ, ఆ నిధులను ఎప్పుడు విడుదల చేస్తారో స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. కొత్త గనుల ప్రారంభంపై యాజమాన్యం చూపుతున్న నిర్లక్ష్యం సంస్థ మనుగడకే ముప్పు అని, ఏసీబీ విచారణ సాకుతో మెడికల్ బోర్డును నిలిపివేయడం కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడటమేనని మండిపడ్డారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సింగరేణి సిరిని దోచుకుంటున్నాయని ధ్వజమెత్తారు. కార్మికుల కష్టంతో మనగడ సాగిస్తున్న సింగరేణి సంస్థ కార్మికులను నట్టేట ముంచేందుకు ప్రయత్నిస్తుందని, ఇందులో మితిమీరిన రాజకీయ జోక్యమే కారణం అన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణి కార్మికులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోకుంటే రాబోయే రోజుల్లో మరిన్ని గట్టి పోరాటాలు నిర్వహిస్తామని, అవసరమైతే సింగరేణి కార్యాలయాలను స్వాధీనం చేసుకొని తమ సత్తా చాటుతామని చెప్పారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా మాట్లాడుతూ కాంట్రాక్టు కార్మికులకు హైపవర్ కమిటీ వేతనాలు, సొంత ఇంటి పథకం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. క్లర్క్ పోస్టులకు కోర్టు కేసులతో సంబంధం లేకుండా పరీక్షలు జరపాలని, 350 మంది డిపెండెంట్లకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరారు. సహజ మరణం పొందిన కార్మికుల




కుటుంబాలకు రూ. 25 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలన్నారు. సింగరేణి ఏరియాలో కాంగ్రెస్కు ఓట్లు పడ్డాయి అంటే అది కేవలం సింగరేణి కార్మికుల వల్లే అనీ, కోరి తెచ్చుకున్న ప్రభుత్వం కార్మికుల నెత్తిన చెయ్యి పెడుతుందని మండిపడ్డారు. సాక్షాత్తు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మెడికల్ బోర్డు వల్ల సింగరేణికి భారీ ఆర్థిక నష్టం వాటిల్లుతుందని ప్రకటించటం దుర్మార్గమని, కార్మిక సంక్షేమం కోసం ఆలోచన చేయాల్సిన పాలకులు లేనిపోని మాటలతో కార్మికులను మనస్థాపానికి గురి చేయటం మంచిది కాదని హితవు పలికారు. కొత్త గనులు ఏర్పాటు చేసే క్రమంలో ప్రైవేటు పెత్తనానికి స్వస్తి చెప్పి సింగరేణి కార్మికులతోనే బొగ్గు ఉత్పత్తిని చేయాలని, పాత పద్ధతిలోనే మెడికల్ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు వాసిరెడ్డి సీతారామయ్య, కోరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ అసెంబ్లీలో ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కార్మికుల గొంతుకగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ డిమాండ్లు నెరవేర్చకుంటే సింగరేణి వ్యాప్తంగా సమ్మె సైరన్ మోగిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు మిర్యాల రంగయ్య, కె సారయ్య, వీరభద్రం, వైవి రావు, ముస్కె సమ్మయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, ఎస్ వి రమణమూర్తి, వి మల్లికార్జున్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి నరాటి ప్రసాద్, కంచర్ల జమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) జాతీయ కార్యవర్గ సభ్యులుగా

## వైరాకు చెందిన సీనియర్ జర్నలిస్టు తేలప్రోలు శ్రీనివాసరావు



వైరా, నేటి శుభోదయ :::వైరాకు చెందిన సీనియర్ జర్నలిస్టు తేలప్రోలు శ్రీనివాసరావు ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజెయు) జాతీయ కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. విజయవాడలో 27వ తేదీ శుక్రవారం నుండి 29 ఆదివారం వరకు మూడు రోజుల పాటు ఐజెయు జాతీయ ప్లీనరీ సమావేశాలు జరిగాయి. తెలంగాణా, ఆంధ్రప్రదేశ్ తో పాటు దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి జర్నలిస్టు ప్రతినిధులు ప్లీనరీకి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ప్లీనరీకి ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ప్లీనరీ ముగింపు సందర్భంగా నూతన కార్యవర్గం ఎన్నిక జరిగింది. ఐజెయు అధ్యక్షులుగా బల్వీందర్ సింగ్, ప్రధాన కార్యదర్శిగా డి. సోమసుందర్ ఎన్నిక కాగా జాతీయ ఉపాధ్యక్షులుగా అమర్ మోహన్ ప్రసాద్(బీహార్) వై నరేందర్ రెడ్డి( తెలంగాణా) జాతీయ కార్యదర్శులుగా నరేంద్ర భరద్వాజ్(ఉత్తర ప్రదేశ్ ), సుభాష్ ( తమిళనాడు) పి. భాస్కర్ రెడ్డి( కర్నాటక) కోశాధికారిగా బల్బీర్ సింగ్ జందు( పంజాబ్) ఎన్నికయ్యారు. జాతీయ కార్యవర్గ సభ్యులుగా వైరాకు చెందిన సీనియర్ జర్నలిస్టు , ఒక ప్రముఖ ఛానల్ కు ఢిల్లీ బ్యూరో ఛీఫ్ గా పనిచేస్తున్న టి.శ్రీనివాసరావుతో పాటు మరో 14 మంది వివిధ రాష్ట్రాలకు చెందిన జర్నలిస్టులు ఎన్నికయ్యారు. తేలప్రోలు శ్రీనివాసరావు గతంలో పలు పత్రికలు, ఛానల్స్ లో పనిచేయడంతో పాటు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 2014 2019 మధ్య ఓయస్ డి గానూ, మల్లు భట్టి విక్రమార్క సీఎల్ పీ లీడర్ గా వున్న సమయంలో ఆయన పీఎస్ గా కొద్దికాలం పాటు పనిచేశారు. ఢిల్లీలోని ప్రెస్ క్లబ్ ఆఫ్ ఇండియా ఎన్నికల్లో గెలిచి రెండు సార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఢిల్లీ తెలుగు జర్నలిస్టుల అసోసియేషన్ అధ్యక్షులుగా కూడా తేలప్రోలు శ్రీనివాసరావు బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# స్మార్ట్ కిడ్జ్ లో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్ విజేతలకు బహుమతుల ప్రధానం




ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఇంటర్నేషనల్ ఒలంపియాడ్స్ లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు సోమవారం మెడల్స్ ప్రధానం చేశారు. ఇంటర్నేషనల్ సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ వారు గణితం, సైన్స్,ఇంగ్లీష్ ఒలంపియాడ్ పరీక్షలను గతంలో నిర్వహించారు. ఈ ఒలంపియాడ్స్ లో 60 మంది చిన్నారులు తమ ప్రతిభ పాటవాలతో విజేతలుగా నిలవడంతో సోమవారం పాఠశాలలో జరిగిన బహుమతి ప్రధానోత్సవం కార్యక్రమంలో చిన్నారులకు పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మెడల్స్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యార్థులను అన్ని రంగాలలో వ్యక్తిగత శ్రద్ధతో నిరంతరం ప్రోత్సహిస్తున్నామని తెలియజేశారు. అంతర్జాతీయ,జాతీయ, రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి పోటీలలో తమ పాఠశాల చిన్నారులు విజేతలుగా నిలిచి పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపచేస్తున్నారని తెలిపారు. గణితం, సైన్స్, ఇంగ్లీష్ విభాగాలలో అత్యున్నత ప్రతిభావంతులుగా విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వ్యవసాయ యంత్రాలు సబ్సిడీ పైపంపిణీ




వైరా, నేటి శుభోదయ ::: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సిడీ పై అందిస్తున్న వ్యవసాయ యంత్రాలు ను వైరా ఎంఎల్ఏ మాలోత్ రాందాస్ నాయక్ సహకారం తో స్నానాల లక్ష్మీపురం కు చెందిన లబ్దిదారులు అమ్మిక వెంకటేశ్వరరావు కోడూరి భేబి రాణి లకు రోటా పట్లర్ ల ను వైరా వ్యవసాయ కార్యాలయం నందు అందించడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఏ ఓ మంజుఖాన్ సర్పంచ్ నూతి వెంకటేశ్వరరావు వైరా ప్రాజెక్టు కమిటీ మాజీ చైర్మన్ దొడ్డ పుల్లయ్య మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ కోడూరి సత్యనారాయణ వాసంశెట్టి ప్రసాద్ మద్రి రామారావు ఏ ఈ ఓ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# పెనుబల్లి మండలంలో ఒంటిపూట బడుల పెంచిన సమయాన్ని తగ్గించాలి

– రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులను తుంగలో తొక్కారు

– ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి టి. ప్రవీణ్




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ పెనుబల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలో ఒంటిపూట బడుల సమయాన్ని పెంచడం సరికాదని వేసవి తీవ్రత దృష్ట్యా రాష్ట్ర విద్యాశాఖ ఒంటిపోటు బడులను పెడితే రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వులకు భిన్నంగా మధ్యాహ్నం 1:30 వరకు పాఠశాలలు పనిచేయాలని అధికారులు ఆదేశిస్తున్నారు ఇది సరైనది కాదని అన్నారు. అలాగే చిన్న చిన్న విషయాలకు సైతం ఉపాధ్యాయులకు షోకాజ్ నోటీసులు ఇవ్వడం సస్పెండ్ చేయడం వంటివి డీఈఓ వైపు నుంచి ఉన్నాయని ఒకటి రెండుసార్లు మందలించి తరువాత చర్యలు తీసుకుంటే బాగుంటుందని డీఈఓ ఉపాధ్యాయులతో చనవుగా ఉంటూ విద్యార్థులు అత్యధిక ఫలితాలు తీసుకు రావడానికి చొరవ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వంకాయల రాజు , ఖమ్మం డివిజన్ అధ్యక్షులు త్రినాథ్, జిల్లా నాయకులు లోకేష్, లోహిత్ కుమార్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్యాన్ని మరింత బలోపేతానికి చర్యలు

: మేయర్ పునుకొల్లు నీరజ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో పారిశుద్ధ్యాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఖమ్మం కార్పొరేషన్ కీలక అడుగు వేసింది. సుమారు 60 లక్షల వ్యయంతో మూడు ఆధునిక స్వీపింగ్ మిషన్లను కొనుగోలు చేసి నగరంలోని మూడు ప్రాంతాలకు వాటిని కేటాయించారు. ఈ మిషన్లను నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నగరంలో శుభ్రతను మరింత మెరుగుపరచడానికి ఆధునిక యంత్రాల వినియోగం అవసరమని, ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణం కల్పించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. రోడ్ల శుభ్రతను వేగవంతంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ స్వీపింగ్ మిషన్లు ఎంతో ఉపయోగపడనున్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ కృష్ణాలాల్, డి ఇ ధరణి కుమార్, ఏ ఇ లు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 30,( నేటి శుభోదయ ),జిల్లాలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. సోమవారం రేగళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి అక్కడి వైద్య సేవలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యం, సౌకర్యాలపై రోగులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య కేంద్రంలోని లాబరేటరీలో నిర్వహిస్తున్న పరీక్షా విధానాన్ని పరిశీలించి, పరీక్షలు నాణ్యతగా నిర్వహించాలని సూచించారు. అలాగే మందుల గిడ్డంగిని తనిఖీ చేసి, అవసరమైన అన్ని రకాల ఔషధాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో రోజువారీ ఓపీకి ఎంతమంది రోగులు వస్తున్నారో తెలుసుకున్నారు. రక్త పరీక్ష కేంద్రంలో నిర్వహిస్తున్న పరీక్షల వివరాలు, అందుబాటులో ఉన్న టీకాల వివరాలను కూడా అడిగి తెలుసుకున్నారు. అత్యవసర సేవల స్థితిగతులు, అవసరమైన ఔషధాల లభ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నిరంతర వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ కుక్క కాటుకు గురైన ఒక బాలుడిని పరామర్శించి, అతనికి అందిస్తున్న చికిత్సపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అత్యవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం అందించడం లో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకోకూడదని స్పష్టం చేశారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది షిఫ్ట్‌ల వారీగా క్రమశిక్షణతో విధులు నిర్వర్తిస్తూ, ప్రజలకు సమర్థవంతమైన మరియు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వైద్య సేవల మెరుగుదలకు ఇలాంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ తనిఖీ లో మెడికల్ ఆఫీసర్ స్వప్న టిపిఎమ్ఓ ఫార్మసిస్ట్ స్టాఫ్ నర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న కళ్యాణోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మార్చి 30 నేటి శుభోదయ ప్రతినిధి:ఖేడ్ నియోజవర్గం కల్హేర్ మండలం ఖానాపూర్(ఖ) గ్రామంలో సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న మల్లన్న స్వామి మేడాలమ్మ మరియు కేతమ్మ వారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించిన నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు యువ నాయకులు రోషన్ రెడ్డి , మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాణిక్ ప్రభు, బిఆర్ఎస్ నాయకులు మోహన్ సాగర్, సాయిలు, విట్టల్, దత్తు రెడ్డి, భూమయ్య తదితరులు ఉన్నారు.

# సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై అవగాహన




ఖమ్మం, నేటి శుభోదయ ::: నిత్య జీవితంలో మనం ఉపయోగించే ప్లాస్టిక్ వినియోగాన్ని అరికట్టాలని తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కొత్తగూడెం జిల్లాపర్యావరణ ఇంజినీర్ బి.రవీందర్ అన్నారు . సోమవారం ఎస్.ఆర్.బి.జి.ఎన్.ఆర్ కళాశాలలో ఐ.క్యూ.ఏ.సి- ఎకో క్లబ్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో. ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక లోభాగంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్య వక్తగా పాల్గొని విద్యార్థులకు సందేశాన్ని అందించారు. "సే నో టు సింగిల్ యూజ్ ప్లాస్టిక్" అనే అంశంపై పర్యావరణానికి కలిగే హానికారక ప్రభావాలను విద్యార్థులకు వివరించారు, ప్లాస్టిక్ వినియోగం వల్ల భూమి, నీరు, జీవ వ్యవస్థలకు నష్టం జరుగుతుందని తెలిపారు.తృతీయ ప్రపంచ దేశాలు ఈ సమస్యను ఎదుర్కొంటున్నాయని వెల్లడించారు.నిత్య జీవితంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడానికి పాటించాల్సిన నియమాలు, ప్రత్యామ్నాయ మార్గాలను విపులీకరించారు.విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ లో సామాజిక బాధ్యత తో వ్యవహరించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో భాగంగా సింగిల్ యూస్ ప్లాస్టిక్ పైన సి హెచ్ అజయ్ కుమార్, ఎ.ఇ.ఇ పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా వివరించారు. ఈ అవగాహన కార్యక్రమంలో వివిధ విభాగాల విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధంపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కళాశాల ఐ క్యూ ఎ సి కో-ఆర్డినేటర్ డాక్టర్ యం. సునంద, ఎకో క్లబ్ కో-ఆర్డినేటర్ ఇంద్రాణి, వివిధ విభాగాల అధ్యాపకులు, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పర్యావరణ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా. డీజీ విసిట్




సదాశివపేట మార్చి 30 నేటి శుభోదయ ప్రతినిధి :సదాశివపేటఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా డీజీ విసిట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ 3150 గవర్నర్ రాంప్రసాద్ ముఖ్య అతిథిగా, మొయినాబాద్ లేక్ డిస్టిక్ అధ్యక్షులు ఓదెల రాజ శేఖర్, ఏది రవీంద్ర ముంపల మహీంద్రా అండ్ మహీంద్రా జహీరాబాద్ ప్లాంట్ ఇన్చార్జి అనిల్ మహేందర్ పాల్గొన్నారు.ముందుగా ఈ సంవత్సర కాలంలో రోటరీ క్లబ్ సదాశివపేట వారి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాలు అయినా క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్, వ్యక్తిగత వికాస నిపుణులచే కాలేజీ విద్యార్థులకు జరిగిన మోటివేషనల్ క్యాంప్, ఈ ఎన్ టి వైద్యులేచి జరిగిన స్క్రీనింగ్ క్యాంప్ మరియు ఇతర సేవా కార్యక్రమాల రివ్యూ సమావేశం జరిగింది. అనంతరం జరిగిన జాబ్ మేళాలో 78 మంది అభ్యర్థులు హాజరు కాగా.. 27 మంది అభ్యర్థులు ఉద్యోగాలకి ఎంపిక కాబడ్డారు. ఈ ఎంపిక కాబడ్డ అభ్యర్థులకు రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ రాంప్రసాద్ మరియు సదాశివపేట క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు, మొయినాబాద్ రోటరీ క్లబ్ అధ్యక్షులు రాజశేఖర్, మహీంద్రా ప్లాంట్ ఇన్చార్జి అనిల్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సదాశివపేట చేస్తున్న కార్యక్రమాలను గూర్చి సంతృప్తి వ్యక్తపరిచారు ఇంకా ఈ క్లబ్ రాబోవు కాలంలో సదాశివపేట పరిసర ప్రాంతాలకు అవసరమైన ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని సదాశివపేట క్లబ్ అధ్యక్షులు ఓదెల ప్రభు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అశోక్ కుమార్, కార్యదర్శి ఎలక్టెడ్ మఠం రాచన్న స్వామి, కోశాధికారి వేణు ముద్ర, ఉపాధ్యక్షులు చీల మల్లన్నదిడ్డికే వినోద్ డాక్టర్ చంద్రశేఖర్ సుధీర్ డైరెక్టర్లు గడిల అన్నపూర్ణ పురం రజనీ పురం కృపాకర్ మా శెట్టి ప్రవీణ్ బచ్చు సత్యనారాయణ చిలుకూరు నరేందర్ బలరాం రాజు ముద్ర రాజకుమారి తంగడపల్లి లక్ష్మణ్ ఎస్బి శరత్ మరియు మహీంద్రా కంపెనీ సంబంధించిన నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలో ప్రైవేట్ పాఠశాల వ్యాపార దందా

మా పాఠశాలలో చదువుకుంటే మా దగ్గర పుస్తకాలు కొనాల్సిందే..

అంటున్న ప్రైవేటు విద్యాసంస్థలు..

భద్రాచలం బుక్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భద్రాచలం ఎమ్మార్వో కి వినతి




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 30,( నేటి శుభోదయ ), ప్రైవేటు విద్యాసంస్థల్లో పుస్తకాల కొనుగోళ్ల భారం మోయలేమంటున్న తల్లిదండ్రులు.. ఏజెన్సీ జిల్లాగా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రైవేట్ పాఠశాలల తీరుపై విమర్శలు ఉన్నాయి.. తమ పిల్లలు ఉన్నత చదువులు చదవాలన్న ఆశతో కుటుంబ పోషణ కష్టమైన పిల్లలకు మంచి చదువు చెప్పించాలన్న తల్లిదండ్రుల ఆశలను ఆసరాగా చేసుకుని ప్రైవేట్ పాఠశాలల దందా నడుస్తుంది.. పాఠశాలలో విద్య చెప్తున్నారు .విద్యకు సంబంధించిన పాఠ్యపుస్తకాలను నోట్ బుక్స్ ను చివరికి స్టేషనరీ ని కూడా వాళ్లే విక్రయిస్తున్నారు. అధిక ధరలను వసూలు చేస్తూ ఆ భారాన్ని తల్లిదండ్రుల మీద వేస్తున్నారు. అంతేకాదు తమ వద్ద పుస్తకాలు కొనాలంటూ హుకుం జారీ చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాశాఖ అధికారులు కానీ రెవెన్యూ అధికారులు కానీ ఇతర అధికారు తనిఖీ చేసిన దాఖలాలు చూడలేదు . వాటి మీద రవాణా ఖర్చులు అంటూ. నిలువు దోపిడీ చేస్తున్నారు. పేరెంట్స్ ప్రశ్నిస్తే వాళ్ళ పిల్లలపై పరోక్షంగా ప్రభావం ఉంటుందన్న భయాందోళనలో ప్రశ్నించలేని పరిస్థితులు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా ఎన్నో సంవత్సరాల నుండి బుక్స్ స్టేషనరీ షాపులను ఏర్పాటు చేసుకొని కుటుంబాలు పోషించుకుంటున్న వ్యాపారుల పరిస్థితి దయనీయంగా మారింది.ఈ నేపథ్యంలో ప్రైవేటు పాఠశాలలలో నిబంధనకు విరుద్ధంగా విక్రయిస్తున్న పుస్తకాల వ్యాపారంపై కఠినమైన చర్యలు తీసుకోవాలని. బుక్ స్టాల్స్ వ్యాపారస్తుల పరిస్థితిని అర్థం చేసుకోవాలని భద్రాచలం బుక్ షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో షాప్ యజమానులు సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో వారి సమస్య పట్ల సమస్య పరిష్కారాని కై భద్రాచలం తహసిల్దార్ కు దరఖాస్తు చేసుకున్నారు. పుస్తకాల అమ్మడం వల్ల అటు తల్లిదండ్రులు అధిక ధరలతో మరియు ఇటు పుస్తకాల వ్యాపారస్తులు వ్యాపారు లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. కనీసం గుమస్తాలకు జీతభత్యాలు ఇచ్చే స్తోమత కూడా లేకుండా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. గవర్నమెంట్ జిఎస్టి లైసెన్స్ లు మరియు అన్ని టాక్సు కడుతూ వ్యాపారం చేసుకుంటుంటే.. ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నామని తమ పరిస్థితులను అర్థం చేసుకొని తమ తమ కుటుంబాలను కాపాడాలని ఈ సందర్భంగా తహసిల్దారుని కోరారు.

# నకిలీ సోషల్ మీడియా ప్రొఫైల్ పట్ల అప్రమత్తంగా ఉండండి

ఖమ్మం, నేటి శుభోదయ :::మున్సిపల్ కమిషనర్ పేరిట సృష్టించబడిన ఒక నకిలీ (ఫేక్) ప్రొఫైల్ ప్రస్తుతం ప్రజలను మోసం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఈ విషయంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని కోరుతున్నాం. ముఖ్య గమనికలు,గుర్తింపు,సదరు నకిలీ ప్రొఫైల్ "మున్సిపల్ కమిషనర్ అభిషేక్ కార్పోరేషన్ ఆఫీస్" అనే పేరుతో ట్రూ కాలర్, ఇతర సామాజిక మాధ్యమాల్లో కనిపిస్తోంది.మోసం,ఈ నకిలీ అకౌంట్ ద్వారా అపరిచిత వ్యక్తులు మీకు మెసేజ్ చేయవచ్చు లేదా ఫోన్ చేసి అత్యవసరమని చెప్పి డబ్బులు పంపమని అడగవచ్చు. వాస్తవం, ప్రభుత్వ అధికారులు ఎప్పుడూ కూడా వ్యక్తిగత కారణాల కోసం లేదా అధికారిక పనుల కోసం సామాజిక మాధ్యమాల ద్వారా గానీ, ఫోన్ ద్వారా గానీ డబ్బులు అడగరు. ప్రజలకు సూచనలు, డబ్బులు పంపవద్దు, ఎవరైనా అధికారి పేరుతో ఫోన్ చేసి డబ్బులు అడిగితే వెంటనే స్పందించవద్దు. ఎటువంటి ఆన్‌లైన్ పేమెంట్స్ చేయవద్దు అని తెలిపారు.

# బోనకల్‌లో రాజకీయ రంగు పులుముతున్న తప్పుడు ప్రచారం

– స్థానికుల ఆగ్రహం



ప్రశాంతంగా ఉన్న గ్రామంలో కులాలను రెచ్చగొడుతూ రౌడీలు, గుండాలు అంటూ బోనకల్ గ్రామంలో అలజడి సృష్టించాలని చూస్తున్న రాష్ట్ర కాంగ్రెస్ నేతను అని చెప్పుకుంటున్న భూక్యా పించేశ్వరరావు

ఒకపక్క ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క గారు మధిర నియోజకవర్గం మరియు పల్లెల అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తూ అభివృద్ధికి సహకరిస్తుంటే

ఇక్కడ బోనకల్ గ్రామంలో మాత్రం భూక్యా పిచ్చే శ్వరరావు నేను రాష్ట్ర కాంగ్రెస్ నేతను అని చెప్పుకుంటూ... అభివృద్ధికి ఆటంకం కలిగిస్తున్న వైనం

బోనకల్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓడిపోయిన భూక్యా మాంగమ్మ భర్త పిచ్చేశ్వరరావు కావాలని గ్రామంలో గొడవలు సృష్టించటానికి అధికార కాంగ్రెస్ పార్టీ అడ్డం పెట్టుకొని స్థానిక కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు అంతటి స్వామిని తన వెంట తిప్పుకుంటూ.. ప్రజలను రెచ్చగొడుతున్న వైనం

గతంలో కూడా బోనకల్ గ్రామంలో ఓ మహిళను అడ్డుపెట్టుకొని కొంతమందిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసి బ్లాక్మెయిలింగ్ దందా నడిపిన భూక్య పిచ్చేశ్వరరావు

భూక్య పిచ్చేశ్వరరావు నేను రాష్ట్ర కాంగ్రెస్ నేతను అంటూ గ్రామ ప్రజలను రౌడీలు గుండాలుగా చిత్రీకరిస్తూ ఎన్నడూ లేని నీచ రాజకీయాలను ప్రారంభిస్తున్నాడు. ఇది ఇలాగే కొనసాగితే స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం జరుగుతుంది

గతంలోనూ బోనకల్ మెయిన్ సెంటర్లో అభివృద్ధి పనులను అడ్డుకున్నది కూడా ఈ అధికార పార్టీ నాయకులే

అక్కడ స్థానిక ప్రజలు ఎదురు తిరగడంతో ఇప్పుడు ఇలా గొడవలను ప్రేరేపిస్తు.. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు తోటపల్లి స్వామి నీ తన వెంట తిప్పుకుంటూ.. రాష్ట్ర కాంగ్రెస్ నేతను అని చెప్పుకుంటున్న భూక్యా పిచ్చేశ్వరరావు

బోనకల్ గ్రామపంచాయతీలో అన్ని రాజకీయ పార్టీలు 99 రోజుల గ్రామ ప్రణాళిక అభివృద్ధికి సహకరిస్తుంటే... అధికార పార్టీ నాయకుడు భూక్యా పీచేశ్వరావు ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల గ్రామ ప్రణాళిక అభివృద్ధికి సహకరించకుండా అడ్డుపడుతున్న వైనం

ఏ పదవి లేకపోయినా నేను రాష్ట్ర కాంగ్రెస్ నేతను అంటూ అలజడలు సృష్టిస్తూ కులాల పేర్లతో మరియు రౌడీ, గుండాలు అంటూ భూక్య పిచ్చేశ్వరరావు అల్లర్లను ప్రేరేపిస్తూ ఉండడంతో స్థానికంగా కాంగ్రెస్ పార్టీకి తీరని నష్టం కలుగుతుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు అంతర్గతంగా ఆవేదన చెందుతున్నట్లు సమాచారం

వివరాల్లోకి వెళితే....

బోనకల్: 12వ వార్డులో శ్రీరామ నవమి సందర్భంగా గ్రామపంచాయతీ పాలకవర్గం 99 రోజుల గ్రామ అభివృద్ధి ప్రణాళిక పనులలో భాగంగా గుడి ప్రాంతంలో ఉన్న సుభాష్ చంద్రబోస్ విగ్రహం దుమ్ము దూళితో ఉండడంతో ఆ విగ్రహానికి 12వ వార్డు సభ్యులు మరియు పంచాయతీ పాలకవర్గం దగ్గరుండి పరిసర ప్రాంతాలను శుభ్రపరచడమే కాకుండా సుభాష్ చంద్రబోస్ విగ్రహానిన్నీ శుభ్రపరిచారు. దీంతో అక్కడున్న కొంతమంది కాంగ్రెస్ నాయకులు మీరెవరు సుభాష్ చంద్రబోస్ విగ్రహాన్ని శుభ్రపరచడానికి అంటూ ఎద్దేవా చేసుకుంటూ.. బూతులు తిడుతూ.. గ్రామపంచాయతీ పాలకవర్గం అధికారికంగా నిర్వహిస్తున్న 99 రోజుల గ్రామప్రణాళిక పనులను అడ్డుకున్నారు. చిన్నపాటి శుభ్రత వివాదాన్ని కొందరు రాజకీయ ప్రయోజనాల కోసం అతిశయోక్తులతో ప్రచారం చేస్తున్నారని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. బోసు బొమ్మ శుభ్రం చేసే విషయంలో వచ్చిన మాటపట్టింపును రాష్ట్ర కాంగ్రెస్ నేతలు అని చెప్పుకుంటూ తిరిగే భూక్యా పిచ్చేశ్వరరావు కావాలనే పెద్ద వివాదంగా మార్చి, గుండాగిరి అంటూ ఆరోపణలు చేయడం దురుద్దేశపూరిత చర్యగా పేర్కొన్నారు.ఈ ఘటనలో ఎలాంటి దాడులు, బెదిరింపులు జరగలేదని, వ్యక్తిగత విభేదాలను రాజకీయ రంగు పులుముతూ కొందరు నాయకులు పరిస్థితిని ఉద్రిక్తం చేస్తున్నారని గ్రామస్తులు తెలిపారు. మహిళను అవమానించారన్న ఆరోపణలు పూర్తిగా అసత్యమని, వాస్తవాలను వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జరుగుతోందన్నారు. వార్డు మెంబర్ కుటుంబ సభ్యులు మాట్లాడుతూ, తాము ఎప్పుడూ గ్రామ అభివృద్ధి కోసం పనిచేస్తున్నామని, ఎవరిపైనా దౌర్జన్యానికి పాల్పడలేదని స్పష్టం చేశారు. తమపై చేస్తున్న ఆరోపణలు రాజకీయ కక్షసాధింపే తప్ప వాస్తవాలకు సంబంధం లేదన్నారు.అలాగే, "గుండాలు, బెదిరింపులు" వంటి పదజాలం ఉపయోగించడం ద్వారా గ్రామంలో భయాందోళనలు సృష్టించే ప్రయత్నం జరుగుతోందని, బోనకల్ ఎప్పటిలాగే ప్రశాంత గ్రామమేనని పేర్కొన్నారు. స్థానిక పెద్దలు, ప్రజలు శాంతి భద్రతలను కాపాడాలని, చిన్న చిన్న సమస్యలను పరస్పర చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. రాజకీయ నాయకులు బాధ్యతగా వ్యవహరించి, గ్రామంలో ఉద్రిక్తతలు రేకెత్తించే వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని కోరారు. "నిజాలు తెలుసుకోకుండా ఆరోపణలు చేయడం సరికాదు గ్రామ శాంతిని కాపాడటం అందరి బాధ్యత" అని గ్రామ పెద్దలు స్పష్టం చేశారు.

# మొక్కజొన్న పంట కొనండి : దొండపాటి



ఖమ్మం, నేటి శుభోదయ ::: రైతులు మొక్కజొన్న పంటను పండించి ఇంటికి తీసుకొచ్చిన మొక్కజొన్న ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధర ప్రకారం క్వింటాకు రూ 2400 లకు ధర చొప్పున తక్షణమే, మార్కెఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దొండపాటి రమేష్ సోమవారం ఖమ్మం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా దొండపాటి రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కజొన్నకు మద్దతు ధర ప్రకటించారు, తప్ప రైతులకు అందుబాటులో మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు మార్కెఫేడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చెయ్యక పోవడంతో మొక్కజొన్న పంట ఇంటికొచ్చిన రైతులు తీవ్రమైన ఆందోళన గురై దళారీల వ్యాపారులకు అతి తక్కువ ధరలకు మొక్కజొన్న ధాన్యం అమ్ముకుంటున్నారు అని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కొనుగోలు చేస్తానని చెప్పి ఎలాంటి చర్యలు చేపట్టకపోవడం వల్లన, మొక్కజొన్న పంటకు ఎకరానికి 60 వేల రూపాయలు పెట్టుబడి పెట్టిన పంట పండించిన, రైతులు తీవ్రమైన నష్టం జరిగే పరిస్థితి ఉందని వారు పేర్కొన్నారు. సకాలంలో మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేయకపోతే రైతుల ఆగ్రహానికి ప్రభుత్వం గురికావాల్సి వస్తుంది అని వారు తెలిపారు. కొణిజర్ల మండలంలో ఇప్పటికే మొక్కజొన్న ధాన్యం ఇంటికి తీసుకొచ్చిన రైతులు అకాల వర్షం వస్తే నష్టపోతామని తీవ్రమైన ఆందోళనకు గురవుతున్నారని వారు పేర్కొన్నారు. తక్షణమే మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి మొక్కజొన్న ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు ప్రారంభించాలని వారు తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి తరపున ఖమ్మం కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి కోరారు. వీరుతో పాటు రైతులు, తుపతి వెంకటేశ్వర్లు, నరసరావు, నాగయ్య, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇసుక సరఫరా కోసం మొబైల్ యాప్

**ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ప్రారంభించిన జిల్లా కలెక్టర్**




ఖమ్మం, నేటి శుభోదయ ::: పారదర్శకంగా ఇసుక సరఫరా కోసం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ రూపకల్పన చేశామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ను అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 నుంచి మన ఇసుక వాహనం మొబైల్ యాప్ అమలులోకి వస్తుందని అన్నారు. గతంలో ఫిజికల్ కూపన్ ద్వారా ఇసుక తరలింపు జరిగేదని, దీనివల్ల కొన్ని అవకతవకలు జరిగే ఆస్కారం ఉండేదని, అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు ప్రభుత్వం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ ప్రవేశ పెట్టిందని, దీని ద్వారా ప్రతి అంశం ఆన్ లైన్ ద్వారానే ఉంటుందని అన్నారు. ఇసుక ఎవరికి అవసరం ఉన్న యాప్ ద్వారా ఆన్ లైన్ లో దరఖాస్తు చేయాల్సి ఉంటుందని, సమర్పించిన దరఖాస్తు మేరకు ప్రత్యేకమైన క్యూ ఆర్ కోడ్ వస్తుందని, దాని ప్రకారం సంబంధిత లబ్ధిదారులకు డెలివరీ చేసే విధంగా యాప్ తయారు చేశామని అన్నారు. జిల్లాలో ఇక నుంచి ఇసుక సరఫరా ఫిజికల్ కూపన్లు జారీ చేయడానికి వీలు లేదని, దీనిపై తహసిల్దార్లకు ప్రత్యేకమైన సర్కులర్ జారీ చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సామాన్యులు కూడా వినియోగించే విధంగా మన ఇసుక వాహనం మొబైల్ యాప్ తయారు చేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, భూగర్భ,గనుల సహాయ సంచాలకులు ఆర్. సాయినాథ్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు సొంతింటి కల నెరవేర్చడంలో కాంగ్రెస్ కృషి

**కంఠం శిరీష కృష్ణారెడ్డి**



శామీర్ పేట , మార్చి 30: పేదలకు సొంతింటి కలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని అలియాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి పేర్కొన్నారు. అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తుర్కపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొని ఆమె మాట్లాడారు.రుద్రబోయిన లక్ష్మీకృష్ణ, రుద్రబోయిన లక్ష్మీనర్సయ్య



కుటుంబాల కొత్త ఇళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న గృహ పథకాలు పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయని అన్నారు.కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంకి రమేష్, కౌన్సిలర్ సామల జశ్వంత్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రధాన ఎజెండా

**- అభివృద్ధి సంక్షేమం దిశగా బడ్జెట్**

**- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్**



ఖమ్మం, నేటి శుభోదయ : అభివృద్ధి సంక్షేమమే దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు పోతుందని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ స్పష్టం చేశారు. అందుకు అనుగుణంగా తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ 2026-27ను రూ 3.24 లక్షల కోట్లతో ప్రవేశపెట్టి ఈ బడ్జెట్‌లో సంక్షేమం, వ్యవసాయం, నీటిపారుదలపై దృష్టి పెట్టారని అన్నారు. సోమవారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ ప్రజల రుణం రూ 6 లక్షల కోట్లకు చేరినా ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలుకు ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు. అంగన్వాడి పిల్లలకు పౌష్టికాహారం అందించే దిశగా తొలిముద్ద పథకం అమలు చేయడం జరిగింది అని అన్నారు. అందులో భాగంగా ఉదయాన్నే పిల్లలకు అల్పాహారం కింద ఉప్మా, కిచిడి అందించడం జరుగుతుందని అన్నారు. అలాగే గిగ్ వర్కర్ల రక్షణ బిల్లు ప్రవేశ పెట్టడం జరిగింది అని దీని ద్వారా గిగ్ వర్కర్ లకు పెన్షన్, ప్రమాద బీమా వంటి సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. తల్లిదండ్రుల పోషణ బిల్లును ప్రవేశ పెట్టి ఆమోదించడం జరిగిందని తెలిపారు. దీని ద్వారా తల్లిదండ్రులను చూడని ఉద్యోగుల జీతాల్లో నెలకు 10,000 కట్ చేసి తల్లిదండ్రులకు అందించడం జరుగుతుందని తెలిపారు. బీఆర్ఎస్ 10సంవత్సరాల్లో ప్రజలకు ఏమీ చేయలేదని విమర్శించారు. ఉచిత బియ్యం, 200 యూనిట్ల విద్యుత్,రాష్ట్రంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా 1.15 కోట్ల కుటుంబాలకు రూ 5 లక్షల ఇన్సూరెన్స్‌లు అమలు చేస్తున్నామని, పాఠశాల స్థాయి విద్యార్థుల నుండి ఇంటర్ కళాశాల విద్యార్థులకు అల్పాహారం,మధ్యాహ్న భోజనం,ఎన్నికల హామీలు ఆరు(6) గారంటీలకు భారీగా నిధులు సమకూర్చారని ఉద్యోగులందరికీ 1.2 కోట్ల ఇన్సూరెన్స్ మరియు క్యాష్ లెస్ హెల్త్ కార్డ్ పథకం ద్వారా, యువతకు ఉపాధిని అందించేందుకు స్కిల్ యూనివర్సిటీ,అడ్వాన్స్ సెంటర్ ల ఏర్పాటుకు నిధుల కేటాయింపు తద్వారా హామీలు నెరవేర్చుతున్నామని అన్నారు.ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు అపారమైన విజ్ఞానవంతులు అని తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ఆయన పాత్ర చిరస్థాయిగా నిలిచిపోతుందని అన్నారు. నేడు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం భట్టి విక్రమార్క అత్యుత్తమ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారనీ దాన్ని చూసి ఓర్వలేక, అంశాలవారీగా చర్చించే దమ్ము లేక ప్రతిపక్షాలు ఆయనను వ్యక్తిగతంగా టార్గెట్ చేయడం అత్యంత హేయమైన చర్య అని అన్నారు. సమర్థులైన నాయకులను గౌరవించడం నేర్చుకోకపోతే ప్రతిపక్షాలకు కాలమే సమాధానం చెబుతుంది అని హెచ్చరించారు.

## తూముకుంటలో వీధి కుక్కల బెడదపై చర్యలకు వినతి




శామీర్ పేట , మార్చి 30: కీసర సర్కిల్-1 పరిధిలోని తూముకుంటలో వీధి కుక్కల దాడులు పెరుగుతున్నాయని, సమస్యను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ రంగు ప్రవీణ్ గౌడ్ డిప్యూటీ కమిషనర్ వసంతకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీధి కుక్కల బెడదతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, చిన్నారులు బయట ఆడుకోలేని పరిస్థితి ఏర్పడిందని, మహిళలు బయటికి వెళ్లేందుకు భయపడుతున్నారని తెలిపారు. అదేవిధంగా దోమల నియంత్రణ, శానిటేషన్ పనులపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు.30ఎస్ ఎమ్ పి టి 5 తుంకుంటలో కుక్కలు, దోమల బెడదా సమస్యను పరిష్కరించాలంటూ డిప్యూటీ కమిషనర్ వసంతకు వినతిపత్రం అందిస్తున్న రంగు ప్రవీణ్ గౌడ్

## ప్రజా వాణిలో సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజకు ఫిర్యాదు




రాజేంద్ర నగర్,మార్చి30(నేటి శుభోదయ):ది సిటిజన్స్ కౌన్సిల్-సైబరాబాద్ ఆధ్వర్యములో సోమవారం ప్రజా వాణిలో భాగముగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శ్రీజను కలవడం జరిగినది. మణికొండ, నెక్నంపూర్ డివిజన్ పరిధిలో జరుగుతున్న విషయాలపై సుధీర్ఘ చర్చల ఫలితంగా టీం 4 బిల్డర్ వారు అనుమతి గైకొనో లేకనో దృఢముగా ఉన్న రహదారిని తొలచి వారి స్వార్థానికి మురుగు నీటి పారుదల డ్రైనేజీ లైన్ వేయడం తత్ ఫలితముగా రోడ్డు కాస్తా దెబ్బతినడం పర్యవసానముగా ప్రజా ధనంతో ఇప్పటికీ నాలుగైదు పర్యాయాలు రోడ్డు వేయడం మునిసిపల్ శాఖ నిర్వాహకమని తెలియ జేయడం జరిగినది.వారు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అనుమతి గైకొనో లేకున్ననో ప్రజలు నివసించే ఇండ్ల మధ్యన రెడీ మిక్స్ ప్లాంట్ నడుపు తున్నారని తెలియ చేయడం జరిగినది.పంచవటి కాలనీ పందెన్యాగు కాస్త మురుగు నీటి సరఫరా డ్రైనేజ్ గా మారిందని,అందుకు సంబంధించి స్ట్రాంమ్ వాటర్ డ్రైన్ లైన్ పై నుండి క్రిందికి వేయ వలసి ఉండగా అందుకు విరుద్ధముగా వేస్తున్నారని,ఆ ప్రక్కనే కొత్తగా ఇండ్ల మద్యలో రెడీ మిక్స్ ప్లాంట్ వేయడం కొరకు పనులు జరుగు తున్నావని,అట్టి ప్లాంట్ మొదలైతే స్థానిక వయోజనులకు,పిల్లలకు అందరికీ ఇబ్బందికరంగా అవుతుందని,సంబంధిత విషయమై జోక్యం చేసుకుని ప్రజల సంక్షేమం గురించి పాటు పడాలని కోరడమైనది.ఇకపోతే వై ఎస్ ఆర్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ గురించి రోడ్ త్రవ్వకాలు జరిపి 6 నెలలు కావస్తున్న అధికారులు ఉలుకు పలుకు లేకుండా కుంభకర్ణ నిద్రావస్తలో ఉన్నారని,పోయినీర్ కాలనీ లోని పార్కును కాస్త నర్సరీగా మార్చి అట్టి దాన్ని పడావుకు వేసి అక్కరకు రాకుండా చేశారని అందుకు స్పందించి పిల్లల ఆట,జిమ్ పరికరాలను అమర్చమణి సిటిజన్స్ కౌన్సిల్ తరపున సీతారం ధూళిపాళ,ఉపేంద్రనాథ్ రెడ్డి,అందె లక్ష్మణ్ రావు,షేక్ ఆరిఫ్ మొహమ్మద్,సుమనళిని, నూకల మంజు తది తరులు కోరడమైనది.

## దేవరయాంజాల్‌లో చారిత్రక ఘట్టానికి స్మారక ఫోటో సమర్పణ



శామీర్ పేట,మార్చి 30: శామీర్‌పేట్ డివిజన్ దేవరయాంజాల్ గ్రామంలోని శ్రీ సీతారామ స్వామి దేవాలయంలో చారిత్రక ప్రాధాన్యం గల కార్యక్రమం నిర్వహించారు. 1983 నవంబర్ 20న బ్రిటన్ మహారాణి రెండవ ఎలిజబెత్ దేవాలయాన్ని సందర్శించిన సందర్భాన్ని స్మరించుకుంటూ ఆ కాలానికి చెందిన ఫోటోను తిరిగి రూపొందించి దేవస్థానానికి సమర్పించారు. ఈ ఫోటోను ఫ్రేమ్ రూపొందించగా, మోటే సురేష్ దేవాలయానికి అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మహారాణి సందర్శన దేవాలయ చరిత్రలో ప్రత్యేక ఘట్టమని, ఈ ఫోటో భవిష్యత్ తరాలకు చారిత్రక స్మృతిగా నిలుస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా ఆర్టీఏ సభ్యుడు భీమిడి జైపాల్ రెడ్డి, దేవస్థానం మాజీ చైర్మన్లు పేండం లక్ష్మీనారాయణ, దాసరి గోపాల్ రెడ్డి, పన్నాల సుధాకర్ రెడ్డి, మాజీ ధర్మకర్త వలందాసు మురళి గౌడ్, పట్నం నర్సింహా రెడ్డి, అర్చకుడు కందాళ సీతారామచార్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.30ఎస్ ఎమ్ పి టి 4 దేవరయంజల్ సీతారామ స్వామి దేవాలయంలో బ్రిటన్ మహారాణి రెండవ ఎలిజబెత్ స్మారక ఫోటోతో ప్రజాప్రతినిధులు,దేవాలయ కమిటీ సభ్యులు

## అలియాబాద్ పురపాలక సంఘం బడ్జెట్ ఆమోదం




శామీర్ పేట,మార్చి 30: అలియాబాద్ పురపాలక సంఘం 202627 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశం సోమవారం పురపాలక కార్యాలయంలో చైర్‌పర్సన్ కంఠం శిరీష కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో సుమారు రూ.10 కోట్లకు పైగా అంచనా బడ్జెట్‌ను ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ పట్టణాన్ని విడతల వారీగా అభివృద్ధి చేసేందుకు కౌన్సిలర్లు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆదాయ వనరులలో ఇంటి పన్నులు, భవన అనుమతులు, లేఔట్ ఫీజులు ప్రధాన భాగంగా నిలిచాయి. వ్యయాల్లో సిబ్బంది వేతనాలు, శానిటేషన్, విద్యుత్ ఖర్చులు, పచ్చ బడ్జెట్, నిర్వహణ పనులు, అభివృద్ధి పనులకు నిధులు కేటాయించినట్లు తెలిపారు. మొత్తం వ్యయం అనంతరం మిగులు నిల్వ కూడా ఉంటుందని వెల్లడించారు.ఈ సమావేశంలో వైస్ చైర్‌పర్సన్ కర్రెడ్డి మాలతి, ఏఈ సనా షాహిన్, జూనియర్ అకౌంటెంట్ రమేష్, శానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.30ఎస్ ఎమ్ పి టి 3 సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ చంద్రశేఖర్ తో పాటు మున్సిపల్ చైర్ పర్సన్ కంఠం శిరీష కృష్ణ రెడ్డి తో పాటు స్థానిక కౌన్సిలర్లు తదితరులు

## అద్రస్పల్లిలో దళితులకు అండగా ఎంఆర్పీఎస్




శామీర్ పేట మార్చి 30: మూడు చింతల పల్లి మండలంలోని అద్రస్పల్లి గ్రామంలో శ్రీరామనవమి సందర్భంగా జరిగిన సీతారాముల కల్యాణం వేడుకల నేపథ్యంలో తలెత్తిన వివాదంలో దళితులు కులవివక్షకు గురయ్యారనే ఆరోపణలపై కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ ఘటనపై స్పందించిన ఎంఆర్పీఎస్ నాయకులు సోమవారం శామీర్పేట్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధిత దళితులకు మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా దళితులపై జరిగిన అన్యాయంపై సమగ్ర విచారణ చేసి న్యాయం చేయాలని వారు పోలీసులను కోరారు.30ఎస్ ఎమ్ పి టి 2 కుల వివక్షకు గురైన దళితులకు శామీర్పేట పోలీస్ స్టేషన్ కు చేరుకొని ఎమ్మార్పీఎస్ నాయకులు మద్దతు పలికారు

## శామీర్ పేట గ్రామాలకు బస్సు సేవలు పునరుద్ధరణ



శామీర్ పేట , మార్చి 30: మేడ్చల్ నియోజకవర్గం శామీర్పేట్ డివిజన్ పరిధిలో బస్సుల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థులు, రైతులు, గ్రామ ప్రజలకు ఊరట లభించిందని మహిళా శక్తి మై వాయిస్ సంఘం అధ్యక్షులు ఎన్. హైమ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో ఇచ్చిన వినతిపత్రంపై హకింపేట్ బస్ డిపో మేనేజర్ సరితాదేవి స్పందించి బస్సు సర్వీసులను పునరుద్ధరించారని అన్నారు. ఉమ్మడి శామీర్పేట్ మండల ప్రజలు, మహిళా శక్తి మై వాయిస్ సంఘం తరఫున డిపో మేనేజర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రజా సమస్యల పరిష్కారంలో తమ వంతు కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.30ఎస్ ఎమ్ పి టి 1హకింపేట డిపో మేనేజర్ సరిత కు కృతజ్ఞతలు తెలుపుతున్న మహిళా శక్తి మై వాయిస్ సంఘం వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎన్ ఐమారెడ్డి తదితరులు.

## రాజ్యసభలో కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సాధారణ పరిపాలన (సీఏపీఏఫ్) బిల్లు -2026పై ప్రశ్నించిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర




న్యూఢిల్లీ, నేటి శుభోదయ ::: కేంద్ర సాయుధ పోలీసు బలగాలు (సీఏపీఏఫ్) దేశ అంతర్గత భద్రతకు వెన్నుముక వంటివని సీఆర్పీఎఫ్,బీఎస్ఎఫ్, సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్,ఐటీబీపీ,ఎస్ఎస్బీ తదిరత బలగాలు దేశ సరిహద్దులను కాపాడటం, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనడం, చట్టవ్యవస్థను పరిరక్షించడం వంటి కీలక బాధ్యతలను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తున్నాయని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్,రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.“కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సాధారణ పరిపాలన బిల్లు -2026పై“రాజ్యసభలో సోమవారం జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.అయితే, ఈ బలగాల పరిపాలనా వ్యవస్థ ఇప్పటివరకు విభిన్నంగా, సంక్లిష్టంగా, కొంతమేర పాత పద్ధతుల్లో కొనసాగుతున్నదని ఎంపీ రవిచంద్ర అభిప్రాయపడ్డారు.ఆ బలగాలకు వేర్వేరు నియమాలు, నిబంధనలు ఉండటం వల్ల అయోమయం, ఆలస్యం, పనితీరు లోపాలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు.ఈ నేపథ్యంలో తీసుకువచ్చిన బిల్లు చాలా ముఖ్యమైనది, కీలకమైనది ఎంపీ రవిచంద్ర చెప్పారు.నియామకాలు, సేవా నిబంధనలు, బదిలీలు, పదోన్నతులు, క్రమశిక్షణ వంటి విషయాలలో ఒకే విధమైన వ్యవస్థను తీసుకు వచ్చేందుకు ఈ బిల్లు ద్వారా వీలవుతుందని ఎంపీ వద్దిరాజు వివరించారు. బలగాలన్నింటిలో ఒకే విధమైన నియమాలు ఉండటం వల్ల సమన్వయం మరింత మెరుగుపడుతుందని ఆయన చెప్పారు.సిబ్బంది నిర్వహణలో స్పష్టత రావడమే కాక జవాన్లలో మరింత ఉత్సాహం పెరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు.నిర్ణయాల ప్రక్రియ వేగవంతం అవుతుందని,పారదర్శకత, బాధ్యత మరింత బలపడుతుందని ఎంపీ రవిచంద్ర అన్నారు.అయితే, ఈ బిల్లును అమలు చేసే సమయంలో కొన్ని ముఖ్యమైన అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యంగా జవాన్ల సంక్షేమం,మానసిక ఆరోగ్యం, కుటుంబ సహాయం, పని-జీవిత సమతౌల్యం, సరైన సెలవుల విధానం, ఆధునిక శిక్షణ, సాంకేతిక పరిజ్ఞానం అవసరమని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.అలాగే, ఫిర్యాదులు స్వీకరించడం,వాటిని సకాలంలో పరిష్కరించే వ్యవస్థ బలంగా ఉండాలని, రాష్ట్రాలతో సమన్వయం ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని ఎంపీ వద్దిరాజు సూచించారు.ఈ సందర్భంగా ఆయన తెలంగాణ రాష్ట్ర అనుభవాన్ని ఉదాహరణగా చూపిస్తూ,తమ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పాలనలో భద్రతా వ్యవస్థను ఆధునీకరించడానికి తీసుకున్న చర్యలను వివరించారు.అవసరమైన ఆధునిక వాహనాలు, ఆయుధాలు సమకూర్చడమే కాక సర్వైలెన్స్, ఇంటెలిజెన్స్ వ్యవస్థల ద్వారా నక్సలిజం వంటి సమస్యలను సమర్థవంతంగా నియంత్రించగలిగినట్లు ఎంపీ రవిచంద్ర చెప్పారు.ఈ బిల్లు సరైన మార్పులతో అమలు చేసినట్టయితే దేశ భద్రతను మరింత బలపరుస్తుందని, జవాన్ల మనోబలాన్ని పెంచుతుందని ఆయన అన్నారు. “దేశాన్ని కాపాడే వారికి మనం కేవలం మాటలతో కాకుండా, సమర్థవంతమైన విధానాలతో మద్దతు ఇవ్వాలి”అని ఎంపీ వద్దిరాజు చెప్పారు.

## మాజీ సర్పంచ్ ఐలం శివ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

**కుకునూరు పల్లిలో ఘనంగా రథోత్సవం**



గజ్వేల్ నియోజకవర్గం 30 సోమవారం మార్చ్ 2026 : నేటి శుభోదయ:సిద్దిపేట జిల్లా : కుకునూర్ పల్లి మండలకేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణం మహోత్సవ రథోత్సవం సందర్భంగా మాజీ సర్పంచ్ బోడపట్ల ఐలం శివ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ శివ మాట్లాడుతూ అందరికీ శ్రీ సీతారామ చంద్రుల అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ దాదాపు 20 సంవత్సరాలుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, చుట్టుపక్క గ్రామాల వారు సుమారు రెండు వేల మంది భక్తులు పెద్ద ఎత్తున పాల్గొంటారని, శ్రీ సీతారాముని దర్శించుకొని మొక్కులు తీర్చుకుంటారు. అని కోరిన కోర్కెలు నెరవేర్చే కొంగుబంగారంగా ఈ ఆలయం విరాజిల్లుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లం కనకవ్వ ఐలయ్య, ఉప సర్పంచ్ దొంతి సత్తయ్య, మాజీ సర్పంచ్ నరేందర్, పిఏసి ఎస్ సి చైర్మన్ అమరేందర్, మాజీ ఎంపీటీసీ భూములు గౌడ్, నాయకులు రఘుపతి, స్వామి, శ్రీను, పోశయ్య, బోడపట్ల ఐలయ్య, కొండల్, మల్లేశం, బక్కని యాదగిరి, ఈగ బాలయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బ బారిన పడకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలి

**: ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- లైన్ డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పని చేయాలి**

**- ఎండల నేపథ్యంలో ప్రతి శాఖ తమ పరిధిలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అన్ని లైన్ డిపార్ట్‌మెంట్లు ముందస్తు జాగ్రత్త చర్యలు సమర్థవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో వడగాల్పుల సందర్భంగా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, వివిధ శాఖల బాధ్యతలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డిలతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ వేసవి తీవ్రత దృష్ట్యా ప్రజారోగ్యాన్ని కాపాడడమే ప్రథమ కర్తవ్యమని, వైద్య ఆరోగ్య శాఖ అన్ని ఆసుపత్రులలో హీట్ స్ట్రోక్ చికిత్స ప్రోటోకాల్స్ పాటించాలని, ఓఆర్ఎస్, అత్యవసర మందులను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా వైద్య శాఖలో నిర్వహించే కార్యక్రమాల్లో వడ గాల్పుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మున్సిపల్, గ్రామీణాభివృద్ధి శాఖలు జన సంచారం అధికంగా ఉండే ప్రాంతాల్లో చలి వేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఉపాధి హామీ పనుల సమయాన్ని సవరించాలని సూచించారు. ఎండ



తీవ్రత అధికంగా ఉన్నప్పుడు పాఠశాల సమయంలో మార్పులు చేసేలా చూడాలని ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కార్మిక శాఖ భవన నిర్మాణ కార్మికులకు మధ్యాహ్న సమయంలో విరామం, నీడ సౌకర్యం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, బయట పనిచేసే వారు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బెట్టింగ్ భూతాన్ని తరిమికొట్టుదాం

**: డాక్టర్ డిగ్గే బాబు పిలుపు**



నారాయణఖేడ్ మార్చి 30 నేటి శుభోదయ ప్రతినిధి:ప్రస్తుతం కొనసాగుతున్న ఐపీఎల్ మ్యాచ్‌ల నేపథ్యంలో అక్రమ బెట్టింగ్ కార్యకలాపాలు పెరుగుతున్నాయని, ఈ బెట్టింగ్ భూతాన్ని సమాజం మొత్తం కలిసి తరిమికొట్టాలని ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ రాష్ట్ర కోఆర్డినేటర్ డాక్టర్ డిగ్గే బాబు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..తక్షణ లాభాల ఆశతో యువత బెట్టింగ్ వైపు ఆకర్షితులవడం ఆందోళనకరమని అన్నారు. బెట్టింగ్ వ్యసనం వల్ల అనేక కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని, కొందరు యువకులు అప్పుల బారిన పడి తీవ్ర నిర్ణయాలు తీసుకునే పరిస్థితి వస్తోందని తెలిపారు. ముఖ్యంగా ఐపీఎల్ సీజన్ సమయంలో మొబైల్ యాప్‌లు, సోషల్ మీడియా వేదికల ద్వారా బెట్టింగ్‌ను ప్రోత్సహిస్తున్న ముఠాలు యువతను తప్పుదారి పట్టిస్తున్నాయని హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, అనుమానాస్పద ఆన్‌లైన్ లావాదేవీలను గమనించాలని సూచించారు. యువత కూడా సులభంగా డబ్బు సంపాదించాలనే ఆశకు లోనుకాకుండా, తమ భవిష్యత్తుపై దృష్టి సారించాలని అన్నారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి, అక్రమ బెట్టింగ్‌కు వ్యతిరేకంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

## ఆర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలి



మంథని/పెద్దపల్లి , మార్చి-30 నేటి శుభోదయ:అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణు తో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెద్దపల్లి మండలం రంగా పూర్ గ్రామానికి చెందిన గందు రాజయ్య గ్రామంలో తనకు ఎకరం 5 గంటల వ్యవసాయ భూమి ఉందని, వీ ఎస్ బీ (బ్రిక్స్) నుంచి వచ్చే దుమ్ము ధూళి బూడిద వల్ల తన పొలంలో పండే కూరగాయల పంటకు నష్టం వస్తుందని, వీ ఎస్ బీ (బ్రిక్స్) పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్దపల్లి పట్టణం హనుమాన్ నగర్ కు చెందిన ఎర్రం వర లక్ష్మి తనకు ఇద్దరు కుమారులు ఇద్దరు కుమార్తెలు ఉన్నారని, తనను ఎవరు చూసుకోవడం లేదని వృద్ధుల పోసిన సంరక్షణ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఆర్డిఓ పెద్దపల్లి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణానికి చెందిన కుమారస్వామి తమకు అనేక ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.సుల్తానాబాద్ మండలం నీరుకుల గ్రామానికి చెందిన ఎర్రబెల్లి రాజేశ్వర రావు గ్రామ శివారు సర్వే నెంబర్ 330 నుంచి 331 లో గల కాలువలో మట్టి తీయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఈఈ ఇరిగేషన్ అధికారి కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం విద్యానగర్ కు చెందిన విటల్ తమకు గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా మున్సిపల్ కమిషనర్ కు రాస్తూ విచారించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## (బి.ఆర్.ఎస్) ఉప సర్పంచ్ రవి నాయక్ (బీజేపీ) లో చేరిక


**-నరేంద్రమోడీ ప్రభుత్వంలో దేశ ప్రజలు అందరూ సుభిక్షం**



రంగారెడ్డి జిల్లా తలకొండ పల్లి మండలం తుమ్మలకుంట తాండకు చెందిన టిఆర్ఎస్ పార్టీ ఉపసర్పంచ్ రవి నాయక్.బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రవి గౌడ్ అధ్వర్యంలో. మాజీ జాతీయ బీసీ కమిషన్ మెంబర్ తల్లోజు ఆచారి సమక్షంలో బిజెపి పార్టీలో చేరారు.అయన తో పాటు టిఆర్ఎస్ పార్టీకి సంబంధించిన కార్యకర్తలు నాయకులు సుమారు 20 మంది బిజెపిలో చేరారు.ఈ సందర్భంగా పార్టీ లో చేరిన వారు మాట్లాడుతూ. రాష్ట్రంలో బిఆర్ ఎస్ పార్టీ మునిగి పోయే నావ లాంటిదని విమర్శించారు.ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం లో భారతదేశ ప్రజలు అందరూ సుభిక్షంగా ఉన్నారని అన్నారు.తెలంగాణ రాష్ట్రం లో అధికారంలోకి రాబోయేది బిజెపి పార్టీ నే అని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు రవి గౌడ్. జిల్లా కార్యవర్గ సభ్యులు పాండు ప్రసాద్. మాజీ సర్పంచ్ పార్టీ సీనియర్ నాయకుడు బక్కి కుమార్. వెంకట్రావు పేట సర్పంచ్ మహేష్. కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శేఖర్ రెడ్డి. రాష్ట్ర కోశాధికారి నీలకంఠ పాండు. మాజీ ఉప సర్పంచ్ అనిల్. పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు


## కబ్జాకు గురైన పార్కు,రోడ్లను కాపాడాలని హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు

**:రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి.**



రాజేంద్రనగర్,మార్చి30(నేటి శుభోదయ):కబ్జాకు గురైన పార్కు,రోడ్లను కాపాడాలని హైడ్రా కమిషనర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని రంగారెడ్డి జిల్లా ఏఐటీయూసీ కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తెలిపారు.బుధవారం బుద్ధ భవన్ లో ప్రజా వాణిలో హైడ్రా కమిషనర్ కు టీఎన్జీవోస్ కాలనీలోని పార్క్ ను కాపాడాలని,40 ఫీట్ల రోడ్డుని కబ్జాకు గురి చేసినటువంటి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని వినతిపత్రం ఇవ్వడం జరిగిందన్నారు.హైడ్రా కమిషనర్,అధికారులు కాలనీలోని కబ్జాకు గురైనటువంటి పార్కులను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పడం జరిగిందన్నారు.ఈ విధంగా పద్మశాలి పురం వివేకానంద స్త్రాచ్యా,రామకృష్ణ సేవా సమితి నుండి 40 ఫీట్ల రోడ్డు కొందరు కబ్జా చేయడం జరిగింది.ఈ




HYDRAA PRAJAVANI COMPLAINT DETAILS
Complaint Number
834/2026/CYB/HYDRAA
Unit
CYBERABAD
Zone
Rajendranagar - Narsingi
Division
RAJENDRANAGAR
Complaint Type
Others
Name
V. Jaipal Reddy
Phone
9573982349
Address
TNGOs Colony, Mailardevpally, Rajendranagar, Hyderabad.
Description
Request to protect the park land of 1200 Sq.yards in TNGOs Colony, Mailardevpally, Rajendranagar, Hyderabad-

విషయాలపై హైడ్రా అధికారులతో ప్రజావాణిలో మాట్లాడడం జరిగింది.హైడ్రా కమిషనర్ కు డిఎన్జీవోస్ కాలనీ లేఔటు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. పార్కు,రోడ్లను ఎవరు కబ్జా చేసినా కూడా ఉపేక్షించేది లేదని అధికారులు చెప్పడం జరిగింది.కబ్జాకు గురైన స్థలాలను కాపాడుతామని హామీ ఇచ్చారని ఆయన సూచించారు.

# ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**- స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం**

**- ధాన్యం కొనుగోలుపై నిర్వహించిన సన్నాహక సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

ఖమ్మం, నేటి శుభోదయ ::: యాసంగి (రబీ) 2025-26 ధాన్యం కొనుగోలు పక్కాగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన యాసంగి (రబీ) 2025-26 సీజన్ ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రస్తుత యాసంగి సీజన్ నుంచి ధాన్యం కొనుగోలు వివరాలతో పాటు రైతులకు జరిగే చెల్లింపులను కూడా రెగ్యులర్ గా మానిటర్ చేయడం జరుగుతుందని, రైతులకు చెల్లింపు జరిగినప్పుడే మన బాధ్యత పూర్తవుతుందని అన్నారు. ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో రైతులకు చెల్లింపులు ఆలస్యం అవుతున్నాయని, దీనిని ఇంప్రూవ్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చే నాణ్యమైన ధాన్యం వెంటనే కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు వెంటనే తరలించి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని అన్నారు. ఐకేపి నిర్వాహకులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి ప్రత్యేకంగా రివ్యూ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.గన్ని బ్యాగులు మిల్లర్ల నుంచి పూర్తి స్థాయిలో సేకరించాలని కలెక్టర్ అన్నారు. ధాన్యం రవాణా వాహనాలు సరిగ్గా ఉండేలా చూడాలని, ప్రతి వాహనానికి జిపిఎస్ ట్రాకింగ్ ఏర్పాటు చేయాలని అన్నారు. అకాల వర్షాల వల్ల పంట నష్టం కాకుండా కొనుగోలు కేంద్రాల వద్ద టార్పాలిన్ కవర్లను అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన తేమ




యంత్రాలు, ఇతర ఇన్ ఫ్రా అందుబాటులో ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రైస్ మిల్లర్లతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన మేరా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో పెట్టాలని అన్నారు. గత అనుభవాలు దృష్టిలో ఉంచుకుని ఇబ్బందికరమైన కేంద్రాలలో ఎటువంటి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. రాబోయే వారం రోజులలో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు.అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు కేటాయించిన టార్పాలిన్ ఎత్తు ప్రాంతంలో పెట్టాలని అన్నారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగుతున్న నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు నీడ ఉండే విధంగా టెంట్ ఏర్పాటు చేయాలని, రైతులు ఎవరికీ వడదెబ్బ తగలకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని అదనపు కలెక్టర్ సూచించారు.



ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి అందుబాటులో ఉన్న గన్ని సంచులు, టార్పాలిన్ కవర్లు, కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు టోకెన్ జారీ చేయాలని, గన్ని బ్యాగుల వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి చందన్ కుమార్, జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిసిఓ గంగాధర్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, మండల ప్రత్యేక అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

**: టీఎస్ యుటిఎఫ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టిఎస్ యుటియఫ్ జిల్లా కమిటీ సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కి ప్రాతినిధ్యం చేయనైనది. వివిధ కారణాలతో నిలుపుదల చేసిన ఉపాధ్యాయుల వేతనాలు చెల్లించాలని, సస్పెండ్ చేసిన ఉపాధ్యాయులను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో అందుబాటులో ఉండటం లేదని,సమస్యలు విని పరిష్కరించే పరిస్థితి లేదని 10వ తరగతి పరీక్షల విధులలో ఉన్న ఉపాధ్యాయులను ఆన్లైన్ సమావేశాల్లో అనేక విధాలుగా అవమానిస్తున్నారని, విధుల నుండి తొలగిస్తున్నారని డిఈఓ వైఖరి మారేలా తగుచర్యలు తీసుకోవాలని , సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రెమ్యూనరేషన్ చెల్లించాలని, వేసవి సెలవుల్లో వివిధ విధులకు హాజరైన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులు నమోదు చేయాలని తదితర సమస్యలపై ప్రాతినిధ్యం చేసి జిల్లా కలెక్టర్ తో చర్చించనైనది. జిల్లా కలెక్టర్ ప్రాతినిధ్యానికి స్పందిస్తూ సమస్యలన్నింటినీ అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి త్వరలో పరిష్కరిస్తానని టీఎస్ యుటిఎఫ్ ప్రాతినిధ్య బృందానికి హామీ ఇచ్చారు. ప్రాతినిధ్యం చేసిన వారిలో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు షేక్ రంజాన్, పారుపల్లి నాగేశ్వరరావు తో పాటు బుర్రి.వెంకన్న, వల్లంకొండ రాంబాబు, డిఎస్. నాగేశ్వరరావు, పి. సురేష్, జి.రామకృష్ణ, ఉద్దండ్ షరీఫ్, ప్రసాద్ తదితరులున్నారు.

## ఆపద సమయంలో ఆదుకునే 108 సేవలు అమోగం

**జిల్లా కో ఆర్డనేటర్ కుమారస్వామి**




మంథని/పెద్దపల్లి, మార్చి -30 నేటి శుభోదయ: ఎలాంటి విపత్కర పరిస్థితి అయినా ఎదుర్కొన్నప్పుడు మనకు టక్కున గుర్తుకు వచ్చేది 108. గత కొద్ది సంవత్సరాలుగా మంథని డివిజన్లో అనేక అత్యవసర సర్వీసులు అందిస్తున్నాయి. గత కొన్ని వారాలుగా వాతావరణంలో ఉష్ణోగ్రతలు పెరగడంతో వడదెబ్బకు గురి అవుతున్నారు. రోడ్డు ప్రమాదాలు గానీ, గర్భిణులను ఆసుపత్రికి తరలించడానికి గాని, సన్ స్ట్రోకు గురి అయినప్పుడు గాని 108 సేవలు వినియోగించుకోవాలి.నిపుణులైన మా 108 సిబ్బంది ఎల్లప్పుడు అందుబాటులో ఉంటారు. అత్యవసర కాల్ వచ్చిన వెంటనే స్పందించి జిపిఎస్ లొకేషన్ ద్వారా సంఘటన స్థలానికి చేరుకొని పేషెంట్ ను సమీపంలోని ఆసుపత్రికి ప్రాథమిక చేస్తూ ఉంటారు. అంబులెన్స్ లో అత్యవసర వైద్య పరికరాలు అయినా మానిటర్. పల్స్ ఆక్సి మీటర్, సర్వైకల్ కాలర్,స్ప్లింట్లు అందుబాటులో ఉంటాయి. 108 జిల్లా కో-ఆర్డినేటర్ జంపాల కుమారస్వామి.

## అంతర్జాతీయ జీరో వేస్ట్ డే పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి అంతర్జాతీయ జీరో వేస్ట్ డే పోస్టర్ ను సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వైల్డ్ లైఫ్ చాలా పెరిగిందని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ అధికంగా వాడటం వల్ల వైల్డ్ లైఫ్ దెబ్బతింటుందని, ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అంతర్జాతీయ జీరో వేస్ట్ డే భారీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జీరో వేస్ట్ కాన్సెప్ట్ పై ఉచితంగా ప్రచారం కల్పించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. సింగిల్ యూసేజ్ ప్లాస్టిక్ నివారించడం, తడి, పొడి చెత్త వేరు వేరుగా సేకరించడం, రీ యూజబుల్ బాక్స్, బాటిల్స్ వినియోగం వల్ల చాలా మంచి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పబ్బతి యాదయ్య కుటుంబానికి ఉప్పల ట్రస్ట్ ఆర్థిక సహాయం



నేటిశుభోదయ:.తలకొండపల్లి రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గం తలకొండపల్లి మండలం లోని వెంకటాపూర్ గ్రామంలో పబ్బతి యాదయ్య మెదడుకు సంబంధించిన వ్యాధితో గత 20 రోజుల నుండి ఓవైసీ హాస్పిటల్ హైదరాబాద్ నందు చికిత్స తీసుకోవడం జరిగింది.ఇట్టి విషయాన్ని స్థానిక పార్టీ నాయకులు సర్పంచ్ బూజురి పుష్పమ్మ అంజన్ రెడ్డి ద్వారా తెలుసుకున్న మండల పార్టీ నాయకులు,మాజీ జెడ్పిటిసి,మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ స్థానిక నాయకుల ద్వారా చికిత్స నిమిత్తం కోసం 15000-00 వేల రూపాయలు ఉప్పల వెంకటేష్, డాక్టర్ అఖిల్ చేత ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సర్పంచ్ పుష్పమ్మ అంజన్ రెడ్డి,ఉప సర్పంచ్ సోప్పరి చంద్రశేఖర్,వార్డ్ సభ్యులు,మరియు పబ్బతి రాములు,యాదయ్య కుమారుడు శోభన్,రామ్ రెడ్డి లకు చెక్కు అందించడం జరిగింది.

## డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని తిరిగి అప్పగించిన ఆదర్శ దంపతులు

**. నిజాయితీకి నిదర్శనంగా నిలిచిన దంపతులను సన్మానించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి,మార్చి- 30 నేటి శుభోదయ:పెద్దపల్లి జిల్లాకు చెందిన వరహగిరి శైలజ-వెంకటరావు దంపతులు సోమవారం కలెక్టరేట్ లో ప్రభుత్వంచే మంజూరైన డబుల్ బెడ్ రూమ్ గృహాన్ని స్వచ్ఛందంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష కు తిరిగి అప్పగించారు.తమ పిల్లలు సాఫ్ట్వేర్ ఉద్యోగం లో స్థిరపడిన నేపథ్యంలో తమకు ఈ గృహం అవసరం లేదని భావించి, వేరే నిరుపేద కుటుంబానికి కేటాయించాలని సోమవారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గృహాన్ని తిరిగి అప్పగించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ.... అవసరం లేకపోయినా ప్రభుత్వ ఆస్తిని తిరిగి ఇచ్చిన శైలజ దంపతులు నిజాయితీకి నిదర్శనమని పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తి సమాజానికి ఆదర్శంగా నిలుస్తారని ఆయన అభినందించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిజంగా అవసరమైన వారికి అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాణిపాకం గ్యాస్ ఏజెన్సీపై డిసిఎస్ఓ పరిశీలన

**-- లబ్ధిదారుల సౌకర్యానికి తక్షణ చర్యలు**




వైరా, నేటి శుభోదయ ::: వైరా మండలంలోని కాణిపాకం గ్యాస్ ఏజెన్సీని సోమవారం డిసిఎస్ఓ ఖమ్మం స్వయంగా సందర్శించి పరిశీలన నిర్వహించారు. ఏజెన్సీ నిర్వహణలో అశ్రద్ధ కారణంగా లబ్ధిదారులు తీవ్రమైన అసౌకర్యానికి గురవుతున్నారని పరిశీలనలో వెల్లడైంది.ఈ నేపథ్యంలో డిసిఎస్ఓ సెల్స్ ఆఫీసర్ (ఐఓసిఎల్) తో నేరుగా మాట్లాడి, తక్షణమే వేరే ఏజెన్సీల ద్వారా గ్యాస్ సరఫరా జరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా నిరంతరాయంగా గ్యాస్ సరఫరా అందించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## డ్రైవర్లకు కంటి పరీక్షలు రోడ్డు భద్రతకు ప్రాధాన్యం




నేరెడ్ మెట్,మార్చి 30: రోడ్డు భద్రత, ప్రజా సంక్షేమం లక్ష్యంగా చెర్లపల్లిలోని హెచ్‌పీసీఎల్ ప్రాంగణంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మల్కాజిగిరి పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ సంయుక్తంగా 'అరైవ్ అలైవ్ డే' కార్యక్రమంలో భాగంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో 76 మంది భారీ వాహన డ్రైవర్లకు




కంటి పరీక్షలు నిర్వహించారు. పరీక్షల్లో 8 మందికి శుక్లాలు, 31 మందికి దృష్టి లోపం, 2 మందికి రెటినా సమస్యలు, 5 మందికి వర్ణాంధత్వం, ఒకరికి ఒక కన్ను మాత్రమే పనిచేస్తున్నట్లు గుర్తించారు.. కార్యక్రమాన్ని సావిత్రి సమన్వయం చేయగా, రోడ్డు భద్రత విభాగం డీసీపీ, ప్లాంట్ ఇన్‌ఛార్జ్ సురేష్, సేఫ్టీ మేనేజర్ ప్రవీణ్, చెర్లపల్లి పోలీస్ స్టేషన్ అధికారి తదితరులు పాల్గొన్నారు. పరిశ్రమల కార్మికుల్లో ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడంలో ఈ శిబిరం ఉపయోగపడుతుందని అధికారులు తెలిపారు.

## పాదయాత్ర చేస్తున్న హనుమాన్ స్వాములకు జనసేనాని కార్యకర్తల సేవా కార్యక్రమాలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 30 నేటి శుభోదయ: కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయానికి పాదయాత్రగా వెళ్తున్న హనుమాన్ దీక్ష మాల ధారణ స్వాములకు జనసేనాని సేవా కార్యక్రమలు నిర్వహిస్తున్నారు.పాదయాత్ర చేస్తున్న హనుమాన్ భక్తులకు వారి సౌకర్యార్థం వాటర్ బాటిల్లను,ఓ ఆర్ ఎస్,పాలు,పెయిన్ కిల్లర్ టాబ్లెట్స్,పెయిన్ రిలీఫ్ ఆయింట్మెంట్స్,పాదాలకు సాక్సులు,పాదాలకు చుట్టుకోవడానికి పట్టీలు (క్రేప్ బ్యాండేజ్ లు),మధ్యాహ్నం అన్న ప్రసాదం (భిక్ష),సాయంకాలం అల్పాహారానికి పండ్లు కూడా ఏర్పాటు చేస్తూ హనుమాన్ స్వాములకు అండదండగా ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.పాదయాత్ర చేస్తున్న హనుమాన్ స్వాములకు జనసేనకు చెందిన డా.రాము (ఆర్మూర్),పప్పు రాము (మోర్తాడ్),ఏ.అజయ్ కుమార్,వి.రాకేష్ (మెట్పల్లి),సిహెచ్.సాయి కృష్ణ,ఏ.సురేష్ స్వామి (కోరుట్ల),ఎస్.సతీష్,ఏ.వెంకటేష్ గౌడ్(జగిత్యాల) జనసేనాని కార్యకర్తల బృందాలు ఏ సమయంలోనైనా (పగలు,రాత్రి) స్పందించి పాదయాత్ర చేస్తున్న హనుమాన్ స్వాములకు సేవలు అందిస్తున్నారు.ఈ సేవలకు సంతోషం వ్యక్తం చేసిన స్వాములు,సుదూర ప్రాంతాలు నిజామాబాద్ జిల్లా,నిర్మల్ జిల్లా,ఆదిలాబాద్ జిల్లా ల నుండి కొండగట్టుకు వస్తున్న భక్తులకు ఇలాంటి సహాయం అందించడం ప్రశంసనీయమని హనుమాన్ దీక్షా పాదచారులు పేర్కొన్నారు.ఈ సేవలకు ప్రేరణగా నిలిచిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ,వారికి,వారి కుటుంబ సభ్యులకు,జనసేనాని కార్యకర్తలకు కొండగట్టు ఆంజనేయస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని,ఉండాలని స్వాములు ఆశీర్వదించారు.

## బాధితుడిని పరామర్శించిన ఖేడ్

### చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్



నారాయణఖేడ్ మార్చి 30 నేటి శుభోదయ ప్రతినిధి:నారాయణఖేడ్ మున్సిపాలిటీ ఇందిరా కాలనీకి చెందిన రిటైర్డ్ అటెండర్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు శనిగరపు హనుమయ్య బైక్‌పై నుంచి పడిపోవడంతో కాలుకు గాయమై ప్రస్తుతం సంగారెడ్డిలోని గోకుల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న ఖేడ్ మున్సిపల్ చైర్మన్ నాగేష్ కుమార్ షేట్కార్ ఆసుపత్రికి వెళ్లి హనుమయ్యను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి కుమారుడు పరమేష్‌కు ధైర్యం చెప్పి, వైద్యులతో మాట్లాడి హనుమయ్యకు అత్యుత్తమ వైద్య సేవలు అందించాలని అన్నారు.

## ఆంజనేయస్వామి ఆలయ పునర నిర్మాణానికి భూమి పూజ చేసిన కొత్తూరు చైర్పర్సన్

**ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలి**

**మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్**

**అక్కివేణి గూడలో ఆంజనేయస్వామి ఆలయ పునర్ నిర్మాణానికి భూమి పూజ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 30: ఆంజనేయ స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ చల్లగా ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్ అన్నారు .సోమవారం కొత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని అక్కివేణి గూడలో గ్రామస్తుల ఆధ్వర్యంలో ఆంజనేయ స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, కౌన్సిలర్ మాధవి గోపాల్ గౌడ్, గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేశారు.ఆలయ అర్చకులు నిర్వహించిన ప్రత్యేక పూజ ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ముందుకు వచ్చి ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణం చేస్తున్న గ్రామ ప్రజలకు, సహకారం అందిస్తున్న దాతలకు శుభాకాంక్షలు తెలిపారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో గ్రామ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో జీవించాలని ఆమె ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో నరేందర్,రాజు,సురేష్,సంజీవ, రామచంద్రయ్య,జంగయ్య,ప్రకాష్, రాములు,తదితరులు పాల్గొన్నారు.


## ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

**: జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు ఓపెన్ 10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ - తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఓపెన్ స్కూల్ పరీక్షలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ పరీక్షల నిర్వహణపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఏప్రిల్ 20 నుంచి ఏప్రిల్ 27 వరకు జరిగే తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఎస్.ఎస్.సి., ఇంటర్ పరీక్షల నిర్వహణకు ఖమ్మం జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయాలని అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 8 పరీక్షా కేంద్రాలలో 1594 మంది అభ్యర్థులకు ఓపెన్ 10వ తరగతి పరీక్షలు, 1755 మంది అభ్యర్థులకు ఓపెన్ ఇంటర్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.ఎన్.ఎస్. సెక్షన్ పెట్టాలని, సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసి వేయాలని అన్నారు. ప్రశ్నా పత్రాల తరలింపుకు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని,



ప్రతి పరీక్ష కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు ఉండాలని అన్నారు. పరీక్ష కేంద్రం వద్ద ఏఎన్ఎంలతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలని, విద్యార్థులకు అనువుగా బస్సులు నడిచేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, టాస్ జిల్లా కో ఆర్డినేటర్ కే మంగపతి రావు, సూపరింటెండెంట్ చావా శ్రీనివాస్ రావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రామారావు, పోలీస్, ఎన్పిడిసిఎల్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో యాదవ సర్పంచులు , ఉప సర్పంచ్లు , మున్సిపల్ కౌన్సిలకు అభినందన సన్మానం మహోత్సవ కార్యక్రమం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం మధుర నగర్ శ్రీ శగోకుల కృష్ణ సేవా సమితి ట్రస్ట్ భవనంలో ఖమ్మం జిల్లాలోనే యాదవ సర్పంచులు , ఉప సర్పంచ్లు, మున్సిపాలిటీ వార్డ్ కౌన్సిలర్ లకు తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో అభినందన సన్మాన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ యాదవ మహాసభ వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ డిసిసిబి చైర్మన్ కురాకుల నాగభూషణ యాదవ్ పాల్గొని మాట్లాడారు . విజయం సాధించిన ప్రజా ప్రతినిధుఅందరికీ శుభాకాంక్షలు తెలిపారు . తమ తమ గ్రామాల అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేసి మంచి పేరు ప్రఖ్యాతలు గడించి ప్రజల హృదయంలో చెరగని ముద్ర వేసుకొని రాజకీయంగా ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు . ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షులుగా సంఘం జిల్లా కార్యదర్శి, వైరా మాజీ మార్కెట్ చైర్మన్ గుమ్మ రోశయ్య వ్యవహరించారు . అతిథులుగా బీసీ సంఘం నేతలు ఆర్ జె సి విద్యాసంస్థల చైర్మన్, గుండాల(ఆర్జెసి) కృష్ణ , గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అమరగాని వెంకన్న గౌడ్ , ఆర్క హాస్పిటల్ ప్రముఖ డాక్టర్ బిశం వెంకటేశం యాదవ్ , తెలంగాణ యాదవ మహాసభ రాష్ట్ర కార్యదర్శి మేకల సుగుణ రావు యాదవ్, జిల్లా అధ్యక్షులు కోడి లింగయ్య యాదవ్ , బిఆర్ఎస్ నగర్ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ భారీ మల్సూర్ యాదవ్, మహిళా జిల్లా అధ్యక్షురాలు చిత్తారు ఇందుమతి యాదవ్, మహిళా జిల్లా కార్యదర్శి ముక్కాల కమల యాదవ్ ,జిల్లా యూత్ అధ్యక్షులు జడ మల్లేష్ యాదవ్, రాష్ట్ర నాయకులు మూడు ముంతల గంగరాజు యాదవ్, మాజీ జెడ్పిటిసి. మలీదు హైమావతి , మాజీ ఎంపీపీ బండి సత్యం , యాదవ సంఘం ప్రముఖులు చావలి నాగరాజు యాదవ్, చిత్తూరు శ్రీనివాసరావు యాదవ్ , ఆలా ప్రసాద్ యాదవ్ , ఎరగోర్ల రామారావు యాదవ్ , చావలి రామరాజు యాదవ్ , ఎర్రబోయిన గోవింద రావు యాదవ్ , పుచ్చకాయల వెంకటేశ్వర్లు యాదవ్ , మాయర గంగయ్య యాదవ్ , పెరుగు వెంకటరమణ యాదవ్ , సర్పంచులు బట్ట అంజన్ బాబు, ఖమ్మంపాడు , దూదిపాల రాంబాబు (సత్తుపల్లి కౌన్సిలర్) , సింగాల బిక్షం యాదవ్ , దొంగల తిరుపతిరావు యాదవ్ , పోడేటి లింగరాజు యాదవ్ ,చింతలచెరువు కోటేశ్వరరావు, పెద్ద బీరెల్లి,తెల్లబోయిన నాగేశ్వరరావు, (ఆలపాడు)బట్టు నరసింహారావు,తోటకూర వీరబాబు, జవ్వాజి నాగరాజు, ధనియాకుల వీరస్వామి, యాదాల నాగేశ్వరరావు,అమరబోయిన వీరబాబు, పోతురాజు పురుషోత్తం, మీగడ కన్నయ్య, దాసరి వెంకన్న, బత్తుల వీరస్వామి(చేగుమ్మ సర్పంచ్), బుర్ర కృష్ణ (తురకగూడెం సర్పంచ్), రాసాల మోహన్ రావు, ఆవుల నరసింహారావు, బసవపురం సర్పంచ్, లోయ ఉపేందర్, నరసింహాపురం సర్పంచ్ ,దొడ్డ వీరబాబు, ఉప సర్పంచ్, జవ్వాజి అశ్విని తాటిపూడి సర్పంచ్ , కొరివి రాంబాబు ముసలమడుగు వైస్ సర్పంచ్ , ఓపెన్ బోయిన అచ్చయ్య పాతర్లపాడు సర్పంచ్, చిన్ని కృష్ణయ్య మర్లపాడు సర్పంచ్ , పరశు రాముడు లింగన్నపాలెం సర్పంచ్ , గోరంట్ల శ్రీదేవి వైరా కౌన్సిలర్ , రాచబంటి బలరామయ్య వైరా కౌన్సిలర్ , వాకదాని శ్రీనివాసరావు ఉపసర్పంచ్ , గుమ్మ స్వరూప ఉపసర్పంచ్, సిహెచ్ నరసింహారావు ఉపసర్పంచ్,తదితర యాదవ పెద్దలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు .

## జర్నలిస్ట్ కేపీ, మాజీ జెడ్పీటీసీ వెంకట్రాంరెడ్డిల అరెస్టు..

**అసెంబ్లీ ముట్టడి కోసం షాద్ నగర్ పోలీసుల ముందస్తు చర్యలు..**

**ఉద్యమకారుల ఆకాంక్షను నెరవేరేందుకు జైలుకెళ్ళడానికైనా సిద్ధమే..**

**స్వరాష్ట్రంలో అరెస్టులు సిగ్గు చేటు..**




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 30:తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేదని ఆరోపిస్తూ ఈనెల 30న అసెంబ్లీని ముట్టడిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల పిలుపుకు ప్రభుత్వం స్పందించి ముందస్తు చర్యలను చేపట్టింది. సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ పోలీసులు తెలంగాణ ఉద్యమకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు,మాజీ జెడ్పిటిసి పి వెంకటరామ్ రెడ్డి,సీనియర్ జర్నలిస్టు వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు ఎండి ఖాజాపాషా (కేపి)లను ముందస్తు అరెస్టులు చేశారు. వారి ఇళ్ల వద్ద నుండి అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఇంటెలిజెన్స్ వర్గాల నివేదిక ప్రకారం స్థానిక పోలీసులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విఫలం చేసేందుకు పలువుని అరెస్టు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు,కాంగ్రెస్ నాయకుడు పి. వెంకట్రాంరెడ్డి, జర్నలిస్ట్ కేపీలు పోలీస్ స్టేషన్ వద్ద మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులను ప్రభుత్వాలు పూర్తిగా విస్మరించింఛాయనీ, అధికారంలోకి రావడానికి ముందు తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపు, హెల్త్ కార్డులు, 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.25 వేల గౌరవ పెన్షన్ అందజేస్తామని, అధికారంలోకి వచ్చాక వారిని విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామన్నారు. ఉద్యమకారులకు సంక్షేమ ఫలాలు దక్కడానికి తాము జైలుకు వెళ్లడానికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు. స్వరాష్ట్రంలో ప్రభుత్వం ఉద్యమకారులకు భయపడి అరెస్టులకు పాల్పడడం హాస్యాస్పదమని అన్నారు.

## రోగులకు ఆసుపత్రులలో సత్వర వైద్య సేవలు అందించాలి

**. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



మంథని/పెద్దపల్లి, మార్చి- 30 నేటి శుభోదయ:రోగులకు ఆసుపత్రిలో సత్వర వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో వైద్యశాఖ పని తీరు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.... ప్రతిరోజు ఉదయం 9:30 నుంచి 11 గంటల వరకు ఓ.పి. రిజిస్ట్రేషన్ చేయడం వల్ల ఎక్కువ మంది రోగులకు సేవలు అందించ లేకపోతున్నామని, ప్రతి విభాగంలో రోజుకు నిర్దిష్ట సంఖ్యలో టోకెన్ లు జారీ చేసి ఓపి సేవలు నిర్వహించాలని, అనంతరం వివరాలు ఆన్ లైన్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ఆర్థో , డెంటల్, జనరల్ మెడిసిన్, గైనిక్, చిన్నపిల్లల స్పెషలిస్ట్, కంటి చికిత్స మొదలగు వివిధ విభాగాలలో ఎన్ని ఓపి టోకెన్లు ఉన్నాయో తెలియజేస్తూ డిస్ ప్లే బోర్డు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ల్యాబ్ టెస్ట్ పరీక్షల ఫలితాలు రోగులకు త్వరగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు జరిగే వైద్య పరీక్షలకు సంబంధించి నివేదిక అందజేయాలని, ఉదయం జరిగే పరీక్షలకు సాయంత్రం వరకు ఫలితాలు రోగులకు తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఆసుపత్రిలో ల్యాబ్, ఎక్స్ రే రూమ్, వివిధ ఓపీ రూమ్, ఇతర విభాగాలకు దారి చూపే విధంగా సింబల్స్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో ప్రతిరోజు ఎన్ని ఎక్స్ రే, స్కానింగ్ పరీక్షలు, రక్త పరీక్షలు జరుగుతున్నాయో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఎక్స్ రే యంత్రం, అవసరమైన స్టాఫ్ నియామకం కోరుకో ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. రోగులకు వైద్యులు ఆసుపత్రిలో పని వేళలో తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ డిసిహెచ్ఓ డాక్టర్ శ్రీధర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది సేవా సింహం అవార్డుకు సతీష్ శర్మ ఎంపిక

**-సమాజ సేవలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించిన సతీష్ శర్మ**



కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండలం పొమల పల్లి గ్రామానికి చెందిన టంగుటూరి సత్యనారాయణ (సతీష్ శర్మ) ఉగాది ఆత్మీయ సేవ సింహం జాతీయ పురస్కారానికి ఎంపిక కావడం గ్రామానికి గర్వకారణంగా మారింది. సేవా రంగంలో ఆయన చూపించిన విశేష నైపుణ్యం, సమాజానికి చేసిన సేవలు, ప్రజల్లో స్ఫూర్తి నింపే కార్యక్రమాలు ఈ గుర్తింపుకు కారణమయ్యాయి.ఈ విషయాన్ని మనం ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కే. చక్రవర్తి మంగళవారం పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 31వ తేదీన హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రాంగణంలో మొదటి అంతస్తులోని కాన్ఫరెన్స్ హాల్లో ఘనంగా అవార్డు ప్రదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. 2026 పరాభవ నామ సంవత్సర ఉగాది వేడుకల్లో భాగంగా సతీష్ శర్మని సత్కరించనున్నారు. సతీష్ శర్మ కి ఈ ప్రతిష్టాత్మక అవార్డు లభించడం పట్ల పొమల్ పల్లి గ్రామస్థులు, తెలంగాణ బ్రాహ్మణ సంఘ సమైక్య సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఆయన సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని ఆశాభావం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## భక్తి శ్రద్ధల మధ్య శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

**భక్తులతో కలిసి పాల్గొన్న అంజయ్య యాదవ్**

**మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో ఘనంగా కళ్యాణోత్సవ ఏర్పాట్లు**



షాద్నగర్ నియోజకవర్గం మీరు శుభోదయ ప్రతినిధి మార్చి 30: షాద్నగర్ మున్సిపాలిటీ పరిధిలో జానంపేట శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కల్యాణ మహోత్సవాన్ని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ భక్తులతో కలిసి భక్తి భావంతో తిలకించారు. మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు ఆధ్వర్యంలో ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడుతూ, వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాయిద్యాల నడుమ కల్యాణోత్సవం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి హాజరైన అంజయ్య యాదవ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులతో కలిసి కూర్చొని కల్యాణ మహోత్సవాన్ని వీక్షిస్తూ, స్వామివారి దివ్య కృప ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నారు. ప్రాంత ప్రజలందరూ సుఖసంతోషాలతో, శాంతి సమృద్ధులతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇటువంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజంలో శాంతి, ఐక్యతను పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషిస్తాయని తెలిపారు. భక్తి, నమ్మకం మన జీవన విధానాన్ని మరింత బలపరుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బక్కని నరసింహులు, మాజీ మార్కెట్ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, కౌన్సిలర్లు పిల్లి శారద శేఖర్, గోపాల్, ఎస్పీ శివ మాజీ కౌన్సిలర్లు వెంకట్రాం రెడ్డి, కానుగు అనంతయ్య, రవి యాదవ్ తదితరులు పాల్గొన్నారు..

## ఇబ్బందుల్లో ఉన్న కుటుంబానికి సర్పంచ్ అండ నిర్మాణానికి కొత్త ఆశలు

**ఆగిపోయిన ఇల్లు నిర్మాణానికి సర్పంచ్ రూ.50 వేల సహాయం**




కేశంపేట, నేటి శుభోదయ:కేశంపేట మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో మానవత్వానికి నిదర్శనంగా నిలిచిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వట్టెల రామయ్య కుటుంబం ఆర్థిక ఇబ్బందులతో తీవ్రంగా బాధపడుతూ ఉండగా, వారి పరిస్థితిని గుర్తించిన గ్రామ సర్పంచ్ పల్లె బ్రదర్స్ ఆనంద్ కుమార్ అండగా నిలిచారు. రామయ్య కూతురు చెన్నమ్మ మనుమడు నరేష్‌కు ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం బేస్మెంట్ స్థాయి వరకు పూర్తయ్యాక నిధుల కొరతతో మధ్యలోనే ఆగిపోయింది.ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ ఆనంద్ కుమార్ వెంటనే కుటుంబాన్ని పరామర్శించి, వారి కష్టాలను తెలుసుకుని రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అంతేకాకుండా, ఇల్లు నిర్మాణ పనులు నిరంతరంగా కొనసాగాలని సూచిస్తూ, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందిస్తానని హామీ ఇచ్చారు.సర్పంచ్ చేసిన ఈ సహాయం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ, ఆయన సేవాభావాన్ని ప్రశంసిస్తున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తాయని అభిప్రాయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్థానిక నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల అభివృద్ధి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి**

**రూ.16 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభించిన హరినాథ్ రెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయం ప్రతినిధి మార్చి 30: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం పరిధిలోని వివిధ గ్రామంలో కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్ రెడ్డి అన్నారు. కొత్తూరు మండలంలోని తీగాపూర్ గ్రామంలో లో టీ జే ఐ ఎస్ నిధులు మంజూరు తో 16 లక్షలతో సీసీ రోడ్లు వేయడం జరుగుతుంది కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కొత్త కాలనీ రాజు ఇంటి నుండి అలాగే చిర్ర పాపయ్య ఇంటి నుండి మైసిగళ్ల నర్సింలు ఇంటి వరకు సిసి రోడ్ పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమైతాయని ఆయన అన్నారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్నతోనే నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమకారులను అరెస్టు చేయడం దుర్మార్గం

**మలిదశ ఉద్యమకారులు కట్న రాజు,బ్యాగరి సత్తయ్య,**
**సంతోష్ నాయక్,పెంటన్నోళ్ల యాదగిరి, దేశాల జైపాల్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 30 :తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాటాలు చేసిన ఉద్యమకారుల న్యాయమైన డిమాండ్ నెరవేర్చాలని మలిదశ ఉద్యమకారులు కట్న రాజు,బ్యాగరి సత్తయ్య,సంతోష్ నాయక్,పెంటన్నోళ్ల యాదగిరి, దేశాల జైపాల్ సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.కానీ పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉద్యమకారులను పోలీస్ స్టేషనుకు తరలించడం దుర్మార్గమని అయిన మొక్కవోని ధైర్యంతో పోలీస్ స్టేషన్ లోనే దీక్ష కూర్చోవడం జరిగిందన్నారు. ఉద్యమకారులకు రావలసిన న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని అరెస్ట్ చేసిన ఉద్యమకారులను బేషరతుగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు.c

## గ్రామంలో గ్రంథాలయం కోసం వినతిపత్రం అందజేత

**నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీమ్ గల్ పట్టణం**



(నేటిశుభోదయ)మార్చి30.:భీమ్ గల్ మండలం ముచ్కూర్ గ్రామంలో యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని గ్రామ యువత అనేక సార్లు గ్రంథాలయం కోసం వినతి పత్రం ఇవ్వడం జరిగింది. యువత భవిష్యత్తును సరైన క్రమంలో మార్చుకొని ముందుకు వెళ్లే మార్గం కేవలం గ్రంథాలయం ద్వార నిరుద్యోగ యువతను ప్రభుత్వ ఉద్యోగులుగా మరియు విద్యర్థులలో జ్ఞానన్ని పెంపొందించే స్థలమే గ్రంథాలయం కాబట్టి గ్రామ ప్రజలకు రైతులకు పిల్లలకు ప్రతి మనిషి జ్ఞానన్ని అభివృద్ధి చేసే గ్రంథాలయం కోసం గ్రామ యువత గత కొన్ని సంవత్సరలు నుండి పోరడుతునే ఉన్నరు. ప్రస్తుత ప్రభుత్వం గ్రంథాలయం నిర్మాణం కోసం 12 లక్షల రూపాయలను కేటాయించింది. గ్రామ యువత గ్రంథాలయ స్థలము కోసం స్కూల్ పక్కన విద్యకు సంబంధించిన భవనలు అన్ని ఒకే దగ్గర ఉంటే ఎలాంటి ఇబ్బంది కలగకుండ ఉంటుందని యువత గ్రామ పంచాయతీ సెక్రెటరీ మరియు సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. గ్రామ పంచాయతీ పాలకవర్గం సానుకూలంగా స్పందించి తీర్మనం చేసి ఇస్తానని చెప్పినారు. గ్రామ అభివృద్ధికి ఎలాంటి ఇబ్బంది లేకుండ సహకరిస్తున్నందుకు గ్రామ పంచాయతీ పాలకవర్గనికి కృతజ్ఞతలు తెలిపినారు. మరియు ఈ నిధులు మంజూరు చేసిన ప్రభుత్వానికి ధన్యవాదలు తెల్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ యువత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తై బజార్, పశువుల సంతకు రికార్డు స్థాయి బిడ్లు

**భారీ వేలంపాట రూ.20 లక్షలకు పైగా ఆదాయం**



కేశంపేట, నేటి శుభోదయ:99 రోజుల కార్యచరణ ప్రణాళికలో భాగంగా కేశంపేట గ్రామపంచాయతీలో తై బజార్, పశువుల సంత మరియు దుకాణ సముదాయాలకు సంబంధించి 2026-27 సంవత్సరానికి వేలంపాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ శ్రీమతి బి. సంతోష అధ్యక్షత వహించారు.వేలంపాటలో పశువుల సంత మరియు తై బజార్‌ను కలిపి రూ.14,05,000కు బైరమోని శివకుమార్ దక్కించుకోగా, దుకాణ సముదాయం రూ.6,05,500కు కుమారి నారాయణ వేలం ద్వారా పొందారు. ఈ వేలంపాట ద్వారా గ్రామపంచాయతీకి రూ.20 లక్షలకు పైగా ఆదాయం లభించింది.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి, ఎంపీఓ కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి విద్యాదేవి, వార్డు సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం

**చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తున్న మల్లాపూర్ సర్పంచ్ నరసింహారెడ్డి**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 30: షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి చిన్నారులకు సంప్రదాయ బద్ధంగా పూజా కార్యక్రమాల మధ్య అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ స్వరూప,వార్డ్ సభ్యులు వరుణ్ గౌడ్,సురేందర్,ప్రవిత జయేందర్, మాజీ వార్డ్ సభ్యులు చిర్ర రాజు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రావికంటి రామయ్య గుప్తకు ఘన నివాళి

**మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్**



మంథని, మార్చి -30, నేటిశుభోదయ : వివిధ రంగాల్లో ప్రతిభ చూపి మంథనికి గర్వకారణమైన ప్రముఖుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను మున్సిపల్ కార్పొరేషన్ తరఫున అధికారికంగా నిర్వహించే విషయంలో కౌన్సిల్లో చర్చించి నిర్ణయం తీసుకుంటామని మంథని మున్సిపల్ ఛైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ప్రజాకవి, మంత్రకూట వేమన రావికంటి రామయ్య గుప్తా 17వ వర్ధంతి సందర్భంగా సోమవారం వారి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంథని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..... తల్లిదండ్రులను చక్కగా చూసుకోవాల్సిన బాధ్యత సంతానంపై ఉంటుందన్నారు. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారి వేతనంలో 15% కోత విధించేలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం చట్టం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. దివంగత ప్రజానేత దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని వారి తనయుడు, మంత్రి శ్రీధర్ బాబు ఏటా ఘనంగా చేస్తూ వారి స్ఫూర్తిని చాటుతున్నారని కొనియాడారు. అదే బాటలో రావికంటి రామయ్య గుప్త తనయులు వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఏటా నిర్వహించడం ప్రశంసనీయమన్నారు.రావికంటి రామయ్య గుప్త ఉపాధ్యాయునిగా కవిగా, సమాజానికి చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మంథని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు ఎల్లంకి వంశీధర్ మాట్లాడుతూ మంథనిలో కొలువుదీరిన వైశ్య ప్రముఖులు రావికంటి రామయ్య గుప్తా, గుండా నాగరాజుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలను ఏటా తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించాలని తీర్మానించినట్లు తెలిపారు. కాంగ్రెస్ నాయకుడు శశి భూషణ్ కాచె, బీజేపీ నాయకుడు బోగోజు శ్రీనివాస్, విశ్రాంత ఉపాధ్యాయుడు పవిత్రం భూమయ్య, మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండెల మారుతి, రావికంటి రామయ్య గుప్త తనయుడు, జర్నలిస్ట్ శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. కొమురవెల్లి సమ్మయ్య, ఇల్లెందుల కిషోర్, రావికంటి సదానందం, సతీష్, రేపాల రమేష్, కొంతం రమేష్, రాచర్ల నాగరాజు, దొంతుల రాజేందర్, గుండా హరీష్, శైలజ, చంద్రకాంత్, ఇల్లెందుల సత్యనారాయణ, రాజమౌళి గౌడ్ తదితరులు పాల్గొని రావికంటి రామయ్య గుప్తకు ఘనంగా నివాళులు అర్పించారు.

# మంత్రి పొంగులేటి అక్రమమైన భూకబ్జాల పైన గవర్నర్‌ని కలిసి ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు

**మంత్రిని బర్తరఫ్ చేయాలని,పొంగులేటి అక్రమాల పైన ఇండిపెండెంట్ జ్యుడిషియల్ ఎంక్వైరీ,సిట్టింగ్ హైకోర్టు జడ్జితో విచారణ చేయించాలని విజ్ఞప్తి.**
**పొంగులేటి మైనింగ్ అక్రమాలు,భూకబ్జాల పైన సాక్ష్యాధారాలను గవర్నర్‌కి అందజేసిన బీఆర్ఎస్.**
**రేవంత్ రెడ్డి కంటే పెద్ద బ్లాక్ మెయిలర్ రాష్ట్రంలో ఎవరూ లేరు-బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.**
**రేవంత్ రెడ్డికి దమ్ముంటే పొంగులేటిని బర్తరఫ్ చేయాలి ఆయన అక్రమాల పైన ఎమ్మెల్సీలు,ఎమ్మెల్యేలతో కూడిన సభా సంఘం వేయాలి.స్వతంత్ర న్యాయ విచారణకు ఆదేశించాలి.**
**గవర్నర్‌తో దాదాపు గంటపాటు సాగిన సమావేశం .**




రాజేంద్రనగర్,మార్చి30(నేటి శుభోదయ):మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమ మైనింగ్,భూకబ్జాల పైన విచారణ చేపట్టాలని భారత రాష్ట్ర సమితి శాసనసభ పక్షం ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు ఈరోజు రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్లాని కలిశారు.లోక్ భవన్‌లో గవర్నర్‌తో దాదాపు గంటకు పైగా సమావేశమైన భారత రాష్ట్ర సమితి నేతలు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేస్తున్న అక్రమ మైనింగ్‌ను,అరాచక భూకబ్జాలను గవర్నర్‌కు తెలియజెప్పారు.ఒకప్పుడు 'ఇందిరమ్మ రాజ్యం' అని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, తెలంగాణలో అచ్చంగా ఆనాటి ఎమర్జెన్సీ రోజులను తీసుకువచ్చిందన్నారు.ఈ సందర్భంగా గవర్నర్ కూడా ఇందిరా గాంధీ హయాంలో ఎమర్జెన్సీ రోజుల్లో 19 నెలల పాటు జైలు అనుభవించారని గుర్తు చేశారు.దురదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వంలో తెలంగాణ ప్రజలు ఎమర్జెన్సీ నాటి అరాచక పరిస్థితులు ఎదుర్కొంటున్నారని పార్టీ నేతలు తెలిపారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి చెందిన 'రాఘవ కన్‌స్ట్రక్షన్స్' అనే కంపెనీ మైనింగ్ నిబంధనలను ఉల్లంఘించి,అక్రమంగా జంట జలాశయాల పరిధిలో మైనింగ్ నిషేధం ఉన్నప్పటికీ మైనింగ్ చేస్తున్నారన్నారు.సంబంధం లేని భూమిని చెరబట్టి ఎలాంటి మినరల్ డీలర్ లైసెన్స్,పొల్యూషన్ బోర్డ్ అనుమతులు,విద్యుత్ కనెక్షన్లు,పరిశ్రమల శాఖ అనుమతులు లేకుండానే రెండు సంవత్సరాలుగా నిరాటంకంగా వందల కోట్ల ప్రజా సంపదను,రెవెన్యూ మంత్రి కుటుంబం కొల్లగొడుతుందని అన్ని ఆధారాలతో సహా గవర్నర్ కు ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు.రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర మైనింగ్ శాఖ మంత్రి ఈ అంశంలో చర్యలు తీసుకోవాలని సభలో లేవనెత్తితే మొత్తం ఎమ్మెల్యేలను,ఎమ్మెల్సీలను సభ నుండి బహిష్కరించారన్నారు.అదే అసెంబ్లీ సమావేశాల్లోనే రాఘవ కన్‌స్ట్రక్షన్స్ అనే కంపెనీ తప్పు చేసింది,దానికి సంబంధించి మా ప్రభుత్వమే కొన్ని నోటీసులు కూడా ఇచ్చిందని అసలు నిజాన్ని ఒప్పుకున్న విషయాన్ని కూడా ప్రస్తావించారు.అయితే ఈ అంశం పైన ఎంక్వైరీ పారదర్శకంగా జరగాలని,అందులో భాగంగా మంత్రి పొంగులేటిని బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశామని గవర్నర్‌కు తెలియజేశారు.ఒకవైపు శాసనసభా సంఘాన్ని ఏర్పాటు చేస్తే అన్ని వాస్తవాలు బయటకు వస్తాయని,మంత్రి పొంగులేటి వందల కోట్ల రూపాయల అక్రమ మైనింగ్‌తో పాటు అక్రమ భూకబ్జాలు బయటకు వస్తాయని తెలిపారు.అయితే పార్లమెంట్‌లో ఏమో రాహుల్ గాంధీ జాయింట్ పార్లమెంటరీ కమిటీలు కావాలని పట్టుబడతారు,ఇక్కడ మాత్రం సభా నాయకులు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మాత్రం సభా సంఘాలకు విలువ లేదు అన్నట్లు తన సొంత ప్రభుత్వ ఏజెన్సీలతోనే విచారణ చేయిస్తామన్నారు.ముఖ్యమంత్రే స్వయంగా హోమ్ మంత్రి బాధ్యతలు తీసుకున్నప్పుడు సీబీసీఐడీని లేదా రాష్ట్ర హోమ్ శాఖ అధికారులతో న్యాయం జరుగుతుందన్న నమ్మకం లేదన్నారు.అందుకే ఒక శాసనమండలి,శాసనసభ్యులతో కూడిన సభా సంఘాన్ని ఏర్పాటు చేయాలని లేదా ఒక ఇండిపెండెంట్ జ్యూడిషియల్ ఎంక్వైరీ కావాలని గవర్నర్‌కు చెప్పిన విషయాన్ని కేటీఆర్ తెలియజేశారు.ప్రభుత్వంలో కీలక మంత్రిగా ఉన్న పొంగులేటి తన ప్రభుత్వమే చేపట్టే విచారణను ప్రభావితం చేసే అవకాశం ఉంది కాబట్టి ఆయన్ను బర్తరఫ్ చేసి విధుల నుంచి తప్పించాలని డిమాండ్ చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ పెద్దలే గద్దలుగా మారి రక్షకులే భక్షకులయితే సామాన్యుడికి న్యాయం జరగదు కాబట్టి గవర్నర్ ఈ అంశంలో జోక్యం చేసుకొని న్యాయం చేయాలన్నారు.దీంతోపాటు ప్రభుత్వం మొత్తం గవర్నర్ పేరుతోనే నడుస్తుంది కాబట్టి ఆయన జోక్యం చేసుకొని ఒక స్వతంత్ర విచారణ లేదా హైకోర్టు సిట్టింగ్ జడ్జి లేదా కేంద్ర ప్రభుత్వ సంస్థలతో విచారణకు ఆదేశించే విధంగా చర్యలు తీసుకోవాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ మొత్తం అంశాలను విని,ఇచ్చిన సాక్ష్యాధారాలను చూసిన తర్వాత ఈ అంశంలో సానుకూలంగా స్పందిస్తానని గవర్నర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు.అయితే ఈ మొత్తం అంశంలో భారతీయ జనతా పార్టీ కూడా మౌనంగా ఉన్నదని,ఇప్పటిదాకా ప్రభుత్వం పైన ఎలాంటి ఒత్తిడి తీసుకురాలేదని కేటీఆర్ ఆరోపించారు.గవర్నర్‌కు మేము ఇచ్చిన విజ్ఞప్తి తర్వాత ముందుకు రాకుంటే కచ్చితంగా ప్రజా క్షేత్రంలో ఎండగడతామని,బాధితులకు న్యాయం జరిగేదాకా,అక్రమ మైనింగ్ ఆగే వరకు పోరాటం చేస్తామన్నారు.రేవంత్ రెడ్డి బ్లాక్ మెయిలింగ్ కోసమే పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అక్రమాలను బయటకు తీసుకువచ్చిందని చేసిన కామెంట్స్‌కు స్పందిస్తూ,రేవంత్ రెడ్డి కంటే పెద్ద బ్లాక్ మెయిలర్ రాష్ట్రంలో ఎవరూ ఉండరని,ఒకప్పుడు ఆర్టీఐని అడ్డుగా పెట్టుకొని అడ్డగోలుగా సంపాదించిన వ్యక్తి రేవంత్ రెడ్డి అన్నారు.ఎవరు అడిగినా విచారణకు ఆదేశిస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి మాట మార్చి పొంగులేటి పైన విచారణ చేయడానికి వెనక్కిపోయారని కేటీఆర్



విమర్శించారు.రాష్ట్ర ప్రభుత్వం ఎంక్వైరీ చేస్తే అమృత్ కుంభకోణం,ఫోన్ ట్యాపింగ్ కుంభకోణం,సింగరేణి కుంభకోణం,హైదరాబాద్ పారిశ్రామిక భూముల హిల్ట్-పి పాలసీ కుంభకోణం..ఇలా దాదాపు 14 అంశాల పైన ఆధారాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని,వాటిపైన ఎంక్వైరీ చేయాలని రేవంత్ రెడ్డికి కేటీఆర్ సవాల్ విసిరారు.రేవంత్ రెడ్డి కుటుంబమైనా,శ్రీనివాస్ రెడ్డి కుటుంబమైనా చర్యలు తీసుకుంటానని చెప్పిన రేవంత్,ఆధారాలతో సహా పొంగులేటి కుంభకోణాన్ని బయటపెడితే మౌనంగా ఉన్నారన్నారు.ఇప్పటికైనా రేవంత్ రెడ్డికి దమ్ముంటే చర్యలు తీసుకొని తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని సవాలు చేశారు.రాష్ట్ర ప్రభుత్వ అవినీతి,పొంగులేటి అక్రమ మైనింగ్ భూకబ్జాల పైన త్వరలోనే మరింత కార్యాచరణ ప్రకటిస్తామని కేటీఆర్ వెల్లడించారు.

## నరేందర్ రెడ్డి కు పలువురు నాయకుల నివాళులు



ఏన్కూర్, నేటి శుభోదయ::ఏన్కూర్ మండల పరిధిలోని ఆరి కాయల పాడు గ్రామానికి చెందిన ఎలుగోటి నరేందర్ రెడ్డి అనారోగ్య కారణాలతో మృతి చెందారు. దశదినకర్మ ను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పార్టీ నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.... నరేందర్ రెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోయినా నరేందర్ రెడ్డి చేసిన గ్రామంలో అనేక సేవలు చేసి మంచితనాన్ని సంపాదిస్తున్నారని పలువురు కొనియాడారు. గ్రామంలో ఆయన ఆదర్శంగా నిలిచారని, ఆయనకు సమాజంలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారని గ్రామంలో ఆయన లేని లోటు తీర్చలేనిద ని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని వివిధ పార్టీ నాయకులు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకురాలు విజయ బాయి, మార్కెట్ కమిటీ చైర్మన్ లచ్చిరాం నాయక్, మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, నల్లమల శివకుమార్ , తాళ్లూరి నవీన్, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు లకావత్ గిరిబాబు, బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, పూర్ణ కంటి నాగరాజు, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గుడ్ల వెంకటేశ్వర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పెద్దలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ఎస్సై

**- బాంబులు కాల్చి సంబరాలు చేసుకున్న ప్రజలు**



నాగర్ కర్నూల్, నేటి శుభోదయ ::: నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మజిపేటలో రూ.25 వేలు లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డి.ఇసుక అక్రమ రవాణా కేసులో సీజ్ చేసిన ట్రాక్టర్, జేసీబీని ఇవ్వడానికి లంచం డిమాండ్ చేసిన ఎస్సై హరిప్రసాద్ రెడ్డి. బాధితుడి ఫిర్యాదు మేరకు ట్రాప్ వేసి హరిప్రసాద్ రెడ్డిని పట్టుకున్న ఏసీబీ అధికారులు. దీంతో అంబేద్కర్ చౌరస్తాలో టపాకాయలు కాల్చి సంబరాలు చేసుకున్న ఎస్సై బాధితులు. అవినీతి ఎస్సై డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున దిక్కులు పిక్కటిల్లేలా నినాదాలు చేశారు. చాలామందిని డబ్బులకు పీడించాడని, దారుణంగా కొట్టేవాడని బాధితుల ఆరోపణ చేశారు. సీసీ కెమెరాల పేరుతో ప్రతి గ్రామంలో డబ్బులు వసూలు చేశాడని, భూతగాదాలు, సివిల్ విషయాల్లో తలదూర్చి డబ్బులు దండుకున్నాడని బాధితులు ఆరోపణ చేశారు.

## స్త్రీనిధి అవార్డులు సాధించిన అధికారులకు అభినందనలు

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



మంథని/పెద్దపల్లి, మార్చి-30 నేటి శుభోదయ: హైదరాబాద్‌లో నిర్వహించిన స్త్రీనిధి 13వ జనరల్ బాడీ సమావేశంలో రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి అవార్డులు సాధించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అవార్డు గ్రహీతలను ప్రత్యేకంగా అభినందించారు. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ & గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క, సెర్ప్ సీఈఓ & మెప్మా ఎండీ దివ్య దేవరాజన్ చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లాకు స్త్రీనిధి అవార్డులు ప్రదానం చేయబడిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా సోమవారం జిల్లా కలెక్టర్ తన చాంబర్‌లో అవార్డు గ్రహీతలను అభినందించారు. మున్సిపల్ పరిధిలో (మెప్మా ) రుణాల పంపిణీ, వసూళ్లలో అగ్రస్థానంలో నిలిచినందుకు జె. అరుణ శ్రీ, జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ & అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ప్రతిభా పురస్కారం అందుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో (సెర్ప్ ) స్త్రీనిధి కార్యక్రమాల విజయవంతమైన అమలుకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి ఎం. కాళిందిని పురస్కారం అందుకున్నారు. అలాగే స్త్రీనిధి నిర్వహణలో విశేష ప్రతిభ కనబరిచిన అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి బి. రవీందర్ , మొత్తం జిల్లా స్థాయిలో (సెర్ప్ & మెప్మా ) అత్యుత్తమ ప్రతిభ కనబరిచినందుకు ఆర్. దుర్గా ప్రసాద్, రీజినల్ మేనేజర్ స్త్రీనిధి గారు అత్యున్నత పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఇదే స్ఫూర్తితో వచ్చే ఆర్థిక సంవత్సరంలో కూడా స్త్రీనిధి కార్యకలాపాల్లో అన్ని అంశాలలో జిల్లా రాష్ట్ర స్థాయిలో అగ్రగామిగా నిలవాలని అధికారులకు సూచించారు. అద్భుత ఫలితాలు సాధించి రాష్ట్రస్థాయి గుర్తింపును తెచ్చినందుకు సెర్ప్ , మెప్మా మరియు స్త్రీనిధి సిబ్బందిని అభినందించారు. అలాగే క్షేత్ర స్థాయి సిబ్బంది ఇదే ఉత్సాహంతో పనిచేసి మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు. అనంతరం మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పూర్తి సహకారం అందించినందుకు కలెక్టర్ ను మున్సిపల్ కమిషనర్లు వెంకటేష్ , మనోహర్, రమేష్,లు కలిసి సత్కరించారు.

## ఘనంగా మాదయిపల్లి ముదిరాజ్ సంఘం భవనం ప్రారంభోత్సవం

**-హాజరైనతల్లోజు ఆచారి, అందే బాబయ్య,**



నేటిశుభోదయ తలకొండపల్లి:రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం మాదయిపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం నూతన భవనం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది.గ్రామంలోని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో కమిటీ సభ్యుల సహకారంతో భవన నిర్మాణం విశాలంగా నిర్మించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథితులుగా జాతీయ ఓబిసి కమిషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి,బిజెపి రాష్ట్ర నాయకులు అంద్దే బాబయ్య,ఆమనగల్ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ ముదిరాజ్, జడ్చర్ల మున్సిపాలిటీ చైర్మన్ పుష్పలత,తలకొండపల్లి మాజీ జెడ్పిటిసి నరసింహ ముదిరాజ్,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.నాయకులు మాట్లాడుతూ....మండల కేంద్రంలోనే విశాలమైన ముదిరాజ్ భవనం నిర్మించడం విశేషం,ముదిరాజులు ధైర్యానికి మారుపేరు,పండుగ సాయన్న మహారాజ్ ను ఆదర్శంగా తీసుకొని ముదిరాజుల అందరూ ఐక్యతతో ముదిరాజులు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుళ్ల సుధాకర్,ఉప సర్పంచ్,పాలకవర్గం సభ్యులు,మండల ముదిరాజ్ సంఘం నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు,ముదిరాజ్ సంఘం కమిటీ సభ్యులు,వివిధ పార్టీల నాయకులు,గ్రామ పెద్దలు మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గూడెం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**చిన్నంబావి మండల ఎంపీడీవో రామస్వామి చిన్నంబావి మండల తాహసిల్దార్ శ్రీనివాస్ చిన్నంబావి మండల ఎస్సై రామన్ గౌడు చిన్నంబావి మండల గిర్ధవరు రాములు కొప్పునూరు ఎస్సీ హాస్టల్ వార్డెన్ రవీందర్ రెడ్డి**



వనపర్తి జిల్లా నేటి శుభోదయ:చిన్నంబావి మండల పరిధిలోని గూడెం గ్రామంలో సోమవారం ఉదయం గ్రామీణ గ్రంథాలయ ఆవరణలో "పౌరహక్కుల దినోత్సవ" కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల తహసీల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ- మీ గ్రామంలో కేవలం అంటరానితనం పాటించకపోవడమే కాకుండా, మీ పిల్లలకు డ్రగ్స్, మత్తు పానియాలు అలావాటు కాకుండా తల్లి తండ్రులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. అనంతరం చిన్నంబావి ఎస్సై రామన్ గౌడ్ మాట్లాడుతూ- మీ ఊళ్ళో ఎవరైనా గంజాయి మొక్కలు పెంచుతున్నా వెంటనే వాటిని తొలగించాలని, మీ పిల్లల బంగారు భవిష్యత్తుకు మీరే బాటలు వేయాలని పేరెంట్స్ కు హితవు పలికారు. ఎవరైనా అలాంటి తప్పుడు పనులకు మీ పిల్లలను ప్రోత్సహించినట్లు నిరూపణ అయితే, బెయిల్ కూడా రాకుండా శిక్ష అనుభవించాల్సి వస్తుందని అన్నారు. చివరిగా కొప్పునూర్ ఎస్సీ వసతి గృహ సంక్షేమ అధికారి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ- ఇటీవలే మన ఉమ్మడి జిల్లాలోని కుమ్మేర అనే గ్రామంంలో బతుకమ్మ ఆడుతున్న దళితులను బహిష్కరణ చేయడం, అలాగే ఈ మధ్య మన జిల్లాలోని మరో గ్రామంలో శ్రీరామ నవమి పండగ సందర్భంగా జరిగిన కల్యాణ మహోత్సవలో బాగంగా పీటలపై కూర్చున్న దళిత జంటను పైకి లేపి బైటికి వెళ్లగొట్టడం దుర్మార్గం. మనిషిలో మార్పు రానంత వరకు ఈ సతీస్మృతి ఇలాగే కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమశీలో తహసీల్దార్ శ్రీనివాస్, ఇంచార్జి ఎంపిడిఓ రామస్వామి, కొప్పునూర్ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడీ సిబ్బంది, ఉప సర్పంచ్, ఆర్ ఐ రాములు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యుల చివరి దశ శిక్షణ ముగింపు

## పంచాయతీరాజ్ అంశాలపై సమగ్ర అవగాహన

## సర్టిఫికెట్ల ప్రదానం సభ్యుల్లో ఉత్సాహం




కేశంపేట, నేటి శుభోదయ :మండల పరిధిలో గ్రామ వార్డు సభ్యుల కోసం నిర్వహించిన చివరి దశ శిక్షణ కార్యక్రమం సోమవారం సాయంత్రంతో విజయవంతంగా ముగిసింది. ఐదు రోజుల పాటు సాగిన ఈ శిక్షణలో పంచాయతీరాజ్ చట్టం, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శుల విధులు, బాధ్యతలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. గ్రామసభల నిర్వహణ, పారిశుద్ధ్య పరిరక్షణ, గ్రామ అభివృద్ధి కార్యక్రమాల అమలు, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు విధానాలపై సభ్యులకు సమగ్ర శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రవిచంద్ర కుమార్ రెడ్డి సభ్యులకు దిశానిర్దేశం చేస్తూ, గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించడంలో ముందుండాలని సూచించారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని గ్రామాభివృద్ధికి వినియోగించాలని పిలుపునిచ్చారు. ముగింపు కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కిష్టయ్య, ఏపీవో అజీజ్ మహ్మద్ పాల్గొని శిక్షణ పూర్తిచేసిన సభ్యులకు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ట్రంప్ కు వ్యతిరేకంగా 50 రాష్ట్రాలలో నిరసన కార్యక్రమాలు




అమెరికా, నేటి శుభోదయ ::: అమెరికాలోని 50 రాష్ట్రాల్లో లక్షలాది మంది ప్రజలు డొనాల్డ్ ట్రంప్‌కు వ్యతిరేకంగా నిరసనలు చేస్తున్నారు. మార్చి 28, 2026న, 50 రాష్ట్రాలలోనూ 3,100కు పైగా కార్యక్రమాలతో "రాజులు వద్దు" అనే నిరసనలు జరిగాయి. ఇరాన్ యుద్ధం, వలసలు, కార్యనిర్వాహక అధికారంపై ట్రంప్ ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ 8-9 మిలియన్ల మంది పాల్గొన్నారని నిర్వాహకులు అంచనా వేశారు. ఈ వీడియో న్యూయార్క్ సిటీ, వాషింగ్టన్ డి.సి., చికాగో, బోస్టన్ మొదలైన నగరాల్లోని జనసమూహాల నుండి తీసిన, ధృవీకరించబడిన ఏరియల్ ఫుటేజ్. (సీఎన్ఎన్, ఎన్పిఆర్, రాయిటర్స్, పీబీఎస్ దీని పరిమాణాన్ని ధృవీకరించాయి).

## 4నెలలుగా శ్రీకాంత్ గౌడ్ కృషి ఫలితంగా..

# భూ సమస్యకు పరిష్కారం

-జూలపల్లి లో పేద రైతు పెద్దూరి నరసింహ 15 ఏళ్ల నాటి భూ సమస్య పరిష్కారం



నేటిశుభోదయ: తలకొండపల్లి తలకొండపల్లి మండలం జూలపల్లి గ్రామంలోని పెద్దూరు నరసింహ అనే రైతుకు,జూలపల్లి గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 180 /28 నందు గల అసైన్డ్ భూమి తన తల్లి పేరు నుండి తన పేరు మీదికి విరాసత్ కావాల్సింది ఉండగా దాదాపు 15 నుంచి 20 సంవత్సరాలుగా ఆ సమస్య ప్రొహిబిషన్లో పడి, అంతేకాకుండా భూమి యొక్క స్వభావం ఆన్లైన్లో లావణ్య పట్టాకు బదులుగా పట్టా భూమి అనే పడి ఇంకా అనేక చిక్కుముడు ల కారణంగా తన భూమి సమస్య పరిష్కారానికి నోచుకోలేదు. కాగా గత నాలుగు నెలలుగా ఈ సమస్య పరిష్కారమే లక్ష్యంగా శ్రీకాంత్ గౌడ్ నిర్విరామంగా పలుమార్లు రంగారెడ్డి జిల్లా కలెక్టర్, జె సి, ఆర్ డి ఓ ,తాసిల్దార్,ఉప తాసిల్దార్ సహకారంతో రైతు యొక్క కుమారుడు మల్లేష్ గౌడ్ ని వెంటపెట్టుకొని కలిసి మాట్లాడి సమస్యని పరిష్కరించడానికి కృషి చేయడం జరిగింది. చాలా కాలంగా పరిష్కారం కానీ సమస్య ఎట్టకేలకు పరిష్కారమై పట్టా పాస్ బుక్ మరియు ప్రొసిడింగ్ రెవెన్యూ అధికారుల చేతుల మీదుగా తీసుకోవడంతో రైతు కుటుంబ సభ్యులు హర్షంచేశారు. శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి సహకరించినటువంటి రెవెన్యూ అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ రైతు సమస్య పరిష్కారమైనందుకు తన సంతృప్తిని వ్యక్తం చేశారు. గ్రామంలోని రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో తన శక్తి మేరా నిష్పక్షపాతంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో ఎమ్మార్వో రమేష్ కుమార్ , డిప్యూటీ ఎమ్మార్వో సంతోష్, ఆర్ ఐ శ్రవణ్ కుమార్,జూలపల్లి జి పి ఓ నరసింహ,లక్ష్మణ్, సెక్రటరీ మహేష్, గణేష్, శ్రీకాంత్ గౌడ్ తో పాటు రైతు పెద్దూరి నరసింహ,మల్లేష్ పాల్గొనడం జరిగింది.

# సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో ప్రజావాణి కార్యక్రమం




సైబరాబాద్ నేటి శుభోదయ .. :సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సిఎంసి) కమిషనర్ , అన్ని విభాగాల హెడ్ ఆఫ్ డిపార్ట్మెంట్స్ (హెచ్ వో డి ) ల తో కలిసి, సోమవారం సిఎంసి ప్రధాన కార్యాలయం (నాక్ భవనం)లో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పౌరుల నుంచి మొత్తం 39 వినతిపత్రాలు స్వీకరించబడినవి. అందులో ప్రధానంగా పారిశుద్యం, డ్రైనేజ్, రోడ్లు, వీధి దీపాలు, టౌన్ ప్లానింగ్ , ఇతర పౌర సమస్యలకు సంబంధించిన వినతులు ఉన్నాయి. కమిషనర్ అందిన ప్రతి వినతిపత్రాన్ని సంబంధిత విభాగాధిపతులకు అప్పగించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని, నిర్దిష్ట గడువులోగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఎంసి అధికారులు, సిబ్బంది , పౌరులు పాల్గొన్నారు.

# అభయాంజనేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో టి టి డి బోర్డ్ చైర్మెన్ బి ఆర్ నాయుడు దంపతులు



రామచంద్రపురం నేటి శుభోదయ .. c:భారతి నగర్ డివిజన్ ఎం ఐ జి ఫేస్ 1 శ్రీ రామాలయం లో 27 అడుగుల శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి విగ్రహ ప్రతిష్ట 5 రోజుల కార్యక్రమంలో భాగంగా మూడవరోజు జరిగిన హోమము మరియు తదితర పూజా కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు చైర్మన్ బిఆర్ నాయుడు సతీ సమేతంగా విచ్చేశారు. తరువాత ఎల్ఐజీ పోచమ్మ ఆలయంలో అమ్మ వారిని దర్శించుకున్నారు , ఈ సందర్భంగా భారతి నగర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు కంజర్ల కృష్ణమూర్తి బి ఆర్ నాయుడు ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది, ఈ సందర్భంగా ఎంఐజి రామాలయం కమిటీ అధ్యక్షులు రెడ్డి , టీవీ రావు, కమిటీ సభ్యులు బిఆర్ నాయుడు ని ఘనంగా స్వాగతించారు. అలాగే ఎల్ఐజీ పోచమ్మ ఆలయం వద్ద రవి గౌడ్, లక్ష్మణ్, మన్నేశ్రీకాంత్ తదితరులు బిఆర్ నాయుడు ని కలిసి సన్మానించడం జరిగింది.

# అమీర్పేట్ సర్కిల్ కార్యాలయా నిర్వహణ మరిచిన ఇంజనీరింగ్ అధికారులు

## అమీర్పేట్ సర్కిల్లో టాయిలెట్ల నిర్వహణ చేసే అధికారులు పూర్తిగా విఫలం

## సర్కిల్ కార్యాలయం నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం







హైదరాబాద్ మార్చ్ 30 (నేటి శుభోదయ):అమీర్పేట సర్కిల్ కార్యాలయం ప్రస్తుతం అశుభ్రతకు అడ్డాగా మారిపోయిందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రజలకు సేవలు అందించాల్సిన కార్యాలయం స్వయంగా చెత్తకుప్పగా మారడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ముఖ్యంగా కార్యాలయంలోని మూత్రశాలల పరిస్థితి అత్యంత దారుణంగా ఉండటం అక్కడికి వచ్చే ప్రజలనే కాదు, సిబ్బందినీ తీవ్ర అసౌకర్యానికి గురిచేస్తోంది. మూత్రశాలల్లో శుభ్రత అనే మాటే కనిపించడం లేదని, గోడలు మురికితో కప్పబడి ఉండగా,



దుర్వాసనతో లోపలికి వెళ్లడం కూడా కష్టంగా మారిందని, నీటి సరఫరా లేకపోవడం, సరైన శుభ్రపరిచే చర్యలు లేకపోవడం వల్ల పరిస్థితి రోజురోజుకూ పరిస్థితి పూర్తిగా దిగజారుతోందని, ఇది ఒక ప్రభుత్వ కార్యాలయానికి తగిన స్థితి కాదని ప్రజలు మండిపడుతున్నారు. కార్యాలయం పరిసరాలు కూడా అంతే దారుణంగా ఉన్నాయి. ఎక్కడ చూసినా చెత్త కుప్పలు, పాడైన ఫర్నిచర్, పాత సామాన్లు పేరుకుపోయి ఉన్నాయి. వాటిని తొలగించడానికి అధికారులు, సిబ్బంది ఎవరూ ముందుకు రావడం లేదు. కార్యాలయానికి వచ్చామా, కొంచెంసేపు కూర్చున్నామా, ఫీల్డ్ వర్క్ అని బయటికి వెళ్ళామా అన్నట్లుగా మారింది ప్రభుత్వ అధికారుల, సిబ్బంది వ్యవహారం. ఇలాంటి అత్యంత అధ్వాన్న పరిస్థితుల్లో ఉన్న సర్కిల్ కు ప్రజలు తమ పనుల కోసం కార్యాలయానికి రావాల్సి రావడం దురదృష్టకరం.


### అమీర్పేట్ సర్కిల్లో ఇంజనీరింగ్ అధికారుల పూర్తి విఫలం అయ్యారు

సర్కిల్ కార్యాలయాలని మెయింటెన్ చేయాల్సిన బాధ్యత ఇంజనీరింగ్ అధికారులు కానీ జిహెచ్ఎంసి పరిధిలో సర్కిళ్ల నిర్వహణ అత్యంత దారుణంగా మారుతుంది ఇంజనీరింగ్ అధికారులు నిధులను తమ జేబుల్లో వేసుకుంటున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఇంజనీరింగ్ అధికారులు, మెయింటెనెన్స్ సిబ్బంది పూర్తి బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యాలయల నిర్వహణలో అధికారులు కనీస బాధ్యత కూడా తీసుకోకుండా కాలక్షేపం చేస్తున్నారని స్థానికులు విమర్శిస్తున్నారు. కార్యాలయాన్ని సక్రమంగా నిర్వహించలేని అధికారులు ప్రజల సమస్యలను ఎలా పరిష్కరిస్తారనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

### అమీర్పేట్ కార్యాలయాన్ని పరిశుభ్రంగా ఉంచని వాళ్ళు ప్రజలకు ఉంచుతారా అన్న ప్రశ్న

ప్రభుత్వం ఎంతో ప్రాచుర్యం చేస్తున్న "99 రోజుల ప్రజా పాలన, పట్టణ ప్రగతి" కార్యక్రమం చేపట్టినప్పటికీ, అమీర్పేట సర్కిల్లో మాత్రం అది అమలవుతున్నట్టు కనిపించడం లేదు. కాగితాలపై మాత్రమే కార్యక్రమాలు కొనసాగుతున్నాయే కానీ, వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంత సర్కిల్ కార్యాలయాన్ని శుభ్రపరచుకోలేని అధికారులు ఇక సర్కిల్ పరిధిలో ఉన్న కాలనీలను బస్తీలను ఎలా శు [illegible] ని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వ సిబ్బంది, అధికారులు బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తూ డ్యూటీలు నిర్వహిస్తున్నారనే అభిప్రాయం బలపడుతోంది. ప్రజల సమస్యలపై స్పందన లేకపోవడం, ఫిర్యాదులను పట్టించుకోకపోవడం వంటి అంశాలు మరింత అసంతృప్తికి దారి తీస్తున్నాయి. పాలకులు ఈ పరిస్థితిని గమనిస్తున్నారా లేదా అన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. అవినీతి, అక్రమాలు, నిర్లక్ష్యం అన్ని కలగలిపి అమీర్పేట సర్కిల్ కార్యాలయాన్ని పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం ప్రజల కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమాలు ప్రజలకే భారంగా మారడం అత్యంత విచారకరంగా ఉన్నాయి. ఇప్పటికైనా ముఖ్యమంత్రి, జిహెచ్ఎంసి కమిషనర్ మేల్కొని డ్యూటీ పట్ల నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బంది, అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకోవడంతో



పాటు, కార్యాలయాన్ని శుభ్రపరిచి, పరిశుభ్రంగా నిర్వహించడానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఖైరతాబాద్ జూన్ పరిధిలో ఉన్న సర్కిల్లో ప్రజల సమస్యలు ఎప్పుడు పరిష్కారం పొందుతాయో, ఈ నిర్లక్ష్యానికి ఎప్పుడు ముగింపు పడుతుందో అన్నది ఇప్పుడు పెద్ద ప్రశ్నగా మారిందని స్థానికులు అంటున్నారు.

# ప్రజావాణి సమస్యలను పరిష్కరిస్తాం

## మల్కాజిగిరి మున్సిపల్ కార్పోరేషన్ ప్రధాన కార్యాలయంలో ప్రజావాణి - 22 వినతుల స్వీకరణ

## ప్రజావాణి దరఖాస్తులకు పరిష్కరాలు చూపిస్తాం

## ప్రజావాణి దరఖాస్తులకు అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలి ఏం ఏం సీ కమిషనర్




హైదరాబాద్ మార్చ్ 30 (నేటి శుభోదయ) :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు తమ సమస్యలను నేరుగా విన్నవించుకునేందుకు సోమవారం రోజున మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణా రెడ్డి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను నేరుగా కలిసి వారి సమస్యలు, వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత విభాగాల అధికారులు కూడా పాల్గొని సమస్యలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 22 వినతిపత్రాలు అందగా, వాటిని సంబంధిత విభాగాలకు పంపించి తక్షణ పరిష్కారం కోసం కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. ప్రజల సమస్యలను పరిష్కరించడంలో మున్సిపల్ కార్పొరేషన్ కట్టుబడి ఉందని, వాటి పరిష్కారం వరకు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తామని కమిషనర్ తెలిపారు.

**ప్రజావాణిలో అందిన వినతిపత్రాలు విభాగాల వారీగా:**

ఇంజనీరింగ్ విభాగం 9 ఫుడ్ సేఫ్టీ 1 రెవెన్యూ విభాగం 2 టౌన్ ప్లానింగ్ విభాగం 10 ప్రజావాణిలో మొత్తం వినతులు: 22 ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కమిషనర్ పారిశుధ్యం అండ్ ఫైనాన్స్ రఘు ప్రసాద్, అదనపు కమిషనర్ పరిపాలన వేణు గోపాల్ , చీఫ్ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్, ఇతర విభాగాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మియాపూర్‌లో ఘనంగా మహాంకాళి రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల కళ్యాణం



మియాపూర్ నేటి శుభోదయ ..:మియాపూర్ వడ్డెర బస్తీలో శ్రీశ్రీశ్రీ మహాంకాళి రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవం స్థానిక నాయకులు, భక్తుల సమక్షంలో అత్యంత వైభవంగా జరిగింది. అమ్మవార్ల కళ్యాణాన్ని తిలకించిన భక్తులు భారీ సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కళ్యాణం అనంతరం అట్టేపల్లి రామప్రభు, పురుషోత్తం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అట్టేపల్లి పురుషోత్తం నాగిశెట్టి ప్రసాద్ ,వేముల రాజశేఖర్, గిరి, వినోద్, కృష్ణ పటేల్, ఓం ప్రకాష్ గౌడ్, బండారి అశోక్, గోపాల్, మోహన్, వినయ్, ఇలియాజ్ షరీఫ్, శ్రీకాంత్ యాదవ్, దినేష్ చారి, బాబురావు, తిమ్మరాజు, గిరి, గోల్కొండ వెంకట్, వెంకట్ స్వామి, సాయిరాం, దినేష్ గౌడ్, తిరుపతి గురువమ్మ, లలిత, శివమ్మ, హరినాద్, శ్రీనివాస్, యాకయ్య, రమేష్, రజనీకాంత్, కరుణాకర్, వినీత్, సాయితేజ, అజయ్, ప్రశాంత్, చంద్రిక , కల్పన, కుటుంబ సభ్యుల కాలనీ వాసులు స్థానిక నాయకులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు అనంతరం భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.

# విదేశీ పర్యటనకు ఎంపికైన ఎంఈఓ బాలినేని చలపతిరావుకు ఘన సన్మానం




నెలకొండపల్లి, నేటి శుభోదయ :: తెలంగాణ రాష్ట్రం నుంచి మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) కోటాలో విదేశీ పర్యటనకు ఎంపికైన నెలకొండపల్లి ఎంఈఓ బాలినేని చలపతిరావును తెలంగాణ యాదవ మహాసభ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం గోకుల కృష్ణ సేవా సమితి భవనంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఉత్తమ ఎంఈఓ అవార్డు అందుకున్న చలపతిరావు విద్యా రంగంలో విశేష సేవలు అందిస్తున్నారని ప్రశంసించారు. కార్యక్రమంలో కూరాకుల నాగభూషణం, యాదవ్ పగడాల నాగరాజు యాదవ్, కోడి లింగయ్య, మూడుముంతల గంగరాజు, గుమ్మా రోశయ్య, తోడేటి లింగరాజు, బట్టు శ్రీనివాస్ యాదవ్, చిలకల శ్రీనివాస్ యాదవ్, తదితరులు పాల్గొని అభినందనలు తెలిపారు. విద్యా రంగంలో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ఆన్లైన్‌లో అకారణంగా 2 ఎకరాల 33 గుంటల భూమి తొలగింపు




మంథని రూరల్, మార్చి-30 నేటి శుభోదయ:మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 292లో తమకు చెందిన 2 ఎకరాల 33 గుంటల భూమిని ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండా ఆన్లైన్ రికార్డుల నుంచి తొలగించారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో శీలం జనార్దన్ రెడ్డి, శీలం మధుకర్ రెడ్డి, లెక్కల శ్రీలత, లెక్కల లక్ష్మారెడ్డి, బాద్రపు మధుకర్ మాట్లాడారు. సర్వే నెంబర్ 292లో 1980 సంవత్సరంలో మొత్తం 13 ఎకరాల 10 గుంటల భూమిని తాము కొనుగోలు చేసి అప్పటి నుంచి సాగు చేస్తూ వస్తున్నామని తెలిపారు. అయితే ఎంజాయ్‌మెంట్ సర్వే పేరుతో ఈ భూమిలోని 2 ఎకరాల 33 గుంటలను ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆన్లైన్ రికార్డుల నుంచి తొలగించారని పేర్కొన్నారు. ఈ విషయాన్ని గుర్తించిన తర్వాత జిల్లా కలెక్టర్ మరియు తాసిల్దార్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. శీలం జనార్దన్ రెడ్డికి చెందిన 14.50 గుంటలు, శీలం మధుకర్ రెడ్డికి చెందిన 14.50 గుంటలు, లెక్కల శ్రీలతకు చెందిన 18 గుంటలు, లెక్కల లక్ష్మారెడ్డికి చెందిన 36 గుంటలు, బాద్రపు మధుకర్‌కు చెందిన 30 గుంటలు కలిపి మొత్తం 2 ఎకరాల 33 గుంటల భూమిని ఫిబ్రవరి నెలలో ఆన్లైన్ రికార్డుల నుంచి తొలగించినట్లు తెలిపారు. ఈ విషయమై ఆర్ఐ మరియు డిప్యూటీ తాసిల్దార్‌ను సంప్రదించగా సీసీఎల్ మరియు కలెక్టర్ నుండి ఒత్తిడి ఉన్నందువల్ల ఇలా చేయాల్సి వచ్చిందని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చినట్లు చెప్పారు. దాదాపు 46 సంవత్సరాలుగా తమ ఆధీనంలో ఉన్న భూమిని ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా తొలగించడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 2025 ఏప్రిల్ 03 న శీలం విక్రమ్ రెడ్డి తన పాసుబుక్‌లో భూమి తక్కువగా ఉందని ఎంజాయ్‌మెంట్ సర్వే చేయించుకోవడంతో, తమకు సమాచారం ఇవ్వకుండా ఆన్లైన్‌లో 2 ఎకరాల 33 గుంటల భూమిని తొలగించినట్లు తెలిపారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించి తమ భూమిని తిరిగి ఆన్లైన్ రికార్డుల్లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు.

# రూ.8 లక్షలు చీటు చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం సిటీలోని ఆర్ఆర్ చికెన్ సంస్థ లో కలెక్షన్ సూపర్ వైజర్ గా పని చేస్తూ,రూ.8 లక్షలు చీటు చేసిన వ్యక్తిపై ఖమ్మం టూ టౌన్ పీఎస్ లో కేసు నమోదు చేసినట్లు సీఐ బాలకృష్ణ తెలిపారు.సంస్థ హెచ్ ఆర్ మేనేజర్ ఎస్.ఎం. శ్రీనివాస్ పిర్యాదు మేరకు.సంస్థ లో పని చేస్తున్న అనంత రామకృష్ణ సంస్థ నిధులు కాజేసి,నగదు దుర్వినియోగం చేయడంపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.**